RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా నిజన్

18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :273 గురువారం , జనవరి 29, 2025, పేజీలు -20 వెల :5/-

# దేశానికే రోల్‌మోడల్‌గా డిజాస్టర్ మేనేజిమెంట్



- రూ.100 కోట్లతో అత్యాధునిక పరికరాలు
- రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ శిక్షణా కేంద్రం
- క్షేత్రస్థాయి వరకు అడ్వాన్స్‌డ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు
- రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తెలంగాణ పత్రిక ప్రతినిధి : ప్రకృతి విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంతవరకూ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా రాష్ట్రంలో ప్రకృతి విపత్తుల నిర్వహణా సంస్థ విభాగాన్ని బలోపేతం చేసి దేశానికి ఒక రోల్ మోడల్‌గా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా వంద కోట్ల రూపాయిలతో అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి బుధవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం, ఫైర్ సర్వీసెస్, ఎస్‌డిఆర్‌ఎఫ్, హైడ్రా, ఐసిసిసి విభాగాలతో సమావేశం నిర్వహించి ఎలాంటి పరికరాలను కొనుగోలు చేయాలన్న విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి ఖచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్‌టైమ్ మానిటరింగ్ సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్లు, శాటిలైట్ ఆధారిత కమ్యూనికేషన్, ఆధునిక రెస్క్యూ పరికరాలు, అత్యాధునిరెస్క్యూ పరికరాలు, 2

## మేడారం భక్తులకు ఇబ్బంది రావద్దు

అధికారులతో మాట్లాడిన మంత్రి పొంగులేటి

-వివరాలు2లో

# మాహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

విమాన ప్రమాదంతో డిప్యూటీ సిఎం అజిత్ పవార్ దుర్మరణం

పవార్‌తో పాటు ఇద్దరు సహాయకులు, ఇద్దరు పైలెట్లు మృతి



తెలంగాణ పత్రిక ప్రతినిధి : మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాద ఘటన చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ అనంతరావు పవార్ బుధవారం బారామతి దగ్గర చార్టర్డ్ విమానం కూలిపోవడంతో దుర్మరణం చెందారు. ఈ ఘటనలో ఆయనతోపాటు విమానంలో ఉన్న మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. ముంబై నుంచి బారామతి వెళ్తున్న ఈ ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉదయం 8:45 గంటల సమయంలో క్రాష్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అజిత్ పవార్ వయసు 66 సంవత్సరాలు. -మిగతా2లో

## అజిత్ విమాన ప్రమాదంలో కుట్ర కోణం

సుప్రీం పర్యవేక్షనలో దర్యాప్తు జరగాలి

బెంగాల్ సిఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు

2

## రన్‌వేపై విజిబిలిటీ తక్కువతోనే ప్రమాదం

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

## పేదల నోరు కొడుతున్న ప్రధాని మోడీ

ఉపాధిని మార్చడంపై నిరసనలో మహేశ్ కుమార్



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ప్రధాని మోడీ పేదవాళ్ళ నోటికాడి ముద్దను లాక్కోవాలని చూస్తున్నాడని టీ పీసీసీ చీఫ్ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. జాతీయ ఉపాధి హామీ చట్టం పథకం 2

## మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం

పార్టీ పనితీరు, గెలుపు అవకాశాలు లక్ష్యంగా ఎంపిక

పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఎంపిక

మున్సిపల్ ఎన్నికలను కాంగ్రెస్ సీరియస్‌గానే తీసుకుంది

సిఎం లేనప్పుడు మంత్రులు తనను కలవడంలో తప్పులేదు

దీనిపై అసత్య కథనాలు రాయడం సరికాదు

మిడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



తెలంగాణ పత్రిక ప్రతినిధి : మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక అనేది కేవలం ఒకరిద్దరి నిర్ణయం కాకూడదని, అత్యంత పారదర్శకంగా , సమిష్టిగా సాగాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆయా మున్సిపాలిటీల బాధ్యతలు చూస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , సీనియర్ నాయకులు అందరూ కలిసి చర్చించి, ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఖరారు చేయాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో మీడియాతో మాట్లాడిన భట్టి.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందరూ మున్సిపల్ ఎన్నికలను సీరియస్ గా తీసుకొని పార్టీ నేతలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు.అభ్యర్థుల ఎంపికలో అందరినీ కలుపుకుని పోవడం వల్ల పార్టీలో అంతర్గత విబేధాలు రాకుండా ఉంటాయని, ఇది ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను మెరుగుపరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పార్టీ మండల , పట్టణ స్థాయి నాయకులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని శాసనసభ్యులకు దిశానిర్దేశం చేశారు.అభ్యర్థుల ఎంపికకు సంబంధించి భట్టి విక్రమార్క కొన్ని కీలక మార్గదర్శకాలను విడుదల చేశారు. కేవలం రాజకీయ ప్రాధాన్యతలకు కాకుండా, క్షేత్రస్థాయిలో గెలిచే సామర్థ్యం ఉన్న అభ్యర్థులకే -మిగతా2లో

## కరీంనగర్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

అభ్యర్థుల ఎంపికకు సమర్థత ఆధారంగా సర్వే

పట్టణాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో సాగుతున్నాం

డిసిసి సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ పత్రిక ప్రతినిధి :కరీంనగర్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ లో అభ్యర్థుల ఎంపికకు 66 సీట్లలో సర్వే జరుగుతుందని.. ఎవరికివారు అంచనా వేసుకోండని ఆశావహులకు సూచించారు. బుధవారం కరీంనగర్ డీసీసీ ఆఫీసులో మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి ఆశావహులతో జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. -మిగతా2లో

## జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి


-ఆదివాసలు అస్తిత్వం దెబ్బతినకుండా మార్పులు

-భక్తులకు వసతి కల్పించేలా జాతరకు భారీగా ఏర్పాట్లు

-పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



తెలంగాణ పత్రిక ప్రతినిధి : సమక్క సారలమ్మ జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క) అన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వద్ద ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లో బుధవారం జాతరను ప్రెస్ కవరేజ్ చేస్తున్న వివిధ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టు లకు, మీడియా ప్రతినిధులకు మంత్రి సీతక్క టీ షర్ట్ లను పంపిణీ చేశారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ, కోట్లాది మంది భక్తుల కొంగు బంగారంమైన సమక్క సారలమ్మ జాతర కు భక్తుల రాక విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు. ములుగు జిల్లాలో నిర్వహించే జాతర లో ప్రస్తుత సంవత్సరం అనేక -మిగతా2లో



## కాశ్మీర్‌లో భారీగా కురుస్తున్న మంచు

శ్రీనగర్‌కు పలు విమానాలు రద్దు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : జమ్మూకశ్మీర్‌లో గత కొన్ని రోజులుగా మంచు కురుస్తుండటంతో భారీగా మంచు చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి 2

## అదుపుతప్పి మెట్రో పిల్లర్‌ను ఢీకొన్న కారు

ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థుల మృతి

తెలంగాణ పత్రిక ప్రతినిధి : హైదరాబాద్ శివారులోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రయాణిస్తున్న ఓ వాహనం అదుపుతప్పి మెట్రో పిల్లర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ముగ్గురికి గాయాలయ్యారు. ఆ ముగ్గురు విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. ఈ ఘటనపై స్థానికులు మేడిపల్లి పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని -మిగతా2లో




## నేను విద్యాశాఖ మంత్రిని అయితే కార్పొరేట్ విద్యా సంస్థలు బంద్

-కొన్ని సంస్థలు విద్యను వ్యాపారం చేస్తున్నాయన్న మంత్రి

-లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ దోచుకుంటున్నాయని విమర్శ

-నల్గొండలో రూ.8 కోట్లతో కుమారుడి పేరిట కార్పొరేట్ హంగులతో ప్రభుత్వ పాఠశాల ప్రారంభం

-విద్యాహక్కు చట్టాన్ని కార్పొరేట్ సంస్థలు ఉల్లంఘిస్తున్నాయని ఆరోపణ

తెలంగాణ పత్రిక ప్రతినిధి : రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కార్పొరేట్ విద్యాసంస్థలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను విద్యాశాఖ మంత్రి అయితే కార్పొరేట్ సంస్థలను మూసివేసి, అందరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివేలా ఆదేశాలు జారీ చేస్తానని అన్నారు. మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలో తన కుమారుడు దివంగత ప్రతీక్‌రెడ్డి పేరిట నిర్మించిన ప్రభుత్వ పాఠశాల భవన ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. కొన్ని కార్పొరేట్ సంస్థలు విద్యను -మిగతా2లో



## మేడారం భక్తులకు ఇబ్బంది రావద్దు

**-మొదటిపేజీ తరువాయి:** మేడారం మహాజాతరకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కోటి భక్తుల కొంగు బంగారం, తెలంగాణ కుంభమేళా సమ్మక్క సారలమ్మ మేడారం జాతరలో అత్యంత పవిత్రమైన మొదటి ఘట్టం బుధవారం ప్రారంభమైన నేపథ్యంలో సచివాలయం నుండి హై ఫ్రీక్వెన్సీ వాకీటాకీతో మేడారంలో ట్రాఫిక్ విధులను పర్యవేక్షిస్తున్న సిబ్బందితో మంత్రి మాట్లాడారు. తొలిరోజు కావడంతో భక్తుల సంఖ్య , సారలమ్మ వార్ల రాక ఏర్పాట్లు, సౌకర్యాల కల్పన, జాతరలో నెలకొన్న పరిస్థితులు గురించి మంత్రిగారు ఆరాతీశారు. ప్రజాప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా పోలీసు వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తూ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, భక్తుల సౌకర్యార్థం తాగునీరు, రవాణా సౌకర్యాలు ఎప్పటికప్పుడు పరీక్షించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

## అజిత్ విమాన ప్రమాదంలో కుట్ర కోణం

**-మొదటిపేజీ తరువాయి:** విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్‌పవార్ ప్రాణాలు కోల్పోయిన ఘటనపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. అజిత్ మృతిలో కుట్రకోణం ఉందనే అనుమానం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం దేశంలో రాజకీయ నాయకుల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. అజిత్ మృతి చెందిన వార్త తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని మీడియాతో మాట్లాడుతూ మమతా బెనర్జీ అన్నారు. బీజేపీని వీడాలని ఆయన ఆలోచిస్తున్నారని ఇటీవల జరిగిన ప్రచారాన్ని ప్రస్తావిస్తూ, రాజకీయ నాయకులకు సైతం భద్రత లేకుండా పోతోందన్నారు. ఈ ఘటన అనేక ప్రశ్నలకు తావిస్తోందన్నారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో మాత్రమే దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. అత్యున్నత న్యాయస్థానం మీద మాత్రమే తమకు నమ్మకం ఉందని, మరో ఇతర దర్యాప్తు సంస్థలపైన విశ్వాసం లేదని, దర్యాప్తు సంస్థలు తమ స్వేచ్ఛ కోల్పోయాయని ఆరోపించారు. కాగా, బారామతి విమాన ప్రమాదంపై విచారణ జరిపించాలని పలువురు రాజకీయ నేతలు సైతం డిమాండ్ చేశారు. అజిత్ పవార్ మృతికి సంతాపం తెలుపుతూ ఇందుకు దారితీసిన ప్రమాద ఘనటపై పారదర్శకమైన దర్యాప్తు జరపాలని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్, వంచిత్ బహుజన్ అఘాడి నేత ప్రకాష్ అంబేద్కర్ తదితరులు కోరారు.

## రన్‌వేపై విజిబిలిటీ తక్కువతోనే ప్రమాదం

**-మొదటిపేజీ తరువాయి:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మృతి చెందిన ఘటనపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ.. ప్రాథమిక వివరాలను వెల్లడించారు. ప్రమాదం జరిగిన సమయంలో బారామతి విమానాశ్రయంలో విజిబులిటీ తగ్గినట్లు తేలిందని మంత్రి తెలిపారు. ల్యాండింగ్ సమయంలో రన్‌వే స్పష్టంగా కనిపిస్తుందా లేదా అని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అధికారులు పైలట్లను ప్రశ్నించారని, రన్‌వే కనిపించడం లేదని వారు సమాధానం ఇచ్చినట్లు వెల్లడించారు. దీంతో భద్రతా కారణాల దృష్ట్యా విమానం కొంతసేపు గాల్లోనే చక్కర్లు కొట్టినట్లు ఆయన చెప్పారు. అనంతరం రెండోసారి ల్యాండింగ్‌కు ప్రయత్నించే సమయంలో మళ్లీ రన్‌వే కనిపిస్తుందా అని ఏటీసీ ప్రశ్నించగా, పైలట్లు సానుకూలంగా సమాధానం ఇచ్చారని, దాంతో ల్యాండింగ్‌కు అనుమతి ఇవ్వగా, ఆ క్షణాల్లోనే విమానం ప్రమాదానికి గురైందని తెలిపారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో లోతైన విచారణ చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. పూర్తి వివరాలు సేకరించిన తర్వాత వాస్తవాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. ఇప్పటికే డీజీసీఏతో పాటు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ంంఏః)కి చెందిన ప్రత్యేక బృందాలు పుణెకు చేరుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు వెల్లడించారు. ఇదే అంశంపై డీజీసీఏ వర్గాలు కూడా స్పందించాయి. ల్యాండింగ్ సమయంలో రన్‌వేను స్పష్టంగా గుర్తించడంలో పైలట్లకు ఇబ్బందులు ఎదురైనట్లు తెలిపాయి. అయితే అత్యవసర పరిస్థితిని సూచించే మేడే కాల్స్ పైలట్ల నుంచి అందలేదని అధికారులు పేర్కొన్నట్లు సమాచారం. ఈ ఘటనపై మరిన్ని వివరాలు వెలుగులోకి రావాల్సి ఉందని, దర్యాప్తు పూర్తయ్యాకే ప్రమాదానికి గల అసలు కారణాలు తేలుతాయని అధికారులు చెబుతున్నారు.

## నేను విద్యాశాఖ మంత్రిని అయితే కార్పొరేట్ విద్యా సంస్థలు బంద్

**-మొదటిపేజీ తరువాయి:** కొన్ని కార్పొరేట్ సంస్థలు విద్యను వ్యాపారంగా మార్చాయని, విద్యాహక్కు చట్టం ప్రకారం పేదలకు 25 శాతం సీట్లు కేటాయించకుండా నిబంధనలు ఉల్లంఘిస్తున్నాయని ఆయన విమర్శించారు. ఎల్‌కేజీ చదువులకే లక్షల్లో ఫీజులు వసూలు చేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ ప్రాబల్యం తగ్గించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేశారని గుర్తుచేశారు. అంతకుముందు, కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.8 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల భవనాన్ని మంత్రి ప్రారంభించారు. బొట్టుగూడ ప్రాంతంలోని ఈ పాఠశాలను 40 ఏసీ తరగతి గదులు, డిజిటల్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్స్, లైబ్రరీ వంటి సకల సౌకర్యాలతో కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్‌చంద్రపవార్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాశ్మీర్‌లో భారీగా కురుస్తున్న మంచు

**-మొదటిపేజీ తరువాయి:** ఈ ఘటనకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం లేదని అధికారులు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గండేర్‌బల్ జిల్లాలోని సోనామార్గ్‌లో మంగళవారం రాత్రి ఈ ఘటన జరిగింది. పలు ఇళ్లు, రిసార్ట్‌లు, వాహనాలను మంచు కప్పేసింది. ఘటన తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రెస్క్యూ సిబ్బంది, స్థానిక అధికారులు అక్కడికి చేరుకొని.. సహాయక చర్యలు ప్రారంభించారు. అయితే, ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం లేదని అధికారులు వెల్లడించారు. మంగళవారం కశ్మీర్ అంతటా మంచు తీవ్రంగా కురిసిన క్రమంలో.. అధికారులు జమ్మూ-శ్రీనగర్ జాతీయరహదారిని మూసివేశారు. శ్రీనగర్ విమానాశ్రయంలో పలు విమానాలను రద్దు చేశారు. దీంతో అనేకమంది పర్యాటకులు అక్కడే చిక్కుకుపోయారు.

## అదుపుతప్పి మెట్రో పిల్లర్‌ను ఢీకొన్న కారు

**-మొదటిపేజీ తరువాయి:** విద్యార్థుల కారు అత్యంత వేగంతో ప్రయాణిస్తోందని, డ్రైవర్ స్పీడ్‌ను కంట్రోల్ చేయలేకపోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని తెలిపారు. దీంతో కారు అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న మెట్రో పిల్లర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు ముందుభాగం పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. వీరంతా ఒకే ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. ప్రమాద సమయంలో డ్రైవర్ మద్యం సేవించి ఉన్నాడా, లేదా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. విద్యార్థుల మృతితో వారి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండాలంటే వాహనదారులు, ముఖ్యంగా యువత సరైన జాగ్రత్తలు పాటించాలని మేడిపల్లి పోలీసులు సూచించారు. నగర శివార్లలో రోడ్లు ఖాళీగా ఉన్నాయని వేగం పెంచి వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు. తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని.. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్లు వాడవద్దని సూచించారు.

# దేశానికే రోల్‌మోడల్‌గా డిజాస్టర్ మేనేజిమెంట్

**-మొదటిపేజీ తరువాయి:** వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి ఖచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్‌టైమ్ మానిటరింగ్ సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్లు, శాటిలైట్ ఆధారిత కమ్యూనికేషన్, ఆధునిక రెస్క్యూ పరికరాలు, అత్యాధునిక్ ÷ర్ / సెర్చ్ ఆపరేషన్ల సాంకేతికతను రెవెన్యూ?విపత్తు నిర్వహణ విభాగాలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి వెల్లడించారు. విపత్తు విభాగంలో పనిచేసేవారికి శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర స్థాయిలో డిజాస్టర్ మేనేజిమెంట్ ఆధ్వర్యంలో అత్యుత్తమ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే వాతావరణ పరిస్థితులు క్షేత్రస్థాయి వరకు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేలా ఆయా స్థానిక పరిస్థితులను బట్టి మండల స్థాయి వరకు అడ్వాన్స్‌డ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. భారీ వర్షాలు వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్‌లిఫ్ట్ మెకానిజం తయారు చేసుకోవాలని ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని తరలించడానికి 70 నుంచి 80 కిలోల బరువును ఎత్తే డ్రోన్లను కొనుగోలు చేయాలని సూచించారు. ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగాలేకపోవడం వల్ల 2024 సంవత్సరంలో నా పాలేరు నియోజకవర్గంలో వాగుల్లో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేక పోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి రాష్ట్రంలో ఏ మారుమూల ప్రాంతంలోనైనా మాట్లాడడానికి వీలుగా సిమ్ ఆధారిత విహెచ్ ఎఫ్ రేడియో సిస్టమ్స్ అందుబాటులోకి తేవాలని సూచించారు. ఇప్పటికే ఈ వ్యవస్థ అందుబాటు లో ఉంది. వ్యవస్టను క్షేత్రస్థాయి వరకు తీసుకువెళ్లాలని సూచించారు. అలాగే హైదరాబాద్ నగరంలో హైరైజ్డ్ భవనాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేలా అవసరమైన పరికరాలను కొనుగోలు చేయాలని హైడ్రా కమిషనర్‌కు సూచించారు. 77 హైస్పీడ్ బోట్‌లను కొనుగోలు చేయాలని సూచించారు. రాష్ట్రంలో 12 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయని, ఒక్కో బృందంలో వెయ్యిమంది వరకు ఉన్నారని వీరందరికీ ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్, అగ్నిమాపకశాఖ డైరెక్టర్ విక్రమాన్ సింగ్, హైడ్రా కమిషనర్ రంగనాధ్, ఐసిసిసి డైరెక్టర్ కమల్‌హాసన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

**-మొదటిపేజీ తరువాయి:** 66 సంవత్సరాలు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తోన్న విమానం బారామతిలో ల్యాండ్ అయ్యే సమయంలో కుప్పకూలినట్టు తెలుస్తోంది. కూలిన వెంటనే విమానం నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో విమానం రెండు ముక్కలైంది. అందులోని వారంత కాలి బూడిదయ్యారు. అజిత్ పవార్.. బారామతిలో బహిరంగ సభకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయి అగ్నికి ఆహుతైన విమానంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తోపాటు, మరో ఇద్దరు సిబ్బంది ఒక పీఎస్ఓ, ఒక సహాయకుడు మరో ఇద్దరు పైలట్, కో-పైలట్ మొత్తం ఐదుగురు ఉన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, విమానంలో ఉన్న ఏ ఒక్కరూ ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడలేదని డీజీసీఏ అధికారికంగా ప్రకటించింది. అజిత్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అజిత్ పవార్ వర్గం అధ్యక్షులు. మహారాష్ట్రలో అత్యధిక కాలం ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు. 2024 డిసెంబరు 5 నుంచి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ఉన్న మహాయుతి ప్రభుత్వంలో ఏక్‌నాథ్ షిండేతో కలిసి డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్నారు. ప్రమాదం వార్త తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి రక్షణ సిబ్బంది, పోలీసులు, ఫైర్ సర్వీస్ బృందాలు చేరుకున్నాయి. డిప్యూటీ సీఎం విమాన ప్రమాదంలో చనిపోయారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, మరో ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఇతర నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు ఈ దుర్ఘటనపై తీవ్ర ఆవేదన, దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. ప్రజలు పెద్ద ఎత్తున ఘటనాస్థాలానికి చేరుకున్నారు. బారామతి నియోజకవర్గం నుంచి బలమైన బేస్ ఉన్న అజిత్ పవార్.. శరద్ పవార్ అన్నయ్య కుమారుడు. రాజకీయంగా చాలా శక్తిమంతమైన వ్యక్తిగా ఎదిగారు. ఆయన మరణంతో మహారాష్ట్ర రాజకీయాల్లో భారీ లోటు ఏర్పడిందని పలువురు రాజకీయ ప్రముఖులు చెబుతున్నారు. పవార్ మృతితో మహాయుతి కూటమి, బారామతి ప్రాంతీయ రాజకీయాలపై తీవ్ర ప్రభావం పడనుంది.

# పేదల నోరు కొడుతున్న ప్రధాని మోడీ

**-మొదటిపేజీ తరువాయి:** మెదక్ జిల్లాలో నరేగా బచావో, బీజేపీ హటావో నినాదంతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. మోడీ గరీబోళ్లను కష్ట దుతున్నారని అన్నారు. గరిబోళ్ళకోసం సోనియా గాంధీ అనంతపురం పర్యటనలో ఉన్నపుడు పనికి ఆహార పథకం తీసుకొచ్చారని చెప్పారు. అనంతరపురంలో అన్ని ఇళ్లకు తాళాలు ఉంటే...సోనియా గాంధీ మన్మోహన్ సింగ్ కు చెప్పి పనికి ఆహార పథకాన్ని మొదలు పెట్టారని చెప్పారు. గ్రామ జనం పటిష్టంగా ఉంటే గ్రామాలు సౌభాగ్యంగా ఉంటాయన్నారు. కానీ మోడీ, అదానీ, అంబానీల కోసం పనికి ఆహర పథకాన్ని తొలగించాలని చూస్తున్నారని విమర్శించారు. పనికి ఆహర పథకం కోసం సోనియా గాంధి, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పార్లమెంట్ లో పోరాటం చేస్తున్నారని చెప్పారు. ఫిబ్రవరి నాటికి గ్రామీణ ఉపాధీ హామీ పథకం తీసుకొచ్చి 20 ఏళ్లు పూర్తవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గరిబోళ్ల పార్టీ, ఎస్సీ,ఎస్టీ ,బీసీల వెనుక కాంగ్రెస్ పార్టీ ఉంటుంది. మోడీకి వ్యతిరేకంగా గ్రామాల్లో మహిళలు ముందుకు సాగాలని మహేష్ కుమర్ పిలుపునిచ్చారు.

# జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి

**-మొదటిపేజీ తరువాయి:** మంత్రి సీతక్క మాట్లాడుతూ, కోట్లాది మంది భక్తుల కొంగు బంగారంమైన సమక్క సారలమ్మ జాతర కు భక్తుల రాక విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు. ములుగు జిల్లాలో నిర్వహించే జాతర లో ప్రస్తుత సంవత్సరం అనేక మార్పులు చేసినప్పటికీ ఎక్కడ కూడా ఆదివాసుల అస్థిత్వం, ఆత్మగౌరవం, పూజ విధానం లో మార్పు లేకుండా ఏర్పాట్లు చేశామని అన్నారు. జాతరకు పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్డు విస్తరణ, మెరుగైన పారిశుధ్య చర్యలు, విద్యుత్ దీపాలంకరణ, క్యూ లైన్ సౌకర్యాలు మెరుగయ్యాయని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర తీసుకొచ్చే విధానం పూజ వ్యవహారాలలో ఎటువంటి మార్పు రాలేదని అన్నారు. 4 రోజులు జరిగే సమక్క సారలమ్మ జాతరకు ప్రస్తుత సంవత్సరం 40 రోజుల సరిపడా ఏర్పాట్లు చేశామని అన్నారు. భక్తులకు అవసరమైన టాయిలెట్స్, త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణకు అదనపు కార్మికులను ముందుగానే జాతర స్థలం వద్ద సిద్ధం చేశామని అన్నారు. సమక్క సారలమ్మ జాతరకు ఇప్పటి వరకు 20 లక్షల భక్తులు వచ్చారని అంచనా వేశామని అన్నారు. మక్క సారలమ్మ జాతర కవర్ చేసే అదృష్టం పాత్రికేయులకు కలిగిందని, జాతర యొక్క ఔన్నత్యం గొప్పతనాన్ని బయట ప్రపంచానికి మీడియా చాటి చెప్పాలని మంత్రి తెలిపారు. రాబోయే సమ్మక్క సారలమ్మ జాతర సమయానికి మీడియా కు సైతం పెద్ద హాల్, మెరుగైన వసతులు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు డి. ఎస్. జగన్, ఉప సంచాలకులు వెంకటేశ్వర్లు, వెంకట సురేష్ సంబంధించిన పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం

**-మొదటిపేజీ తరువాయి:** ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మిన వారు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లే అభ్యర్థులపై దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న 'ఆరు గ్యారెంటీలు' , ఇతర అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించి, వారి మద్దతు పొందే నాయకులను గుర్తించడం ఈ ఎన్నికల్లో అత్యంత కీలమని ఆయన పునరుద్ఘాటించారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, నామినేషన్ల స్వీకరణ ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో అభ్యర్థుల ఖరారు పక్రియను వేగవంతం చేయాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో విజయం సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , మున్సిపాలిటీ బాధ్యులు తదేక దృష్టితో పనిచేసి, ఫిబ్రవరి 13న వెలువడే ఫలితాల్లో పార్టీ జెండా ఎగిరేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విజయాలను ఆయుధంగా మలచుకుని, ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా మున్సిపల్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పార్టీ శ్రేణులను ఆయన ఉత్సాహపరిచారు. మున్సిపల్ ఎన్నికల్లోనూ మెజారిటీ స్థానాలు గెలిచి రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామన్నారు.. నగరాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తామని చెప్పారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ÷న్సిపల్ ఎన్నికల్లో పొత్తుల అంశం పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నిర్ణయం తీసుకుంటారని చెప్పారు భట్టి. తమ కేబినెట్ అంతా ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తుంది.. రాష్ట్ర భవిష్యత్తే తమ లక్ష్యమని అన్నారు. ప్యూర్, క్యూర్, రేర్ సమగ్ర విధానంతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తనకు కొన్ని సూచనలు చేశారని చెప్పారు. మంత్రులు తెలియజేసిన సమస్యలను తాను ముఖ్యమంత్రికి వివరించానని చెప్పారు. ప్రజాభవన్లో మంత్రుల భేటీపై కొందరు పిచ్చి భ్రమల్లో ఉండి పిచ్చి రాతలు రాస్తున్నారని ఫైర్ అయ్యారు భట్టి. మంత్రులు డిప్యూటీ సీఎంను కలవకపోతే ఇంకెవరిని కలుస్తారని ప్రశ్నించారు భట్టి. సిఎం లేనప్పుడు ప్రధాన సమస్యలను చర్చించేందుకు తనతో కలిసినట్లు వెల్లడించారు. ప్రజాభవన్ లో మంత్రుల భేటీపై కొందరు పిచ్చి రాతలు రాస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ÷ర్ అయ్యా రు. సీఎం రేవంత్ దేశంలో లేనందున మున్సిపల్ ఎన్నికలపై తనకు కొన్ని సూచనలు చేశారని తెలిపారు. మంత్రులు వారి సమస్యలు తెలియజేశారని ఆ విషయాలను ముఖ్యమంత్రికి వివరించానని చెప్పారు. మంత్రులు డిప్యూటీ సీఎంను కలవకపోతే రాసే వారితో చూపించే వారితో కలుస్తారా? అని ప్రశ్నించారు. తమ క్యాబినెట్ ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తోందని, అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర భవిష్యత్తు తమ అందరి ఆలోచన లక్ష్యం అని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తులపై పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ నిర్ణయం తీసుకుంటారని.. బల్దియాల్లోనూ అత్యధిక స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. 'మున్సిపల్ ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే అంశాన్ని ప్రజాభవంలో చర్చించాం. నిజామాబాద్ పార్లమెంట్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కొన్నిచోట్ల సమస్య ఎదురైనందున అందుకు సంబంధించిన మంత్రులు నాతో సమావేశం అయ్యారు. ప్రజాధరణ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ద్వారా సేవ చేయాలని కోరుకునేవారు కొన్ని ప్రాంతాల్లో ఎక్కువమంది మున్సిప ల్ టికెట్లను ఆశిస్తారు అందులో తప్పులే దు. ఆ జిల్లా ఇన్చార్జి మంత్రులు స్థానిక శా సనసభ్యులు సమష్టిగా నిర్ణయం తీసుకొని గెలుపు అవకాశాలు ఉన్న వారికి టికెట్లు కేటాయిస్తరు. సింగరేణి టెండర్ల అంశంలో పూర్తి ఆధారాలతో స్పష్టత ఇచ్చాను. ఇంకా అందులోనే తిరుగుతాను అంటే వాళ్ల కర్మ. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 90 శాతం అమలు చేశాం. రేర్, క్యూర్ ప్యూర్ సమగ్ర విధానంతో తెలంగాణ రాష్ట్ర అభి వృద్ధి కోసం గ్లోబల్ సమ్మిట్ లో 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేశాం' అని తెలిపారు.

# కరీంనగర్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**-మొదటిపేజీ తరువాయి:** బుధవారం కరీంనగర్ డీసీసీ ఆఫీసులో మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి ఆశావహులతో జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు పొన్నం ప్రభాకర్. ప్రజా పాలన ప్రభుత్వం లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాల వలె పట్టణాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక తో ముందుకు పోతున్నామని అన్నారు. ఇప్పటికే పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని... రాష్ట్రంలో ఎక్కడికెళ్లినా ప్రజా పాలనపై ప్రజలు పాజిటివ్ గా ఉన్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లో వివరిస్తూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని.. ఇప్పటి వరకు ప్రభుత్వం ఆర్టీసీకి 9 వేల కోట్లు చెల్లించిందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం పంపిణీ,నూతన రేషన్ కార్డులు పంపిణీ, రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ,ఉద్యోగాల నియామకాలు , సన్న వడ్లు బోనస్, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, నియోజకవర్గనికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, లాంటి ఎన్నో పథకాలు అమలు చేస్తుందని అన్నారు. పోటీ చేసే ఆశావహులు వార్డుల్లో తిరుగుతూ బలోపేతం చేయాలని..టికెట్ ఎవరికి వచ్చినా..అందరూ కలిసి సమన్వయం చేసుకుంటూ గెలవాలని అన్నారు. రాజకీయాల్లో విశేష అనుభవం ఉన్న తుమ్మల నాగేశ్వరరావు కరీంనగర్ ఇంచార్జి గా ఉన్నారని..సెలెక్ట్ ఎలెక్ట్ ద్వారా మీకు మీరే వార్డుల్లో అభ్యర్థులను ఎంపిక చేసుకోవాలని అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కైవసం చేసుకునేలా కృషి చేయాలని పొన్నం ప్రభాకర్ అన్నారు .

# స్వేచ్ఛగా.. ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు





**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-వేములవాడ నామినేషన్ కేంద్రంలో పరిశీలన**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 28, తెలంగాణ పత్రిక

ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేశామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నేపథ్యంలో వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల్లో ఓటర్ జాబితా, రిజర్వేషన్ జాబితా, నో డ్యూ సర్టిఫికెట్, ఇతర ఏర్పాట్లను పరిశీలించి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల్లో తగిన సంఖ్యలో సిబ్బంది అందుబాటులో ఉండాలని, క్యూలైన్ నిర్వహణ, తదితర అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ప్రతి నామినేషన్ కేంద్రంలో గడియారం ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థులు, ప్రజలకు త్రాగునీరు, తదితర సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరగకుండా పర్యవేక్షణ జరపాలని అధికారులకు ఆదేశించారు. నామినేషన్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ నెల 28వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి 05.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. నామినేషన్ కేంద్రంలోకి అభ్యర్థితో పాటు ఇద్దరికి మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రం వద్ద 100 మీటర్ల వరకు రెండు వాహనాలకు అనుమతి ఉంటుందని తెలిపారు. వేములవాడలో 28 వార్డులకు సంబంధించి.. 10 మంది ఆర్ఓలు, 10 మంది ఏఆర్ఓలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా నియమించామని తెలిపారు. ఎస్ఎస్టీ, ఎఫ్ఎస్టీ టీం లను నియమించామని విచారించారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నూతన బ్యాంకు ఖాతా, అఫిడవిట్, బలపరిచే వారి వివరాలు, మిగతా పత్రాలు సమర్పించాలని సూచించారు. ప్రతి మున్సిపల్ కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు. వారి వద్ద పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. జిల్లా యంత్రాగం, మున్సిపల్, పోలీసుల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా లో 54 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు

**-35,986 మంది విద్యార్థులు హాజరు...**
**-అదనపు కలెక్టర్( రెవిన్యూ ) మాధురి .**

సంగారెడ్డి జనవరి 28 (తెలంగాణ పత్రిక)






ఇంటర్ పరీక్షలు -- 2026 జిల్లాలో వచ్చేనెల ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్మీడియట్ బోర్డు షెడ్యూల్ ప్రకారం ఇంటర్ బోర్డు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, పరీక్షలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లుపూర్తి చేయాలని అదనపు కలెక్టర్( రెవిన్యూ ) మాధురి అధికారులను ఆదేశించారు . ంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ పరీక్షలు ఏర్పాట్లపై పోలీస్ ,రెవెన్యూ ,పోస్టల్ శాఖ, ఇంటర్మీడియేట్ బోర్డు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... జిల్లాలో మొత్తం 54 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఈ పరీక్షలకు 35,986 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2 నుంచి 21 వరకు, ఆదివారాలు కూడా కలుపుకొని, రెండు సెషన్లలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9.00 నుంచి 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 నుంచి 5.00 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు .ఇంటర్ మొదటి సంవత్సరంలో జనరల్ విభాగంలో 15,897 మంది, వొకేషనల్‌లో 1,865 మంది కలిపి మొత్తం 17,762 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. రెండో సంవత్సరంలో జనరల్?లో 16,316 మంది, వొకేషనల్‌లో 1,908 మంది కలిపి 18,224 మంది విద్యార్థులు హాజరవుతారని, మొత్తం మీద 35,986 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్నట్లు వెల్లడించారు. అన్ని పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో, ఇంటర్ బోర్డు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు. సిబ్బంది, ఇన్విజిలేటర్ల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్‌టీసీ యాజమాన్యం రవాణా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తగిన మౌలిక సదుపాయాలు, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు .మాల్ ప్రాక్టీసులు జరగకుండా ఫ్లయింగ్ స్క్వాడ్లు నిరంతరం పర్యవేక్షణ చేస్తాయని స్పష్టం చేశారు. విద్యార్థులు హాల్?టికెట్లతో నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవిందరామ్, సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్, కలెక్టరేట్ ఏ ఓ అంథోని ,సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనవసరంగా వేసిన అధిక స్పీడ్ బ్రేకర్లతో ప్రమాదం

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 28





జగిత్యాల జిల్లా కేంద్రంలోని జగిత్యాల కరీంనగర్ ప్రధాన రహదారిపై టీవీఎస్ షోరూం సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రహదారిపై స్పీడ్ బ్రేకర్లు అధికంగా ఉండటంతో ముందుగా వెళ్తున్న వాహనం అకస్మాత్తుగా బ్రేక్ వేయగా, వెనుక నుంచి వచ్చిన నాలుగు వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారికి గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటన సమయంలో రహదారిపై కొంతసేపు ట్రాఫిక్?కు అంతరాయం ఏర్పడింది. జగిత్యాల జిల్లా ప్రధాన రహదారులపై అనవసరంగా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ల కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్పీడ్ బ్రేకర్లను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం

ముధోల్: 28జనవరి (తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏఈ గా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ కు గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ను అందుకున్నారు. బుధవారం బీజేపీ అధ్యక్షులు కోరి పోతన్న, వార్డు సభ్యులు ధర్మపురి శ్రీనివాస్, సురేష్, గ్రామస్తులు ఏఈ శ్రీకాంత్ కు శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయిలను తినిపించారు. ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరతగతిన పరిష్కరించినందుకు ప్రభుత్వం ఉత్తమ అవార్డుకు ఎంపిక చేసిందన్నారు. ముధోల్ ఏఈగా బాధ్యతలు చేపట్టిన నుండి గ్రామాల్లో అవసరమగు చోటనూతన ట్రాన్స్ ఫార్మర్ బిగించి విద్యుత్ సమస్య లేకుండా చేశానన్నారు. ఈ కార్యక్రమంలో మేకల సాయి, శ్రీకాంత్,రవి, సాయినాథ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 28/01/26



జోగులాంబ గద్వాల జిల్లా..అయిజ మున్సిపాలిటీ అంబేద్కర్ విగ్రహం దగ్గర సమీపంలో నామినేషన్ స్వీకరించిణ కేంద్రని పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, డి.ఎస్.పి మొగులయ్య, సిఐ టాటా బాబు, మున్సిపల్ కమిషనర్ సైదులు, అయిజ ఎస్సై శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు..

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

**-ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు.**

రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 28 తెలంగాణ పత్రిక.



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సార్వత్రిక కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, సిఐటియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జి.కవితపిలుపునిచ్చారు. మంగళవారం నాడు శంషాబాద్ మండల కేంద్రంలోని హోటల్ ఎలైట్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లోకి మార్చి చట్టాలను నిర్వీర్యం చేయడానికి వ్యతిరేకిస్తూ దేశంలోని అఖిలభారత కార్మిక సంఘాలు అన్ని కలిసి ఐక్యంగా ఈ సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఆయన తెలిపారు. వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చి వ్యవసాయ రైతులు తీవ్రంగా దెబ్బతీసిన మోడీ ప్రభుత్వం విద్యుత్తు నూతన చట్టాలతో వినియోగదారులపై ప్రజలపై తీవ్రమైన భారాలు మోపడాని ఏఐటియు సిఐటియు సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోతున్న అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని ఆయన విమర్శించారు. దేశంలో కార్పొరేటు పెట్టుబడిదారుల దోపిడీ అధికమైందని అన్నారు. ఫిబ్రవరి 12న తుక్కుగూడలో కార్మిక సంఘాల జిల్లా సదస్సు లక్ష్మీ గార్డెన్లో జరుగుతుందని ఈ సదస్సుకు కార్మికులు పెద్ద ఎత్తున హాజరై సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు కే రంగస్వామి సిఐటియు జిల్లా అధ్యక్షుడు రుద్రకుమార్ ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్ సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి పాల్గొన్నారు.

## సమ్మక్క--సారక్క జాతర వ్యవహారంలలో తీవ్ర వివాదం

కరీంనగర్ టౌన్,జనవరి28(తెలంగాణ పత్రిక)



రామడుగు మండలం కొరుటపల్ల గ్రామ సర్పంచ్ మ్యాకల మహేశ్వరీ మాట్లాడుతూ దేవతతైన సమక్క సారలమ్మ వెలుపడంతో అన్ని కులస్తులందరు జాతర నిర్వహించుకుంటామని తీర్మానం చేసుకున్నామని, కాని గౌడ్ కులస్తులు గురువారం అర్ధరాత్రి ఏ కులస్తులకు చెప్పకుండా ప్రభుత్వ భూమిలో అమ్మవార్లను ప్రతిష్ట చేసినారని,సబ్ ఇన్స్పెక్టర్ దృష్టికి వెళ్లగా మామెక్క గ్రామానికి''ఇరు వర్గాల ను పిలిపిచుంకొని అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో సంతోషముగా పండగ జరుపుకోమ్మని చెప్పిరని, ఎటునయాతి గొడవలు పెట్టుకోవద్దని చెప్పినారు. కౌన్సిలింగ్ ఇచ్చిన నుండి సమక్క సారలమ్మ వెలువడిన దగ్గరికి ఎవ్వరు పోకూడదని చెప్పినారు. ఎవ్వరు పోయిన న్యూసెన్స్ చేసిన గొడవలు కృష్టించిన చట్టు పరంగా చర్య తీసుకుంటామని చెప్పినారు. మేము అదే మాట ప్రకారం అని కులాలము కట్టుబడి ఉన్నాము. కాని ఇప్పుడు గౌడ కులస్తులు ఏ కులస్తునికి పిలవకుండా అర్ధరాతి దొంగతనమంగా భూమిలో అమ్మవార్లను ప్రతిష్టాపన చేసి మా దేవుడని ఏ కులస్తునికి ఎటువంటి హక్కు లేదని అంటున్నారు. మా అన్ని కులాలకు హక్కు కల్పించాలని సర్పంచ్ మ్యాకల మహేశ్వరీ -ప్రభాకర్ యాదవ్, ఉప సర్పంచ్, గ్రామస్తులు కోరారు.

## సైబర్ నేరాలు - ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి**

భీమారం తెలంగాణ పత్రిక జనవరి 28



భీమారం మండల కేంద్రంలో ఆర్బీఐ అక్షరాస్యత కేంద్రం మేడిపల్లి వారి ఆధ్వర్యంలో సైబర్ నేరాలు -ఆర్థిక మోసాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ఎక్కువగా యువత సైబర్ నేరాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ అప్స్ వల్ల సైబర్ నేరాలకు గురవుతున్నారని, ముఖ్యంగా ఏపీకే ఫైల్స్ ని డౌన్లోడ్ చేయవద్దని, డిజిటల్ అరెస్ట్ అంటూ వచ్చే కాల్స్ కి బయపడవద్దని,యువత గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు ఆకర్షితులవున్నారని, ఎటువంటి లోన్ యాప్స్ లో లోన్ తీసుకుని జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారని అన్నారు. మీకు సైబర్ మోసానికి గురి అయినట్లు తెలిసిన వెంటనే 1930 నెంబర్ కు కాల్ చెయ్యాలని అన్నారు. ఫేక్ ప్రొఫైల్స్ పెట్టుకుని కొంతమంది తెలిసిన వాళ్ళలా మాట్లాడుతూ యూపీఐ ల ద్వారా డబ్బులు అడిగితే పంపవద్దని సైబర్ మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు వెనక్కి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని,1930 నెంబర్ అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల ఎస్సై శ్రీధర్ రెడ్డి , భీమారం గ్రామ సర్పంచ్ స్వాతి సంజీవ్ ,ఆర్బీఐ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మేడిపల్లి కౌన్సిలర్లు నవీన్ ,మేఘమాల, భీమారం గ్రామ ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు తదితరులు హాజరయ్యారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్


## ఎడ్ బిడ్ తండాలో ప్రారంభమైన సమ్మక్క- సారలమ్మ జాతర

- కోరిన కోర్కెలు తీర్చే వన దేవత
- అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

ముధోల్:28జనవరి (తెలంగాణ పత్రిక):



నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ తాండ గ్రామంలో సమ్మక్క- సారలమ్మ జాతర కన్నుల పండువగ ప్రారంభమైంది. బుధవారం డప్పు వాయిద్యాల మధ్య జాతర మొదటి రోజున సారలమ్మ కనుకవనం నుండి వచ్చి భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారి దర్శనానికి భక్తులు భారీ సంఖ్యలో తరలి రావడంతో సమ్మక్క- సారలమ్మ ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. మండల కేంద్రమైన ముధోల్ తోపాటు మండలంలోని ఆయా గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకుంటున్నారు. భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుమ, ఒడిబియ్యం నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కోరిన కోరికలు తీర్చే సమ్మక్క సారలమ్మ లపైభక్తుల ప్రగాఢ నమ్మకం.భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ వ్యవస్థాపకులు రేణుకమ్మ, పూజారి సతీష్, సత్యవతి విస్తృతంగా ఏర్పాట్లు చేశారు. సమ్మక్క- సారలమ్మ జాతర మరో రెండురోజుల పాటు కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. దీంతో ఎస్సై బిట్ల పెర్సీస్ పోలీస్ సిబ్బందిచే సమ్మక్క- సారలమ్మ గద్దెల పరిశీలించి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ద

## మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి నియామకం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 28, తెలంగాణ పత్రిక



తెలంగాణ రెరా సెక్రటరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డిని రాజన్న సిరిసిల్ల జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా నియామకం చేశారు. ఆయన బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చేరుకుని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్?ను మర్యాద పూర్వకంగా కలిశారు.డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి జిల్లా కేంద్రంలోని పీఆర్ అతిథి గృహంలో అందుబాటులో ఉంటారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏమైనా ఫిర్యాదులు చేయాలనుకునే వారు వారిని సంప్రదించవచ్చు.

## గిరిజన ఇసుక సొసైటీల పై తక్షణమే పూర్తి అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలి

`ASP అధ్యక్షులు కె.అభి డిమాండ్.

చర్ల జనవరి 28తెలంగాణ పత్రిక



-చర్ల మండలం ఉన్నటువంటి ఇసుక మహిళ సొసైటీలు గిరిజనులుక,లేక, గిరిజనేతరులకా..?

-ఇసుక సొసైటీ యొక్క విధివిధానమేమిటి?

-సభ్యులందరికీ న్యాయమైన ఆర్థిక సహాయం వస్తుందా?

-ఇసుక సొసైటీ కమిటీ కమిటీ సభ్యులకు ఇసుక డంపింగ్ విధానం ఏ విధంగా చేయాలి విధి విధానం ఏమిటి..?

-ఇసుక ఆన్లైన్ లోడింగ్ టైం టేబుల్ వర్తిస్తుందా లేదా... ఉదయం..ఎన్ని.. సాయంత్రం..ఎన్ని గంటల...వరకు..?

-పూర్తిగా గోదావరి కరికట్టను ధ్వంసం చేస్తున్న కాంట్రాక్టర్లు పై.. పూర్తి పరిణామం ఏంటి..?

-పైలెట్ ప్రాజెక్టు గిరిజన మహిళ ఇసుక సొసైటీనా లేదా కాంట్రాక్టర్లు కా..?

-ఓ గిరిజనుడా..నీ యొక్క..ఆర్థిక వనరులు.. కాంట్రాక్టర్ కి..నీకేమో..మట్టి..దుమ్ము లాస్ట్ కి.. మంచం పాలవుతావ్..?

-ఇసుక సొసైటీలపై అధికారుల యొక్క సహాయ సహకారాలు ఏవిధంగా

-గ్రామసభ తీర్మానం తోనే నడుస్తున్నాయా లేక అధికారం చాల మణి అవుతుందా...?

-ఇసుక ఎన్ని క్యూబిక్ మీటర్లు.. ఇసుక యొక్క క్వాంటిటీ.. ఒక లారీ కి వచ్చి ఎంత లోడింగ్ ఎత్తాలి..?

-రోడ్డు యొక్క భద్రత ఎలా ఉండాలి..?

-పిసా తీర్మానం ప్రకారమే మైనింగ్ ఒక కాలు ప్రారంభించాలి..?

-రోడ్డు యొక్క పరిరక్షణ దుమ్ము దూలీ నుంచి రక్షణకు నీటిని రోడ్డు అంత తడపడం వంటి కార్యక్రమాలు చేపట్టుతున్నారా... ఇసుక సొసైటీ ఉన్న వరకేనా లేక....?

-జీరో బిల్లులు.. నడుస్తున్న నోరు మెదపని అధికారులు..?

పై తెలిపిన వాటి అన్నిటిపై స్థానిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారులు, ప్రాజెక్ట్ అధికారి, పోలీసులు,తక్షణమే ఇసుక సొసైటీలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి పూర్తి విధి విధానాలు కమిటీ సభ్యులకు,తెలియపరచవలసిందిగా ఆదివాసి సంక్షేమ పరిషత్ చర్ల మండల అధ్యక్షుడు కె.అభి సహాయక కార్యదర్శి నూప రమేష్, కార్యదర్శి సోయం నరసింహారావు డిమాండ్ చేశారు.

## కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ దే తిరుగులేని విజయం

- మేయర్ పీఠం దక్కించుకొనిచరిత్ర సృష్టిస్తుంది
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్ టౌన్,జనవరి28(తెలంగాణ పత్రిక)

కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయం సాధిస్తుందని మేయర్ పీఠం దక్కించుకొని చరిత్ర సృష్టిస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో కాంగ్రెస్ నుంచి దుగ్గ హారిక మహేందర్ 35వ డివిజన్ చాడగొండ కవిత బుచ్చిరెడ్డి 44 డివిజన్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు.ఈ నామినేషన్ కార్యక్రమంలో రాజేందర్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు



మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలంతా నమ్ముతున్నారని పేర్కొన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని పెద్ద



మెజార్టీతో అభ్యర్థులను గెలిపిస్తారని తెలిపారు. నగరపాలక సంస్థపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిందం శ్రీనివాస్ అనంతుల రమేష్ వజీరు తోపాటు ఆయా డివిజన్లో ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుల గుండె మాట విన్న కాంగ్రెస్ పార్టీ

-నల్లగండ్ల డివిజన్ నాయకుడు పల్లపు సురేందర్
-ఆటో కార్మికుల జీవన సమస్యలపై కాంగ్రెస్ నేతల సమగ్ర చర్చ
-పరిష్కారానికి కృషి చేస్తామని ఎంబీసీ చైర్మన్ జరుపటి జైపాల్ హామీ

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 28, ( తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం నల్లగండ్ల డివిజన్ పరిధిలో ఆటో యూనియన్ సభ్యులు ఎదుర్కొంటున్న తీవ్రమైన జీవన, ఉపాధి సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నల్లగండ్ల డివిజన్ నాయకులు సమగ్రంగా స్పందించారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నల్లగండ్ల డివిజన్ నాయకుడు పల్లపు సురేందర్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ నాయకులు, సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న ఉపాధి భద్రత లోపం, జీవన వ్యయ భారం, ఇంధన ధరల పెరుగుదల ప్రభావం, సంక్షేమ పథకాల అమల్లో ఉన్న లోపాలు, బ్యాంకు రుణాల ఇబ్బందులు, వాహనాల బీమా మరియు ఫిట్?నెస్ సమస్యలు వంటి అనేక కీలక అంశాలు చర్చకు వచ్చాయి. ఆటో కార్మికుల జీవితాలు రోజు రోజుకీ మరింత కష్టసాధ్యంగా మారుతున్నాయని యూనియన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆటో కార్మికుల సమస్యలను ఎంబీసీ చైర్మన్ జరుపటి జైపాల్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్వయంగా కార్మికుల అభిప్రాయాలను వినిపించుకున్నారు. ఆటో కార్మికుల సమస్యలు కేవలం వృత్తి పరమైనవి మాత్రమే కాకుండా, వారి కుటుంబాల జీవన భద్రతకు సంబంధించినవని పేర్కొన్న జరుపటి జైపాల్, ఈ అంశాలను సంబంధిత శాఖల ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్మిక వర్గం పక్షానే నిలబడిందని, ఆటో కార్మికుల న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం చేయడం తమ బాధ్యత అని పల్లపు సురేందర్ స్పష్టం చేశారు. ఆటో యూనియన్ సభ్యులకు ఎప్పటికీ అండగా ఉంటామని, వారి సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే ప్రజాపోరాటాలకు కూడా సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ, తమ సమస్యలను ప్రత్యక్షంగా



వినిపించే అవకాశం కల్పించినందుకు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల జీవన సమస్యలపై స్పందించే నాయకత్వం కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొంటూ, కార్మికుల హక్కుల కోసం జరుగుతున్న పోరాటంలో తమ వంతు సహకారం కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆటో యూనియన్ నాయకులు, పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొని తమ సమస్యలను వివరించగా, ప్రజాపక్షాన నిలబడి కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని కాంగ్రెస్ నాయకులు మరోసారి స్పష్టం చేశారు. ప్రజల కోసం కార్మికుల హక్కుల కోసం నిరంతర కృషి చేస్తాను నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ నాయకత్వం..

## షీ టీమ్స్, సైబర్ నేరాల పై అవగాహన. ఎస్సై మల్లేష్

కోదాడ : జనవరి 27(తెలంగాణ పత్రిక)

ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదాడ డి ఎస్పి శ్రీనివాస రెడ్డి, కోదాడ షీ టీం ఎస్సై మల్లేష్ పట్టణం లోని షిరిడి సాయి నగర్ లోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాలలో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, పోలీసు కళాభృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. కోదాడ షీ టీం మహిళా హెడ్ కానిస్టేబుల్ కవిత మాట్లాడుతూ. జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా ఏటీఎం కార్డ్ వివరాలు ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్




మోసాలపై1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపినారు.ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే కోదాడ షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి. విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీ టీం కి సమాచారం ఇవ్వండి.మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత



ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని, ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమంలో భాగంగా తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనార్టీ గురుకుల ప్రిన్సిపల్ మాధురి శర్మ, రిటైర్డ్ సిఐ ఇంటెలిజెన్స్ అబ్దుల్ హమీద్, కళాబృందం ఇంచార్జి యల్లయ్య, సభ్యులు గోపయ్య, చారి,కృష్ణ, సత్యం,నాగార్జున విద్యార్థినిలు మరియు కళాశాల, పాఠశాల బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరి

-మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి

భీమారం తెలంగాణ పత్రిక జనవరి 28

జగిత్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో ట్రాక్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకై వాహనాల ముందు,వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేసుకునే కార్యక్రమాన్ని మేడిపల్లి ఎస్సై ఎం.శ్రీధర్ రెడ్డి సమక్షంలో చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని,వాహనాల వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లు లేక రోడ్డుపై ఆగిఉన్న, నెమ్మదిగా వెళ్తున్న వాహనాలను గుర్తించలేక వెనక నుంచి ఢీకొట్టి ప్రమాదాల బారిన పడి పలువురు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని,రాత్రి వేళల్లో వాహనాలు సమీపానికొచ్చే వరకు కంటికి కనిపించకపోవడంతోనే చోదకులు ఢీకొడుతున్నారని మేడిపల్లి ఎస్ఐ



ఎం.శ్రీధర్ రెడ్డి తెలిపారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు అన్ని వాహనాల వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా వేసుకోవాలని ఆయన సూచించారు.ఈ రేడియం స్టిక్కర్ ఉండడం వలన తక్కువ కాంతిలోనూ వాహనాలు మన ముందు స్పష్టంగా కనిపిస్తాయని ఎస్సై పేర్కొన్నారు. రాత్రిపూట, పొగమంచు వంటి ప్రాంతాల్లో డ్రైవర్లను అప్రమత్తం చేస్తాయని, దూరం నుంచి వచ్చే ఇతర వాహనదారుల దృష్టిని ఆకర్షిస్తాయని ఆయన



వివరించారు. రోడ్డు భద్రత మెరుగుపరచడానికి ఇవి చాలా ఉపయోగకరమని ఎస్సై శ్రీధర్ రెడ్డి స్పష్టం చేసారు. సెల్ఫోన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం లాంటివి మానుకోవాలని ప్రజలకు ఎస్సై విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో భీమారం సర్పంచ్, ఉపసర్పంచ్, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ట్రాక్టర్ ఓనర్స్, డ్రైవర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు..

# గణతంత్ర దినోత్సవాన్ని తుంగలో తొక్కిన బీఆర్ఎస్

**-రాజ్యాంగ విలువలపై దాడి**
**కేటీఆర్ క్షమాపణ చెప్పాల్సిందే!**

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 28,(తెలంగాణ పత్రిక)**

దేశానికి గర్వకారణమైన జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున, తెలంగాణ భవన్ వేదికగా కాంగ్రెస్ నాయకత్వాన్ని అవమానించే రీతిలో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించడం ద్వారా బీఆర్ఎస్ పార్టీ తన రాజ్యాంగ వ్యతిరేక, ప్రజాస్వామ్య విరోధి అసలు ముఖాన్ని బట్టబయలు చేసింది అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కాట్ల చంద్రశేఖర్ రెడ్డి, తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జాతీయ పండుగ రోజున కూడా రాజకీయ కక్షతో, ద్వేషంతో ప్రదర్శనలు చేయడం దేశ గౌరవాన్ని కాలరాస్తేనే కాదు, కోట్లాది ప్రజల మనోభావాలను అవమానించిన చర్య అని ఆయన మండిపడ్డారు. ఈ దుర్మార్గ చర్యను నిరసిస్తూ, చందానగర్ బస్?స్టాప్ వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, దిష్టిబొమ్మను దహనం చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు ఉగ్ర నిరసనకు దిగాయి. ఇది కేవలం నిరసన మాత్రమే కాదు రాజ్యాంగాన్ని అవమానించిన వారికి ఇచ్చిన హెచ్చరిక అని కాట్ల చంద్రశేఖర్ రెడ్డి, స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ,లను అవమానించే ఉద్దేశంతో ప్రదర్శన నిర్వహించడం




ద్వారా బీఆర్ఎస్ పార్టీ తన రాజకీయ దివాళాకోరుతనాన్ని మరోసారి నిరూపించుకుందని విమర్శించారు. సాంస్కృతిక వేదికలు దేశభక్తికి, ఐక్యతకు ప్రతీకలై ఉండాలి తప్ప, వ్యక్తిగత ద్వేషాలకు, రాజకీయ పగలకు అడ్డాగా మారితే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు అని హెచ్చరించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ కేటీఆర్ తక్షణమే కాంగ్రెస్ పార్టీకి, తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. అలా చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు, నిరసనలు మరింత తీవ్రతరం చేస్తామని కాట్ల చంద్రశేఖర్ రెడ్డి, స్పష్టం చేశారు. గణతంత్రాన్ని అవమానించిన బీఆర్ఎస్?కు ప్రజాస్వామ్య బుద్ధి చెప్పేది కాంగ్రెస్ పార్టీనే. ఇది ఆరంభం మాత్రమే అవసరమైతే పోరాటం మరింత



ఉధృతమవుతుంది! అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిపాల్ యాదవ్, శ్రీహరి, రాజన్, ఉరిట వెంకట్ రావు, కిషోర్ ముదిరాజ్, అలీ, జంగీర్, అజ్జిముద్దీన్, అయాజ్ ఖాన్, హరి, సూర్య రాథోడ్, కవిరాజ్, సాంబశివ రావు, రవి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాకీర్, డివిజన్ యూత్ అధ్యక్షుడు మధు, నితిన్, నర్సింగ్, శివ, శివ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకురాలు పార్వతి, శాంత, జయమ్మ తదితరులు పాల్గొన్నారు..

# జగిత్యాల మున్సిపాలిటీని ఎమ్మెల్యే సంజయ్ భ్రష్టు పట్టించారు

**-జగిత్యాల ను అవినీతికి కేంద్రంగా మార్చారు..**
**-ఏసీబీ దాడులు, విజిలెన్స్ విచారణ**
**మీ అభివృద్ధికి నిదర్శనం..**

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 28**

ఈ సందర్భంగా విమాన ప్రమాదంలో అజిత్ పవార్ మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.అజిత్ పవార్ రైతు నాయకుడు,ఆయన మృతి యావత్ సమాజానికి తీరని లోటు అని అన్నారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్ పై జీవన్ రెడ్డి ఘాటైన ప్రశ్నలు స్పందించారు జగిత్యాల పట్టణ మున్సిపాలిటీకి సంబంధించి ఎమ్మెల్యే సంజయ్ అవినీతి అక్రమాలతో భ్రష్టు పట్టించారు అని అన్నారు. కమిషనర్లు పని చేయలేదని పంపించారా.? 8 మంది ఉద్యోగులు జైలు పాలు కావడం మీ పుణ్యమే.ఏసీబీ దాడులు, విజిలెన్స్ దాడులు ఇదేనా మీ ప్రగతికి నిదర్శనం.మీరు ఎన్నుకున్న మీ పార్టీ ఛైర్ పర్సన్ వేధింపులు తట్టుకోలేక మానసిక క్షోభ తో రాజీనామా చేయడం కళ్ళ ముందు జరిగింది.బలహీన వర్గాలకు చెందిన సీట్ ఖాళీ ఐతే భర్తీ చేసే ప్రయత్నం చేయాల్సి ఉన్న ఆ దిశగా కనీసం ప్రయత్నం చేయలేదు.రోడ్డు పక్కన ఉన్న నిరుపేదలకు కనీసం రెండు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయిస్తే ఇళ్ళు తొలగిస్తామని చెప్పిన కనీసం ఇల్లు కేటాయించలేదు.పైగా నేను అడ్డుకుంటున్నానని ఆరోపణలు చేయడం హాస్యాస్పదం.100 ఫీట్ల విస్తరణకు ప్రభుత్వానికి నివేదిస్తే కాంగ్రెస్ కు ఎక్కడ పేరు వస్తుందో అని తొక్కి పెట్టారు.యావర్ రోడ్డు పై బస్సు వస్తె సైకిల్ వెళ్ళే పరిస్థితి లేకుండే,అందర్నీ ఒప్పించి, మెప్పించి 60 ఫీట్లకు విస్తరించిన.మున్సిపల్ నుండి 35 లక్షలు ఖర్చు చేసి, వినియోగంలోకి తీసుకురాలేదు.కాంట్రాక్టర్ ను ఎందుకు సపోర్ట్ చేస్తున్నారు.చిన్న కాంట్రాక్టర్ల బిల్లు రాకపోతే మీకు బాధ లేదు,యావర్ రోడ్డుపై చేపట్టిన అక్రమ నిర్మాణాలు, అనుమతులకు భిన్నం గా నిర్మించిన నిర్మాణాలు తొలగించాలని కలెక్టర్ కు విన్నవిస్తే కమిషనర్ కు ఆదేశాలు జారీ చేసి నా స్పందన లేదు.యావర్ రోడ్డు విస్తరణ చేయాలని 2024 జూన్ లో సీఎంకు లేఖ రాస్తే సీఎం కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేయగా నివేదిక రూపొందించి సుమారు 100 కోట్లు అవసరం అవుతాయని నివేదిక అందజేశారు.నేను 100 కోట్ల గురించి మాట్లాడితే,60 కోట్లు తెచ్చిన అంటున్నారు ఏమిటి..? జగిత్యాల లో నిత్యం త్రాగు నీటి మా మొదటి ప్రాధాన్యత.జగిత్యాల పట్టణ ప్రజలకు నిరంతరం త్రాగు నీటి సరఫరా కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి విజ్ఞప్తి చేయడం తో 2004 లో ఉమ్మడి రాష్ట్రంలో 60 కోట్ల బడ్జెట్ లో 25 కోట్లు మంజూరు చేశారు.ఫిల్టర్ బెడ్ నిర్మించడంతో ఇప్పుడు అదే వాటర్ సప్లై చేస్తున్నారు. అభివృద్ధి చేయడం చట్ట సభ కు ఎంపికైన వారు బాధ్యత.రాగ ద్వేషాలకు అతీతంగా సిఎం అభివృద్ధి చేయాలని సంకల్పించారు.సీఎం రేవంత్ రెడ్డి విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని నియోజవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయడం విధాన పరమైన అభివృద్ధి అని అన్నారు.జగిత్యాల రాష్ట్రంలో అవినీతికి మూలంగా మారింది. ఉమ్మడి రాష్ట్రంలో కూకట్పల్లి తర్వాత జగిత్యాల లో జేఎన్టియు కళాశాల, వ్యవసాయ కళాశాల, నాక్ సెంటర్,రత్నాకర్ రావు కోరుట్ల లో వెటర్నరీ కాలేజీ ఏర్పాటు చేశారు.కేవలం 200 లకే నల్ల కనెక్షన్ ఇచ్చినా,అంగడి చిట్టి రద్దు చేయించిన.మత్స్య కార్మికులకు చేపల మార్కెట్ ఆనాడు ఏర్పాటు చేయించిన. కూరగాయల మార్కెట్



ఏర్పాటు చేసాను,మీరు ఇంకా అభివృద్ధి చేయండి,స్వాగతిస్త అని అన్నారు.తినే కాడి పళ్ళెం ఎత్తుకెళ్లినట్లు,పదేళ్లు కష్టపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కాళ్ళల్లో కట్టే అడ్డం పెడుతున్నారు.పదేళ్ల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల శ్రమను దోపిడి చేస్తున్నారు.పెట్రోల్ బంక్ అక్రమ నిర్మాణాలు తొలగించాలని కోర్టు చెప్పింది.వాటిని పట్టించుకోవాలి. దమ్ముంటే అక్రమ నిర్మాణాలు తొలగించు. నిర్మాణాత్మకంగా అభివృద్ధి చేయాలని కోరుతున్న.ఎమ్మెల్యే సంజయ్ వ్యాఖ్యల పై విలేకర్లు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఏసీబీ అధికారుల దాడులు,విజిలెన్స్ విచారణ, పోలీసులు ప్రజా ప్రతినిధుల అనుమతి తో చేస్తారా,జగిత్యాల లో జరిగే విచారణలు అన్ని కూడా మీ అనుమతులతోనే జరుగుతున్నాయి అని భావించాలనా.? 16 మంది కమిషనర్ల బదిలీ మీరే చేశారా..? మున్సిపాలిటీ లో అక్రమాల పై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసాము. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో బిల్లు చెల్లించలేదని గో డౌన్ మీరే పెట్టించారా..? అని మాజీ మంత్రి విరుచుకు పడ్డారు.ఈ కార్యక్రమంలో బండ శంకర్, కొత్త మోహన్,కళ్ళేపెల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, తాటిపర్తి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి,పిప్పరి అనిత,షేక్ చాంద్,శీలం సురేందర్, పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మహాకాళి ప్రథమ వార్షికోత్సవం

**-రెడ్డి సేవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో**





**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 28**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మహాకాళి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఉదయాన్నే పంచామృతం కుంకుమ పసుపు గంధపుతో మహాభిషేకం చండీ హోమం కుంకుమార్చన తోపాటు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ మహాకాళి ప్రథమ వార్షికోత్సవం మండల కేంద్రంలో కన్నుల పండుగల కొనసాగింది ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం తో పాటు వివిధ కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## మూడో వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి చిరు ఇంటింటి ప్రచారం ప్రారంభం





**సదాశివపేట,జనవరి 28, (తెలంగాణ పత్రిక )**

సదాశివపేట పట్టణంలోని మూడో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిరు ఇంటింటి ప్రచారాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలిసి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తైన చేతి గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో మూడో వార్డును అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని చిరు హామీ ఇచ్చారు. వార్డులో మౌలిక వసతుల సమస్యలు లేకుండా చేసి, ప్రజల అవసరాలకు తక్షణ పరిష్కారం చూపుతానని తెలిపారు. ఈ ప్రచారంలో భాగంగా వార్డులో భారీ ర్యాలీ నిర్వహించగా, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీకి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు, భాస్కర్, ప్రేమ్ సాగర్, మోహన్ కృష్ణ, మణి, లాజర్, నితిన్, దిలీప్, భరత్, విజయ్, మహేష్, జావిద్, మజీద్, ప్రేమ్ కుమార్, తును, సుధాకర్, లడ్డు, సద్దాం, సత్యానందం, నరేష్?తో పాటు చిరు యువసేన సైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిబ్రవరి 2న ‘ఉర్దూ సృజనాత్మక రచన’పై వర్క్‌షాప్






**తెలంగాణ దినపత్రిక జనవరి 28: బోధన్ మండలం:**

బోధన్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిబ్రవరి 2వ తేదీన “ఉర్దూలో సృజనాత్మక రచన – సాంకేతికతలు” అనే అంశంపై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ వెల్లడించారు. బుధవారం కళాశాలలో ఈ వర్క్‌షాప్ నకు సంబంధించిన కరపత్రాలను ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్, ఉర్దూ లెక్చరర్ ఎండీ. ముద్దస్సిరోది ఉద్దీన్ వైస్ ప్రిన్సిపాల్ పి.వి. సత్యనారాయణతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ వర్క్‌షాప్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ విశ్వ విద్యాలయం ఉర్దూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గుల్ రానా, నిజామాబాద్ గిర్రాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉర్దూ విభాగం హెచ్ఓడీ నహీదా బేగం, మరియు శ్రీ అబ్దుల్ రెహమాన్ దావుది హాజరవుతారని తెలిపారు. ఉర్దూ భాషపై ఆసక్తి ఉన్న విద్యార్థులు, పరిశోధకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో రాష్ట్ర న్యాయవాదుల మండలి ఎన్నికలకు సర్వం సిద్ధం

**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 28: తెలంగాణ పత్రిక)**




తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల మండలి ఎన్నికల నిర్వహణలో భాగంగా, రాష్ట్ర న్యాయవాదుల మండలి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయవాదుల సంఘానికి ఎన్నికలకు సంబంధించిన సామగ్రి చేరుకుంది. జిల్లా న్యాయవాదుల సంఘ ఎన్నికల అధికారి లక్కినేని సత్యనారాయణ పర్యవేక్షణలో ఈ సామగ్రిని స్వీకరించారు.ఈ ఎన్నికల సామగ్రిలో ఓటు పెట్టే పెట్టెలు, ఓటు పత్రాలు, ఓటర్ల జాబితా, ఎన్నికల పరికరాలు, ముద్ర వేసే కవర్లు తదితర అవసరమైన వస్తువులు ఉన్నాయి. ఎన్నికల ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా, పూర్తిగా పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎన్నికల అధికారి తెలిపారు.ఈ సందర్భంగా ఓటర్లకు పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల మండలి ఎన్నికలు ఈ నెల 30వ తేదీ శుక్రవారం రోజున కొత్తగూడెం న్యాయవాదుల సంఘ గ్రంథాలయ మందిరంలో ఉదయం పది గంటల ముప్పై నిమిషాల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ఎన్నికల్లో కొత్తగూడెం జిల్లా న్యాయవాదుల సంఘానికి చెందిన 326 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మొత్తం 23 మంది మండలి సభ్యులను ఈ ఎన్నికల ద్వారా ఎంపిక చేయనున్నారు.ఓటర్లు న్యాయవాదుల మండలి లేదా న్యాయవాదుల సంఘం జారీ చేసిన గుర్తింపు కార్డును చూపించి ఓటు పత్రాన్ని పొందాలని, ఓటర్ల జాబితాలో సంతకం చేసి రహస్యంగా ఓటు నమోదు చేయాలని సూచించారు. ఓటు పత్రంపై అభ్యర్థుల పేర్ల ఎదుట ఒకటి, రెండు, మూడు, నాలుగు, ఐదు అనే పదాలను రాయాలని, కనీసం ఐదు ప్రాధాన్యతలు తప్పనిసరిగా పేర్కొనాలని తెలిపారు. అంకెల రూపంలో రాస్తే ఓటు చెల్లదని స్పష్టం చేశారు.ఓటు కేంద్రంలోకి సెల్?ఫోన్లు, ఛాయాచిత్ర యంత్రాలు తీసుకెళ్లరాదని, గుర్తింపు గుర్తులు, సంతకాలు లేదా చెరిపివేతలు ఉన్న ఓటు పత్రాలు చెల్లవని హెచ్చరించారు. ఓటు నమోదు అనంతరం ఓటు పత్రాన్ని నిర్ణయించిన విధంగా మడిచి ఓటు పెట్టెలో వేయాలని సూచించారు.శుక్రవారం జరగనున్న రాష్ట్ర న్యాయవాదుల మండలి ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎన్నికల అధికారి లక్కినేని సత్యనారాయణ తెలిపారు.ం

## కోటగిరిలో ఉచిత కంటి వైద్య శిబిరం

**-లయన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి వారి ఆధ్వర్యంలో..**

**కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 28.**



కోటగిరి మండల కేంద్రంలోని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ కేవీ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ తరుపున బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి ద్వారా ప్రతి బుధవారం నాడు శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ శిబిరంలో డాక్టర్ రంజిత్ కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ శిబిరంలో 25 మంది రోగులకు కంటి పరీక్షలు చెయ్యగా వారిలో ఐదుగురికి మోతి బిందు ఉన్నట్లుగా నిర్ధారించారు. మోతి బిందు ఉన్నవారికి బోధన్ లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆసుపత్రి నందు ఉచితంగా ఆపరేషన్ చేయబడును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ లయన్స్ కంటి వైద్యులు రంజిత్ లయన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి మాజీ అధ్యక్షులు గోగినేని హనుమంతరావు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక



## దివ్యాంగులకు మోటార్ సైకిల్ పంపిణీ



చండూరు తెలంగాణ పత్రిక జనవరి 27

నల్గొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన దివ్యాంగులకు మోటార్ సైకిల్ పంపిణీ కార్యక్రమం లో చండూరు మండలం కస్తాల గ్రామానికి చెందిన అద్దంకి సైదులు కి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా వెహికల్ ని పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా అద్దంకి సైదులు కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపాడు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లింగన్నపేటలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 28



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో జాతీయ రహదారి భద్రత మహోత్సవంలో భాగంగా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో వాహనదారుల కోసం రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ అధికారి లక్ష్మణ్ సీఐ శ్రీనివాస్ ఎస్సై అనిల్ కుమార్ ఆర్టీవో శ్రీనాథ్ వెహికల్ అధికారిని రజినీ దేవి శ్రీ సాయి హై స్కూల్ అనంత శ్రీ గురుప రాధాకృష్ణ శర్మ పంతులు హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్యమైన నియమాలు, ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిన ఆవశ్యకత గురించి వాహనదారులకు వివరించారు హెల్మెట్ సీటుబెల్ట్ వినియోగం వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు రహదారులను మరింత రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలుపుతూ సేఫ్ ఇండియా అనే నినాదంతోనే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ సాయి హై స్కూల్ విద్యార్థులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో హెల్ప్ లైన్ సెంటర్, కంట్రోల్ రూమ్, మీడియా సెల్ ఏర్పాటు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 28, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సెంటర్, మీడియా సెల్?ను ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 233 1495 అందుబాటులో ఉంటుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ఎన్నికల ఫిర్యాదులు, సందేహాల నివృత్తి కోసం సంప్రదించాలని సూచించారు. కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సెంటర్?ను జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు.

## గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ట్రాలీని పెద్దగా చేపించిన సర్పంచ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 28, తెలంగాణ పత్రిక



ఇందిరమ్మ కాలనీ గ్రామ పంచాయతీలో ట్రాక్టర్ ట్రాలీ బాడీ చిన్నగా ఉండడంతో సిబ్బందికి పని ఇబ్బందులు అవుతున్నాయని గ్రామ సర్పంచ్ గడ్డం రచన చోటుకు ఫిర్యాదు చేయగా, వెంటనే స్పందించి ట్రాలీ బాడీని పెద్దగా చేపించారు. గ్రామ సర్పంచ్ యొక్క ఈ చర్యకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నిజాయితీగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలి





**-మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పక్కాగా అమలు చేయాలి**

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 28, తెలంగాణ పత్రిక

మున్సిపల్ ఎన్నికలలో అధికారులు విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎన్నికల విధులపై జోనల్ ఆఫీసర్స్, ఎఫ్ ఎస్టీ, ఎస్ ఎస్టీ టీంలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి బుధవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలు రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఒక్కరికీ సమానమైన హక్కు కల్పిస్తూ పారదర్శకంగా నిర్వహిం చాలని ఆదేశించారు. ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొనకూడదని స్పష్టం చేశారు. పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఉల్లంఘనలను, నగదు, మద్యం పంపిణీని గుర్తించడం, రిపోర్ట్ చేయడం ఆధారాలు సేకరించడం, వీడియో రికార్డు చేయడం చాలా కీలకమని, ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, నగదు సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఏ మాత్రం నిర్లక్షం ప్రదర్శించవద్దని సూచించారు. వీటికి సంబంధించిన అన్ని వివరాలతో సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించి అక్రమ నగదు, మద్యం పంపిణీ అరికట్టడమే లక్ష్యమని, సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీలైనంత వరకు జాగ్రత్తలు వహించాలని సూచించారు. నగదు సీజ్ చేసే సమయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, నగదు సీజ్ చేసే సమయంలో ఎక్కడ అప్పీల్ చేయాలనే అంశం స్పష్టంగా తెలియజేస్తూ రశీదు అందించాలని పేర్కొన్నారు. నగదు సీజ్ చేసిన సమాచారం ఐటీ అధికారులకు ఇవ్వాలని సూచించారు.సభలు, ర్యాలీలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వినియో గించిన వాహనాలు, కుర్చీలు, భోజనం తదితర ప్రతి అంశాన్ని పరిశీలించి వివరాలు నమోదు, రికార్డ్ చేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉంటూ ఆధారాలు సేకరించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన తరువాత రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బు తరలిస్తే పట్టుకొని, వీడియో తీసి పంచనామా చేయాలని, అనంతరం పట్టుకున్న డబ్బుకు సంబంధించి రసీదు అందజేయాలని సూచించారు. ప్రచార వాహనాలకు మున్సిపల్ కమిషనర్లు, లౌడ్ స్పీకర్లకు పోలీస్ ల నుంచి అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ర్యాలీలు, సభలు, సమావేశాలకు సమీప ఎస్ హెచ్ ఓ ల నుంచి ఎన్ఓసీ తీసుకున్న తర్వాత మున్సిపల్ కమిషనర్ అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి వార్డు సభ్యుడు రూ. లక్ష వరకు ఎన్నికల వ్యయం చేయవచ్చని వెల్లడించారు. జోనల్ ఆఫీసర్స్ తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మూడు సార్లు తనిఖీ చేయాలని సూచించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్ వినియోగంలో ఉన్నాయా చూడాలని ఆదేశించారు. దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల రోజున అధికారులు, సిబ్బందికి అన్ని వసతులు కల్పించాలని తెలిపారు. ఎన్నికలకు 48 గంటల ముందు ప్రచారం నిలిపివేయాలని తెలిపారు. స్థానికేతరులు ఇక్కడ ఉండకుండా చూడాలని సూచించారు. పోలింగ్ రోజున డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి ఆయా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు, సిబ్బంది జోనల్ ఆఫీసర్స్ తో పాటు వారికి కేటాయించిన వాహనాల్లోనే వెళ్లాలని స్పష్టం చేశారు. ప్రతి రోజు అన్ని టీంలు నివేదికలను జిల్లా అధికారులు, పోలీస్ అధికారులకు పంపాలని సూచించారు.అనంతరం జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని సూచించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పక్కాగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పూర్తి చేయాలని తెలిపారు.సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, నోడల్ అధికారులు గీత, శ్రీనివాసాచారి, నవీన్, ట్రైనర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## “ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



సదాశివనగర్, జనవరి28(తెలంగాణ పత్రిక):

పేద ప్రజలు ,రైతులు, నిరుద్యోగుల కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సంపత్ కుమార్ అన్నారు.బుధవారం కుప్రియల్ లో ప్రధానమంత్రి సురక్ష, జీవన జ్యోతి బీమా యోజన,హటల్ పెన్షన్ యోజన,నగదు రహిత లావాదేవీలు,సైబర్ మోసగాలపై అవగాహన కల్పించారు.ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందించడంలో తమ సిబ్బంది ఎల్లవేళలా ముందుంటుందన్నారు. వినియోగదారులు నేరుగా బ్యాంక్ సిబ్బందిని సంప్రదించి ప్రభుత్వ ప్రవేశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కలజాత బృందం,ఫీల్డ్ ఆఫీసర్ రాజగోపాల్, శ్రీకాంత్ గ్రామ సర్పంచ్ రాజమణి,ఉపసర్పంచ్ అన్వేష్ గౌడ్,బ్యాంకు మిత్ర భూపాల్ రెడ్డి,గ్రామ సంఘాల వివోఏలు,డ్వాక్రా సంఘం మహిళలు,ఆశ వర్కర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులకు మున్సిపల్ ఎన్నికల దిశా నిర్దేశం చేసిన కలెక్టర్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 28



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ రాతలు, వాల్?పోస్టర్, ఫ్లెక్సీ బ్యానర్లు తొలగించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల దూరం నిబంధన పాటించాలని కోరారు. ఎన్నికలు జరుగు 5 మున్సిపాలిటీల్లో అనుమతులు లేకుండా సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతి నిధులు ఎన్నికల నియమావళి పాటించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలకు లోబడి ఎన్నికల ఖర్చును వినియోగించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఎన్నికల ప్రచార కరపత్రాలపై తప్పనిసరిగా ప్రింటర్ల సమాచారం ఉండాలని రాజకీయ పార్టీలకు సూచించారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణం లో జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,జిల్లా కలెక్టర్? బి. సత్యప్రసాద్,జిల్లా అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ పాల్గొని పలు సూచనలు చేశారు.

# 48 డివిజన్ లో నామినేషన్ వేసిన మ్యాకల భూలక్ష్మి -నర్సయ్య

కరీంనగర్ టౌన్,జనవరి28(తెలంగాణ పత్రిక)

ఈరోజు 48 డివిజన్ మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మ్యాకల భూలక్ష్మి –నర్సయ్య నామినేషన్ వేయడం జరిగింది.మీ అందరి ఆశీర్వాదం కావాలి దయచేసి నాకు ఓటు వేసి గెలిపించగలరని అన్నారు. డివిజన్ ప్రజలు భారీ మెజారిటీ తో గెలిపిచాలని వేడుకొన్నారు.అధిక సంఖ్యలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు. బొమ్మనా వెంకటయ్య, గంధం నాగరాజు,శ్రీనివాస్ గౌడ్ రంగు, పేరక రాజేందర్, హుంమంతా రావు, రంగు



చెన్నయ్య, మీడిచల్ రాములు, బుర్ర పరుశరామ్




గౌడ్, మేకల అనిల్, గట్టు వెంకట స్వామి,దయ్యల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్

**-దొరకిన బంగారం అందజేత**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 28

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని గజసింగవరం గ్రామంలో ఆటో డ్రైవర్ రాజేష్ కు మంగళవారం రోజున అర తులం బంగారు ఉంగరం దొరకగా అట్టి ఉంగరమును స్థానిక యాదవ సంఘం అధ్యక్షులు చెరుకూరి దేవయ్యకు అందించారు గ్రామంలో మల్లన్న దేవాలయంలో ఉత్సవం నిర్వహిస్తుండగా అట్టి కార్యక్రమానికి ఆటోలో వస్తున్న భక్తుల ఉంగరం అందులో పడిపోయింది. ఆటోలో దొరికిన అర తులం బంగారు ఉంగరంను ఆలయం కమిటీ అధ్యక్షులు దేవయ్యకు ఆటో డ్రైవర్ రాజేష్ అందించారు మంచితనంతో మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్ రాజేష్ ను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు



# కుక్కల సామూహిక హత్య నివారణపై అవగాహన సమావేశం

చిలుకూరు జనవరి28( తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని బుధవారం గ్రామపంచాయతీ సిబ్బందికి సూచనలు, చట్టపరమైన అవగాహన కార్యక్రమంలో కుక్కలను చంపడం చట్టవిరుద్ధమని (ఐపిసి 428/429 ప్రకారం శిక్షార్హ నేరం). ప్రజలకు ఈ విషయం స్పష్టంగా తెలియజేయాలి. స్టెరిలైజేషన్ (నిస్సంతానీకరణ) ప్రోత్సాహం వీధి కుక్కల జనాభా నియంత్రణకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఏబిసి ప్రోగ్రామ్?ను వివరించాలి. స్థానిక వెటర్నరీ డాక్టర్,ఎన్జీవో సహకారంతో క్యాంపులు ఏర్పాటు చేయాలి.రేబీస్,ఆరోగ్య భద్రత కుక్కలను చంపడం రేబీస్ నివారణకు పరిష్కారం కాదు.టీకాలు వేయడం,బాధ్యతాయుత సంరక్షణే సరైన మార్గం అని తెలియజేయాలి.మానవీయ ప్రవర్తనపై అవగాహన జంతువులపై హింస ఆనైతికం, అమానుషం అని ప్రజలకు చెప్పాలి.పిల్లలు,యువతలో జంతు ప్రేమను పెంపొందించాలి.ఫిర్యాదు,సహాయం వ్యవస్థ కుక్కలపై హింస జరిగితే ఎవరికీ, ఎక్కడ ఫిర్యాదు చేయాలో వివరించాలి.గ్రామపంచాయతీ కార్యాలయం, పోలీస్ స్టేషన్, వెటర్నరీ శాఖ నంబర్లు ఇవ్వాలి. సమావేశ నిర్వహణ విధానం గ్రామ సభలో ఈ అంశాన్ని చర్చించాలి. పోస్టర్లు, ఫ్లెక్సీలు, మైక్ ప్రకటనల ద్వారా అవగాహన కల్పించాలి. సిబ్బంది బాధ్యతలు గ్రామంలో కుక్కలపై హింస జరగకుండా పర్యవేక్షణ



చేయాలి. సమస్యాత్మక కుక్కల విషయంలో వెటర్నరీ అధికారులను సంప్రదించాలి.

# రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలు





-ప్రభుత్వంపై భారం లేకుండా సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణం

-భూభారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

-రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ ఌ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

సంగారెడ్డి జనవరి 28 (తెలంగాణ పత్రిక) న్యూస్

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను పూర్తిగా పారదర్శకంగా, అవినీతి రహితంగా ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక సంస్కరణలు అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పటాన్?చెరు మండలం కర్దనూర్ గ్రామంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ సబ్?-రిజిస్ట్రార్ కార్యాలయాల కాంప్లెక్స్?కు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ ఌ స్టాంప్స్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు సౌకర్యవంతంగా, అత్యాధునిక సదుపాయాలతో, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా నిర్మిస్తున్నామన్నారు. మొదటి విడతగా ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోపల ఉన్న 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఇంటిగ్రేటెడ్ కార్యాలయములో 11 క్లస్టర్లుగా ఏర్పాటు చేస్తున్నట్లు నిర్ణయించామని తెలిపారు . అందులో భాగంగా నేడు సంగారెడ్డి జిల్లా కర్దనూర్?లో శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. దీనికి సుమారు మూడు ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. 20వేల ఎస్ఎఫ్టీలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వంపై భారం పడకుండా ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో రాజ్ పుష్ప ఇన్?ఫ్రాస్ట్రక్చర్ ఎక్స్?ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్?కు నిర్మాణ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రాబోయే ఆరు నెలల్లో అధునాతన హంగులతో భవన నిర్మాణం పూర్తి చేయాలని సూచించినట్లు చెప్పారు. అలాగే కనీసం ఐదేళ్ల పాటు ఆయా భవనాల నిర్వహణ బాధ్యత కూడా నిర్మాణ సంస్థలదే ఉండేలా నిబంధనలు పొందుపరిచామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలోకొత్తగా పెళ్లి రిజిస్ట్రేషన్?కు వచ్చే జంటలకు ,చిన్న పిల్లలతో వచ్చే తల్లులకు, దివ్యాంగులకు వయోవృద్ధులకు,పేద ప్రజలకుఅవసరమైన అన్ని అధునాతన హంగులతో ఫైవ్ స్టార్ వసతులతో, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా సామాన్య ప్రజలకు అందుబాటులో తేనున్నామని తెలిపారు. భవిష్యత్తులో అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు శంకుస్థాపనలు చేసి, పూర్తి హంగులతో భవనాల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. రాజ్ పుష్ప సంస్థ తమ స్వస్థలమైన కరీంనగర్ జిల్లాలో కూడా ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మించేందుకు ముందుకు రావడాన్ని అభినందించారు. రాజ్ పుష్పతో పాటు అపర్ణ వంటి ఇతర సంస్థలు కూడా ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లే, భూమికి భూధార్ మ్యాప్?ను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. భూభారతి కార్యక్రమం ద్వారా ఎక్కడ రిజిస్ట్రేషన్ జరిగినా ఒకే ప్లాట్?ఫారంలో భూమి వివరాలు, సరిహద్దులు, నిషేధిత సర్వే నెంబర్ల వివరాలు లభించే విధంగా వ్యవస్థను రూపొందిస్తున్నట్లు చెప్పారు. కొత్త యాప్ ద్వారా డబుల్, ట్రిపుల్ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ భూములు అక్రమ రిజిస్ట్రేషన్లను జరుగకుండా ఉంటుందని స్పష్టం చేశారు. భూధార్ కార్డు పూర్తయ్యాక పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని తెలిపారు. అధునాతన టెక్నాలజీతో భూములు సర్వే చేపడుతున్నామని అందుకు 5500 మంది లైసెన్స్ కలిగిన సర్వేయర్లను నియమించామని ,అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సర్వేలు నిర్వహించేందుకు ఆధునిక పరికరాలు కొనుగోలు చేశామని చెప్పారు. భూ సమస్యలు తగ్గితే జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులు రాష్ట్రానికి మరింతగా వస్తాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రానికి పటాన్?చెరు పారిశ్రామిక హబ్?గా మారిందని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి గారు దావోస్ పర్యటనలో 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యంగా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. దేశాన్ని ప్రపంచంలో మూడో స్థానానికి తీసుకురావాలంటే భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల ప్రజలకు అనేక భూ సమస్యలు వచ్చాయని, దాని కారణంగా ప్రజలు ఆందోళనలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా ఆ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్లు ఌ స్టాంప్స్ శాఖ కమిషనర్ రాజీవగాంధీ హనుమంతు మాట్లాడుతూ... రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం సుమారు రూ.14,500 కోట్ల ఆదాయం సమకూరుతోందని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 144 సబ్ రిజిస్టర్ కార్యాలయాలు పనిచేస్తున్నాయని, ఓఆర్ఆర్ పరిధిలోని మరియు వెలుపల ఉన్న కార్యాలయాలను క్లస్టర్లుగా ఏర్పాటు చేసి సమీకృత భవనాలు నిర్మించాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకుందని చెప్పారు. పటాన్?చెరు పరిధిలో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం మంజూరుతో పాటు సమీకృత సబ్ రిజిస్టర్ కార్యాలయ భవన నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ప్రతిరోజూ రిజిస్ట్రేషన్లు, స్టాంపు కొనుగోలు తదితర సేవల కోసం అధిక సంఖ్యలో ప్రజలు వస్తుంటారని, వారి సౌకర్యార్థం ఒకే భవనంలో అన్ని సేవలు అందించే విధంగా ఈ సమీకృత కార్యాలయాలను అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫయీమ్, జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్లు , ఆర్డీఓ, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి , రాజ పుష్ప ఇంఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి శ్రీనివాస్ రెడ్డి ,రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, డాక్యుమెంట్ రైటర్లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ కృపతో ప్రజలందరూ చల్లగా ఉండాలి

-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

-బంధంకొమ్ము లో ఘనంగా ప్రారంభమైన సమ్మక్క సారలమ్మ జాతర

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 28 తెలంగాణ పత్రిక

సమ్మక్క సారలమ్మల కృపతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని బంధం కొమ్ములో గల సమ్మక్క సారలమ్మ జాతరలో ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు పాల్గొని.. అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోనం పండుగలో పాల్గొన్నారు. ఈ





సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారం వెళ్లలేని భక్తుల కోసం బంధం కొమ్ములో స్వయం భూగ వెలసిన అమ్మవార్లకు ప్రత్యేక గద్దెలు నిర్మించి గత రెండు దశాబ్దాలుగా సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 6వ వార్డులో బీఆర్ఎస్ బలప్రదర్శన

-నాగుల మణెమ్మ నామినేషన్ దాఖలులో మఠం బిక్షపతి కీలక పాత్ర



సదాశివపేట, జనవరి 28, (తెలంగాణ పత్రిక)

సదాశివపేట మున్సిపాలిటీ 6వ వార్డులో బీఆర్?ఎస్ పార్టీ తన రాజకీయ బలాన్ని స్పష్టంగా ప్రదర్శించింది. బీఆర్?ఎస్ పార్టీ అభ్యర్థిగా నాగుల మణెమ్మ నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా, సదాశివపేట మున్సిపాలిటీ బీఆర్?ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్?, మాజీ కార్పొరేషన్ చైర్మన్? మఠం బిక్షపతి పాల్గొని అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మఠం బిక్షపతి మాట్లాడుతూ, సదాశివపేట అభివృద్ధికి బీఆర్?ఎస్ పార్టీ చేసిన కృషిని ప్రజలు గుర్తిస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత కీలకమని, ప్రజల సమస్యలను నేరుగా అర్థం చేసుకుని పరిష్కరించగల నాయకత్వం బీఆర్?ఎస్?కే సాధ్యమని అన్నారు. 6వ వార్డులో నాగుల మణెమ్మ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థి నాగుల మణెమ్మ మాట్లాడుతూ, ప్రజల ఆశీస్సులతో పోటీ చేస్తున్నానని, గెలుపొందిన అనంతరం వార్డులో మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు.

# గ్రామీణ క్రీడాకారులకు ప్రాధాన్యత కోసమే సీఎం కప్ క్రీడలు



నడిగూడెం జనవరి 28 (తెలంగాణ పత్రిక)

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను గుర్తించి వారి నైపుణ్యాల వెలికి తీయడం కోసమే తెలంగాణ ప్రజా ప్రభుత్వం సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోనిశ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 2025 సెకండ్ విడత సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడా రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యిస్తుందని, క్రీడాకారులు సీఎం కప్ క్రీడలను సద్వినియోగం చేసుకోని, రాష్ట్ర స్థాయిలో పాల్గొని గ్రామానికి, మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం, రామాపురం సర్పంచులు దున్నా శ్రీనివాస్,బూత్కూరి వెంకటరెడ్డి, తహసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎంఈఓ ఉపేందర్ రావ్, ఎంపీఓ విజయలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు,ఆర్ ఐ లు గోపాలరావు,మాల్సుర్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,జిపిఒ కోటయ్య, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,దున్నా లింగయ్య,దున్నా మనిషా ప్రదీఫ్,నాగవరపు సరస్వతి రాము,గుండు మహీందర్ ప్రసాద్,కాసాని మాదవి గోపినాథ్,నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీను, గుండు చిన్న శ్రీను,కాసాని శివకృష్ణ,కత్తి విజయ్,వ్యాయామ ఉపాధ్యాయులు,పాఠశాల ఉపాధ్యాయులు,పంచాయతీ కార్యదర్శులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా వార్డు సభ్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా అమ్మిగల్ల గోపాల్ నియమితులు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 28, తెలంగాణ పత్రిక



తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ అమ్మిగల్ల గోపాల్?ను రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా అమ్మిగల్ల గోపాల్ మాట్లాడుతూ వార్డు సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర వార్డు సంక్షేమ సంఘం అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెస్రం నర్సయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో అన్ని మండలాల్లో కమిటీలు వేస్తామని వెల్లడించారు.

## నడిగూడెంలో సి యస్ సి నిర్మాణ పనులకు శంకుస్థాపన

నడిగూడెం జనవరి 28 (తెలంగాణ పత్రిక)



తెలంగాణ ప్రజా ప్రభుత్వం గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు ప్రత్యేక నిదులు కేటాయిస్తుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ అన్నారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలో స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా చేపట్టే కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్,రామాపురం సర్పంచ్ భూతుకూరి వెంకటరెడ్డి లతో కలసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజలు బహిరంగ ప్రదేశాలలో మలమూత్రాలు చేయరాదని కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లను ఉపయోగించుకోవాలని కోరారు.గ్రామంలో మరుగుదొడ్లు లేని గృహాలలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ప్రజల ముందుకు రావాలని కోరారు. మంత్రివర్యులు ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు మండలంలో అభివృద్ధి పనులకు అత్యధిక నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాల్సూర్ నాయక్,ఏపిఒ రవి, ఏపియం దుర్గా ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,జిపిఒ కోటయ్య,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,దున్నా లింగయ్య,దున్నా మనిషా ప్రదీఫ్,నాగవరపు సరస్వతి రాము,గుండు మహీందర్ ప్రసాద్,కాసాని మాదవి గోపినాథ్,నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీను,గుండు చిన్న శ్రీను,కాసాని శివకృష్ణ,కత్తి విజయ్,రసీద్,ఇసి శ్రీనివాస్, టిఏ అంజిరెడ్డి, సి ఓ లు విజయ్,కృష్ణ,సిసి శ్రీనివాసరావు,వెలుగు సిబ్బంది జ్యోతి,ఉమా,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ,ఉపాధి కూలీలు లక్ష్మీ,శ్రీలేఖ, అలివేలమ్మ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం ఆయా పార్టీలకు బిగ్ షాక్. పార్టీలకు నామినేషన్లకు టైం లేదు .

-ఎలాగైనా టికెట్ దక్కించుకోవాలని ఆశామహులు
-టికెట్ దక్కకపోయినా ఇండిపెండెంటుగా నామినేషన్ వేసేందుకు సిద్ధమైన ఆశామహులు

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 28:(తెలంగాణ పత్రిక):-




ఈసీ మాత్రం రాజకీయ పార్టీలకు అంత టైమ్ ఇవ్వలేదు. కేవలం మూడు రోజులు మాత్రమే నామినేషన్లకు అవకాశం ఇవ్వడంతో మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల్లో ఆయా పార్టీలకు చెందిన, ఆశావహుల్లో టెన్షన్ నెలకొంది. ఎలాగైనా టికెట్ దక్కించుకోవాలని ఆశావహులు గెలుపు గుర్రాలకే టికెట్ ఇవ్వాలని పొలిటికల్ పార్టీలు భావిస్తున్న తరుణంలో ఈసీ నోటిఫికేషన్ అందరి నోట్లో వెలక్కాయ పడినట్లుగా మారింది. అభ్యర్థులను ఎలా ఎంపిక చేయాలి. ఎవరిని ఎంపిక చేయాలి. టికెట్ ఆశించి భంగపడిన వారిని ఎలా కంట్రోల్ చేయాలా అని ఆయా పార్టీల పెద్దలు సతమతం అయి తలలు పట్టుకుంటున్నారు. అభ్యర్థుల ఎంపికల విషయంలో తొందరపడితే నష్టపోవచ్చనే భయం అన్ని పార్టీల నేతలను వెంటాడుతోంది. అలాగని నిదానంగా ఎంపిక చేయడానికి సమయం కూడా లేదు. దీంతో ముందు నుయ్యి. ఎనుక గొయ్యి అన్నట్లుగా రాజకీయ పార్టీల పరిస్థితి తయారైంది.

## మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

నార్సింగి జనవరి 28 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ దశ సీఎం కప్ 2025 - 26 కు సంబంధించి మండల స్థాయి క్రీడోత్సవాలు జనవరి 29,30,31 తేదీలలో ఉ.11 గం లకు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జరుగుతాయని ఎంపీడీఓ ప్రీతీ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా క్రీడల తేదీల గురించి తెలుపుతూ 29 వ రోజున వాలీబాల్ అండర్18 బాలురు,బాలికలకు పోటీలు 30 న కబడ్డీ పోటీలు మహిళలు, పురుషులకు 31 న ఖో ఖో అండర్ 18 బాలురు,బాలికలకు అలాగే అదే రోజు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామని అన్నారు.అన్ని గ్రామ పంచాయతీల లోని యువతీ యువకులు బాల బాలికలు ప్రతి విభాగంలో పాల్గొనే విధంగా కృషి చేయాలని ఎంపీడీఓ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పటాన్చెరు సమగ్ర అభివృద్ధి..సంక్షేమమే మా ప్రాధాన్యత

-పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
-మూడు కోట్ల 30 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
-30 లక్షల రూపాయల సొంత నిధులతో షాపింగ్ కాంప్లెక్స్..

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 28 తెలంగాణ పత్రిక





నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరు డివిజన్ సమగ్ర అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో మూడు కోట్ల 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, ప్రహరీ గోడల నిర్మాణ పనులకు బుధవారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా విస్తరిస్తున్న పటాన్చెరు డివిజన్, జేపీ కాలనీ డివిజన్ల పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పూర్తి పారదర్శకతతో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా సిసి రోడ్లు, యూజీడిలు, పార్కుల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. 30 లక్షల రూపాయల సొంత నిధులతో షాపింగ్ కాంప్లెక్స్.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని చోటి మసీద్ కమిటీ ఆధ్వర్యంలో గల స్థలంలో 30 లక్షల రూపాయల సొంత నిధులతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ఎల్లప్పుడూ తాను ముందుంటానని తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుందని తెలిపారు. షాపింగ్ కాంప్లెక్ కిరాయిల ద్వారా మసీదు నిర్వహణకు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పటాన్చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, పట్టణ పుర ప్రముఖులు, మైనార్టీ మత పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే జిఎంఆర్ భారీ విరాళం

-పటాన్చెరు ఏపీఆర్ లగ్జూరియా కమ్యూనిటీలో రామాలయ నిర్మాణ పనుల పరిశీలన..
-నూతన దేవాలయం నిర్మాణాలకు ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం..
-ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 28 తెలంగాణ పత్రిక





పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరోమారు తన దైవభక్తిని చాటుకున్నారు. ప్రజల్లో భక్తి భావం పెంపొందించేందుకు తన వంతు కృషి చేస్తూనే ఉన్నారు. తాజాగా.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఏపీఆర్ లగ్జూరియా కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం, శివాలయం దేవాలయాల నిర్మాణానికి 75 లక్షల రూపాయల భారీ విరాళాన్ని ప్రకటించారు. బుధవారం ఉదయం కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. దేవాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని కోరారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఇప్పటివరకు 200కు పైగా దేవాలయాలను సొంత నిధులతో నిర్మించినట్లు గుర్తు చేశారు.

### ప్రతి ఇంటికి స్వచ్ఛ జలాలు..

పటాన్చెరు నియోజకవర్గంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరికి స్వచ్ఛమైన తాగునీటి జలాలు అందించాలని లక్ష్యంతో నూతన రిజర్వాయర్లు, పైప్ లైన్లు నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఏపీఆర్ లగ్జూరియా కాలనీలో నూతనంగా నిర్మించిన మంచినీటి సంప్ హౌస్ ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు "ధ్యానం" పట్ల అవగాహన

-పాటి మహేందర్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సర్టిఫైడ్ ధ్యానం , యోగ, మాస్టర్.

కోదాడ :జనవరి28(తెలంగాణ పత్రిక)





పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడలో విద్యార్థులకు ధ్యానం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సర్టిఫైడ్ యోగ, ధ్యానం గైడ్ మాస్టర్ పాటి మహేందర్ రెడ్డి విద్యార్థులకు ధ్యానం జానం చేసే పద్ధతి కలిగే ఉపయోగాలను తెలియజేసినారు. శ్వాస మీద ధ్యాస ఉంచడమే ధ్యానం. ధ్యానం చేయడం ద్వారా ఏకాగ్రత కలుగుతుంది శారీరక వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది, మనసు పట్ల మనిషికి నియంత్రణ ఏర్పడుతుంది, మనసుకు ఇచ్చే శిక్షణ ధ్యానం అని తెలిపినారు. విద్యార్థులు పరీక్షల సమయంలో ధ్యానం చేయడం ద్వారా చదివిన విషయాలు జ్ఞాపకశక్తి పెరుగుతుంది, పరీక్షల సమయంలో కొద్ది సమయం మెడిటేషన్ చేయడం ద్వారా ఒత్తిడి తగ్గుతుంది, జ్ఞాపక శక్తితో పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి ధ్యానం తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు వీర బ్రహ్మచారి ,వేణుకుమార్, బడుగుల సైదులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మేరా యువభారత్, సంగారెడ్డి జిల్లా

-యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము.

సంగారెడ్డి జనవరి 28 (తెలంగాణ పత్రిక) న్యూస్...




మేరా యువభారత్ సంగారెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అక్షర స్కూల్ గ్రౌండ్స్ లో మై భారత్ మై ఓటు మరియు 18o ఓటు అకృతి లో విద్యార్థుల తో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉమ్మడి మెదక్ జిల్లా యువజన అధికారి ఎం రంజిత్ రెడ్డి మేరా యువభారత్ సంగారెడ్డి జిల్లా కార్యక్రమ అధికారి జి కిరణ్ కుమార్ , ప్రిన్సిపాల్ రాజయ్య బి. ఎల్. లక్ష్మి, సాయి రామ్ ,ఇతర అధికారులు ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో రాజ్యాంగ నిబంధనలు పార్లమెంటు శాసనాలకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తారని అందుకుగాను స్వచ్ఛంద ప్రతిపత్తి గల ఎన్నికల సంఘం పనిచేస్తుందని ఇది 1950 జనవరి 25 నుండి అమలులోకి వచ్చిందని అన్నారు. 2011 నుంచి ప్రతి సంవత్సరము జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం గా ప్రభుత్వం నిర్వహిస్తున్నదని ప్రతి సంవత్సరము 18 సంవత్సరములు దాటినటువంటి కొత్తగా ఓటు హక్కు పొందే వారికి ఓటరు జాబితాలో వారి పేర్లను నమోదు చేసుకోవాలని వారికి ప్రజాస్వామ్యంలో ఓటు విలువ తెలియజేస్తూ ప్రతి ఒక్కరిని ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా వారికి నచ్చినటువంటి వ్యక్తులను ఎన్నుకొని చట్టసభలకు పంపుతారని ఆలా ఎన్నుకొనబడినటువంటి నాయకులే ప్రభుత్వాన్ని నడుపుతూ దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తారని అన్నారు. మరి ఇంతటి ప్రాముఖ్యం ఉన్నటువంటి ఎన్నికలను స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా నిర్వహించడం ద్వారా మంచి నాయకులను ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామని ఈ దినోత్సవాన్ని 2011 జనవరి 25 నుంచి నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా ప్రతి సంవత్సరము అర్హత కలిగినటువంటి 18 సంవత్సరాలు దాటిన యువతీ యువకులను ఓటర్లుగా నమోదు చేస్తూ వారికి ఓటరు ఐడి కార్డులను అందజేస్తున్నామని, ప్రతి గ్రామం నుండి కూడా బ్లాక్ స్థాయి అధికారులు వారిని గుర్తించి వారిని ఓటర్ జాబితాలో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు, ప్రతి ఒక్కరు కూడా ఎన్నికలు జరిగినప్పుడు తప్పకుండా వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకునే విధంగా మరియు ఓటు శాతాన్ని పూర్తిస్థాయిలో పెరిగే విధంగా అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు యువతీ యువకులు పాల్గొనడం జరిగింది.

# మేడారం జాతర ఏర్పాట్లు అభినందనీయం: భక్తుల హర్షం

**-తక్కువ సమయంలో దర్శనం...**
**- క్యూ లైన్ ఇబ్బందులు లేవు**

ఏటూరునాగారం(మేడారం) జనవరి 28 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

మీడియా సెంటర్, మేడారం:





శ్రీ సమ్మక్క--సారలమ్మ మేడారం మహాజాతర సందర్భంగా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చేపట్టిన ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈసారి మేడారంలో తక్కువ సమయంలో దర్శనం జరుగుతోందని, భారీ రద్దీ ఉన్నప్పటికీ ఎక్కడా తొక్కిసలాటలు జరగకుండా, క్యూ లైన్లో ఇబ్బందులు లేకుండా దర్శనం సాఫీగా సాగుతోందని భక్తులు పేర్కొంటున్నారు. క్రమపద్ధతిలో ఏర్పాటు చేసిన క్యూ లైన్లు, పోలీసులు, వాలంటీర్ల నిరంతరం మార్గనిర్దేశం చేయడంతో దర్శనానికి ఎక్కువ సమయం పట్టడం లేదని తెలిపారు. గత జాతరలతో పోలిస్తే ఈసారి ఏర్పాట్లు మరింత మెరుగ్గా ఉన్నాయని, స్వల్ప వ్యవధిలోనే దర్శనం పూర్తవుతోందని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అలాగే, మేడారం చేరే రహదారులు వెడల్పుగా, సౌకర్యంగా ఉండటంతో వాహనాల రాకపోకలు సులభంగా సాగుతున్నాయని, ట్రాఫిక్ సమస్యలు చాలా వరకు తగ్గాయని భక్తులు తెలిపారు. పార్కింగ్ ప్రాంతాల నుంచి గద్దెల వరకు స్పష్టమైన దారి సూచనలు ఏర్పాటు చేయడంతో దారి తప్పే పరిస్థితి లేకుండా ఉందని పేర్కొన్నారు. భారీగా భక్తులు తరలివస్తున్నప్పటికీ వైద్య సేవలు, తాగునీటి సౌకర్యాలు, పరిశుభ్రత, భద్రతా చర్యలు అన్నీ సమర్థవంతంగా అమలవుతున్నాయని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా వైద్య సిబ్బంది, అంబులెన్సులు అందుబాటులో ఉండటం భక్తులకు భరోసానిస్తోందని తెలిపారు. మొత్తంగా, భక్తుల సౌకర్యాన్ని ప్రధానంగా తీసుకుని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చేపట్టిన ఏర్పాట్లు ప్రశంసనీయమని, అధికారుల సమన్వయంతో ఈసారి మేడారం జాతర ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో సాగుతోందని భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీ శ్రీ సమ్మక్క, సారమ్మల జాతర గబ్బిలాలమడుగు ప్రధాన ప్రాంగణం ప్రారంభం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని గబ్బిలాల మడుగు శ్రీ శ్రీ సమ్మక్క, సారక్క జాతర కు వెళ్లే ప్రధాన ద్వారము బ్రాహ్మణపల్లిలో ఏర్పాటు చేసిన, ఆర్చి ఓపినింగ్ పూజ కార్యక్రమంలో పాల్గొనీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన, పలు గ్రామల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్, ఉప సర్పంచ్ చంటి స్వామి, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ సమ్మెట శ్రీనివాస్ గౌడ్, బ్రాహ్మణపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పూణెం యాకయ్య , ముత్యం శ్రీనివాస్, బిజెపి పార్టీ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడ్డి సురేందర్, జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, అగ్రెమ్ వీరస్వామి, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,




కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి ..... అడిషనల్ కలెక్టర్ పాండు

**- నిఘా బృందాలకు దిశానిర్దేశం**

సంగారెడ్డిజనవరి 28(తెలంగాణ పత్రిక) న్యూస్...





ఎంతో బాధ్యతతో కూడుకుని ఉండే ఎన్నికల విధులను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించాలనిఅడిషనల్కలెక్టర్ పాండు సూచించారు. మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని స్టాటిక్ సర్వైలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ నిఘా బృందాల అధికారులకు, జోనల్ అధికారులకు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో అభ్యర్థుల ప్రచార సరళి పరిశీలన, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యలను నిరోధించడం, ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం, నిరంతర తనిఖీల నిర్వహణ తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి,జోనల్ అధికారుల విధులు, బాధ్యతలు ,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాస్టర్ ట్రైనర్ కృష్ణ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, నిఘా బృందాలు సమర్థవంతంగా, నిబద్ధతతో విధులు నిర్వహించాలని హితవు పలికారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని, సూచించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వాస్తవాలను నిర్ధారించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. తనిఖీల సమయంలో సాధారణ ప్రజలకు అనవసర ఇబ్బందులు ఏర్పడకుండా సంయమనంతో వ్యవహరించాలని, ఎన్నికల వ్యయం, ప్రచార సరళి, ప్రలోభాల విషయంలో నిఘా బృందాలు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రైనింగ్స్ నోడల్ అధికారి రామాచారి, ఎం సి సి నోడల్ అధికారి జగదీష్, జోనల్ అధికారులు, ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి. అధికారులు పాల్గొన్నారు.

# మొదలైన మొదటి మహా ఘట్టం

ఏటూరునాగారం(మేడారం) జనవరి 28 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:







ప్రతి రెండు సంవత్సరాలకు మాఘమాసం రాగానే ములుగు జిల్లా తాడ్వాయి మండలం రూపమే మారిపోతుంది. నిత్యం నిశ్శబ్దంగా ఉండే దట్టమైన అడవులు, కొండల మధ్య ఉన్న మేడారం ప్రాంతం ఒక్కసారిగా జనసముద్రంగా మారుతుంది. పట్టణం కాదు, పెద్ద గ్రామం కాదు... సాధారణ రోజుల్లో అక్కడ అడవులే రాజ్యం. కానీ జాతర వేళ ఆ అరణ్యంలోనే ఒక మహానగరం ఆవిర్భవిస్తుంది. నాలుగు రోజుల పాటు జరిగే శ్రీ సమ్మక్క--సారలమ్మ మేడారం మహాజాతరకు దేశం నలుమూలల నుంచి కోట్లాది భక్తులు తరలివస్తారు. “తెలంగాణ కుంభమేళా”గా, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన ఈ మహాజాతర, విశ్వాసానికి ఉన్న శక్తిని ప్రతి సారి రుజువు చేస్తుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు జిల్లా కేంద్రం నుంచి సుమారు 44 కిలోమీటర్ల దూరంలో, తాడ్వాయి మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న మేడారం గ్రామం---దట్టమైన అడవులు, కొండల మధ్య సమ్మక్క--సారలమ్మ తల్లులు కొలువై ఉన్న పవిత్ర క్షేత్రం. గుడి లేదు... గోపురం లేదు... అయినా అమ్మల రాక కోసం లక్షల కాదు, కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారు అంటే, అది వారి త్యాగానికి, ధైర్యానికి, గిరిజనుల ఆత్మగౌరవానికి అద్దం పడుతున్న విశ్వాసమే. భక్తుల విశ్వాసాన్ని కాపాడుకుంటూ, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా మేడారం మహాజాతర--2026ను విజయవంతంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సమగ్ర ఏర్పాట్లు చేసింది. రహదారులు, క్యూ లైన్లు, పార్కింగ్, తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్, రవాణా, భద్రత వంటి అన్ని విభాగాల్లో ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టి, జాతరను వైభవంగా నిర్వహిస్తోంది. కోట్లాది భక్తులు సురక్షితంగా దర్శనం చేసుకునేలా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోంది. వనదేవతలుగా పూజించబడే సమ్మక్క--సారలమ్మలు కేవలం ఆరాధ్యదైవాలు మాత్రమే కాదు... అన్యాయానికి ఎదిరించిన పోరాటానికి ప్రతీకలు. అందుకే మేడారం జాతర ఒక పండుగ మాత్రమే కాదు---తరతరాలుగా కొనసాగుతున్న జీవ విశ్వాసం.

## రేపటి నుండి మండల స్థాయి సీఎం కప్ పోటీలు

ముధోల్:జనవరి28(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 30వ తేదీన మండల స్థాయి 2025- 26 సీఎం కప్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని ముధోల్ ఎంపీడీవో లవ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు క్లస్టర్లలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మండల స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. గురువారం ఉదయం 9 గంటలకు సంబంధిత క్లస్టర్ల వారిగా పేర్లను నమోదు చేయాలని కోరారు.ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్, తదితర పోటీలకు చెందిన మండల స్థాయి క్రీడాకారులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

## పందిరి రామకృష్ణ పార్థివ దేహానికి నివాళులు

**-ఎమ్మెల్సీ శంకర్ నాయక్**

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 28:(తెలంగాణ పత్రిక):-



ఈరోజు మిర్యాలగూడ పట్టణంలో నివసిస్తున్న వేములపల్లి మాజీ సర్పంచి పందిరి రామకృష్ణ గత కొన్నిరోజుల నుంచి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతు ఈరోజు అనగా బుధవారం మరణించడం జరిగింది . ఆ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్సీ తెలంగాణ పిటీసిసి ఆదివాసి చైర్మన్ శంకర్ నాయక్ వారి ఇంటికి చేరుకొని వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి.తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట ముదిరెడ్డి నర్సిరెడ్డి, నల్లగొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు మాలి కాంతరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామాలయ చైర్మన్ బండి యాదగిరి రెడ్డి, బొంగర్ల వినోద్, వార్డ్ మెంబర్ మొండికత్తి కిరణ్, తదితరులు నివాళులార్పించారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టుకున్న పోలీసులు

దేవరుప్పుల, జనవరి 28 (తెలంగాణ పత్రిక):



మండలంలోని దేవరుప్పుల పరిధి దాదాసాహెబ్ కాలనీ వద్ద గల వాగులో గొల్లపల్లి గ్రామానికి చెందిన బట్ట పరుశరాములు అక్రమంగా తన ట్రాక్టర్ లో ఇసుక నింపి తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ట్రాక్టర్లు సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా దేవరుప్పుల ఎస్ఐ ఊర సృజన్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ ఎవరైన అనుమతులు లేకుండా వాగుల నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బిఆర్ఎస్ పార్టీ లో కొనసాగుతున్న చేరికలపర్వం

**-200 మంది యువకులతో బిఆర్ఎస్ పార్టీ లో చేరిన నిమ్మశెట్టి రాజు**
**-మన బాధలు.. మన కష్టాలు తీరాలంటే..**
**-మళ్ళీ బిఆర్ఎస్ అధికారంలోకి రావాలి**
**-కాంగ్రెస్ వచ్చి ప్రజలకు చేసింది ఏమీ లేదు...**
**-14 వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి నిమ్మశేట్టి రాజు**



వేములవాడ, జనవరి,28, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణానికి చెందిన 14వార్డు నుండి నిమ్మశేట్టి రాజు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కండువాను వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు చేతులమీదుగా కప్పుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రజలకు చేసింది ఏం లేదని... 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని.. అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ తోనే సాధ్యమని నమ్మి పార్టీలోకి చేరామన్నారు.దాదాపు 200 మంది యువకులతో నిమ్మచెట్టి రాజు పార్టీలో చేరగా వారికి చెల్మెడ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ.యువత ఉత్సాహంగా పార్టీలోకి రావడం శుభపరిణామమని, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక

# కామ్రేడ్ కర్నాటి యాదగిరన్న ఆశయాలను ముందుకు తీసుకుపోదాం

-బి మల్లేష్,సీపీ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా ) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి.

తెలంగాణ దినపత్రిక జనవరి 28:బోధన్ మండలం:



కామ్రేడ్ కర్నాటి యాదగిరన్న ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు నాయకుడని, ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం తన ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి ఈ దేశంలో కార్మికుల, ప్రజలుకష్టాలు పోవాలని ఒక మనిషిని మరొక మనిషి దోపిడి చేయని వ్యవస్థ రావాలని సమ సమాజ స్థాపనకై తన తుది శ్వాస వరకు పనిచేసిన వ్యక్తి అని ఆయన నమ్మిన ఆశయాల కోసం పనిచేయాలని బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ పిలుపునిచ్చారు. బోధన్ పట్టణంలోని తాలూకా బుధవారం రోజున రైస్ మిల్ అసోసియేషన్ భవన్ లో కామ్రేడ్ యాదగిరన్న ప్రథమ వర్ధంతికి సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బి.మల్లేష్ మాట్లాడుతూ ఫిబ్రవరి 1వ తేదీన కామ్రేడ్ యాదగిరన్న ప్రథమ వర్ధంతిని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గాయత్రీ నగర్ లోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని దానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ నాయకులు ఎండి ఇర్షాద్ పాషా, డి. నాగేశ్వర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బి సాయి బాబా, జిల్లా నాయకులు సి.హెచ్ రమేష్, జి.దేవయ్య, జి.లాలయ్య విద్యార్థి సంఘ నాయకులు భాను, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను తీర్చిదిద్దడమే లక్ష్యం

-భిక్కనూరులో ఘనంగా సీఎం కప్ ప్రారంభం

భిక్కనూరు జనవరి 28 ( తెలంగాణ పత్రిక టౌన్ ప్రతినిధి )



భిక్కనూరు మండల కేంద్రంలో గల శ్రీరామ్ నగర్ కాలని క్రీడ ప్రాంగణంలో రెండో వార్షిక సీఎం కప్ క్రీడా పోటీలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులే దేశ భవిష్యత్తని, వారిని గ్రామ స్థాయి నుంచే ఒలింపిక్ స్థాయికి తీసుకెళ్లాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.యువత చెడు వ్యసనాలు,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటే క్రీడలే సరైన మార్గమని సూచించారు. చదువు,ఆటలపై సమానంగా దృష్టి పెట్టి, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని విద్యార్థులకు హితవు పలికారు. త్వరలోనే మండలంలోని హైస్కూల్‌లలో సర్పంచ్ ల సహకారంతో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వాలీబాల్ ఆడుతున్న చిన్నారులతో అతిథులు కరచాలనం చేసి క్రీడలను ఉత్సాహంగా ప్రారంభించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పలువురు సర్పంచ్ లు నగదు బహుమతులను ప్రకటించడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎం,ఈ,ఓ.రాజ గంగారెడ్డి,ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, భిక్కనూరు సర్పంచ్ బల్యాల రేఖ,గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ కుమార్ గౌడ్?తో పాటు ఇతర గ్రామాల సర్పంచ్ లు,వివిధ పాఠశాలల విద్యార్థులు,పీ,డీలు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నిగ్రామాల్లో జేఏసీ,లు ఏర్పాటు చేయాలి

-పరిశ్రమలకు వ్యతిరేకంగా తెలంగాణ గడ్డపై ఉద్యమం

-భిక్కనూరు అడ్డా మరోచరిత్ర కావాలి

భిక్కనూరు జనవరి 28 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండలంలోని 18 గ్రామాలలో పొలిటికల్ మరియు నాన్ పొలిటికల్ స్వచ్ఛంద సంస్థల ప్రముఖులతో తక్షణమే జేఏసీలు ఏర్పాటు చేయాలని న్యాయవాదుల ఫోరం జిల్లా ప్రతినిధులు గజ్జెల భిక్షపతి, నంద రమేష్, అతిమాముల శ్రీధర్ పేర్కొన్నారు, బుధవారం రోజున విలేకరుల సమావేశంలో మాట్లాడుతు మండలంలో ఫార్మా కంపెనీల ఏర్పాటుకు వ్యతిరేకంగా,ఫార్మా కంపెనీల వల్ల వాయుకాలుష్యం, నీరు విషతుల్యమై వచ్చే ముప్పుపై ప్రజలను చైతన్యపరుస్తు ప్రతి గ్రామంలో గ్రామస్థాయి జే,ఏ,సీ,కమిటీలను తక్షణమే ఏర్పాటు చేయాలని తెలిపారు ,ఎం,ఎస్,ఎన్,కంపెనీ ద్వారా గాలి, నీరు కాలుష్యం అవుతున్నాయని, విషవాయువు వెదజల్లుతున్నాయని దానిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు,అదేవిధంగా నూతనంగా ఫ్యూజన్ కంపెనీ ఏర్పాటును ముక్తకంఠంతో వ్యతిరేకించినట్లు పేర్కొన్నారు, కామారెడ్డి జిల్లా అదనప కలెక్టర్ విక్టర్,నిజామాబాద్ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు,రాష్ట్ర ప్రభుత్వం ఫ్యూజన్ కంపెనీ అనుమతులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు, అన్ని గ్రామాల జేఏసీలు అయిన పిదప మండల జేఏసీ ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించాలి







-అదనపు కలెక్టర్ విద్యాచందన

భద్రాద్రి కొత్తగూడెంతెలంగాణ దినపత్రిక జనవరి 28:

జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించడంలో జోనల్ అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లోని ఐడిఓసి మీటింగ్ హాల్‌లో బుధవారం మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు (ఎఫ్ ఎస్ టి), స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు (ఎస్ ఎస్ టి), జోనల్ అధికారులు అకౌంటింగ్ టీమ్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి జోన్ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లపై జోనల్ అధికారులు నేరుగా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల స్థితిగతులు, ఎన్నికల సిబ్బంది నియామకం, ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని, ఎలాంటి ఉల్లంఘనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపట్టి శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత జోనల్ అధికారులదేనని స్పష్టం చేశారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఫిర్యాదులు అందిన వెంటనే తక్షణ స్పందన అందించాలని సూచించారు. స్పష్టమైన ఆధారాలు (ఎవిడెన్స్) సేకరించిన అనంతరమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ఏఐ ఆధారిత నకిలీ వీడియోలు విస్తృతంగా ప్రచారంలో ఉన్నందున అధికారులు అత్యంత అప్రమత్తతతో ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఉల్లంఘనలకు సంబంధించి ఏ అంశానికి ఏ సెక్షన్ కింద కేసు నమోదు చేయాలో పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్ మాట్లాడుతూ, మద్యం స్వాధీనం (లిక్కర్ సీజ్‌యూర్) జరిగిన సందర్భాల్లో తప్పనిసరిగా వాటిని ఎక్సైజ్ శాఖకు అప్పగించాల్సి ఉంటుందని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత ప్రదేశానికి చేరుకుని స్పాట్ వెరిఫికేషన్ నిర్వహించి, మొత్తం ప్రక్రియను వీడియో రికార్డింగ్ చేయాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో ఎఫ్ ఎస్ టి బృందాలు ఎస్ ఎస్ టి బృందాలకు మార్గదర్శకత్వం అందించవచ్చని పేర్కొన్నారు. ఫిర్యాదు లేదా ఎఫ్?ఐఆర్?ను 24 గంటల్లోపు సంబంధిత న్యాయస్థానంలో సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మహిళల హ్యాండ్?బ్యాగ్?ల తనిఖీని మహిళా అధికారులు మాత్రమే నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా, ఈ కార్యక్రమంలో జోనల్ అధికారులు అకౌంటింగ్ టీమ్ సభ్యులు తమ తమ విధులు, బాధ్యతలు అనుసరించాల్సిన విధివిధానాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు అడిగిన సందేహాలకు మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయికృష్ణ స్పష్టమైన వివరణ ఇచ్చి నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుధీర్, రాజశేఖర్, ఎంపీడీవోలు శ్రీనివాస్, సునీల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# అరెకరం భూమి - వెయ్యి మంది పిల్లల భవిష్యత్తుకు పునాది

-జాంగారి భూపాల్ రెడ్డి దంపతుల దాతృత్వం అమోఘం

కామారెడ్డి,జనవరి 28 ( తెలంగాణ పత్రిక టౌన్ ప్రతినిధి )





భిక్నూర్ మండలం కాచపూర్ గ్రామంలో "భూమిని దానం చేయడం ఒక పని అయితే, విద్య కోసం భూమిని ఇవ్వడం ఒక గొప్ప త్యాగం. అది భూపాల్ రెడ్డి దంపతులకే చెల్లింది" అని కాచాపూర్ గ్రామ ప్రజలు కొనియాడారు. 2001వ సంవత్సరంలో జాంగారి భూపాల్ రెడ్డి దంపతులు తమ వ్యక్తిగత స్వార్థాన్ని పక్కనబెట్టి, ప్రభుత్వ పాఠశాల నిర్మాణం కోసం సుమారు అరెకరం పైగా భూమిని దానంగా ఇచ్చి గ్రామ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయారు.

**అభివృద్ధికి బాటలు...**

విద్య ఉన్న చోటే అభివృద్ధి ఉంటుందని నమ్మిన భూపాల్ రెడ్డి గారు, పాఠశాల కోసం భూమిని ఇచ్చి తరతరాలకు వెలుగును పంచారు. ఆనాడు వారు తీసుకున్న ఆ నిర్ణయం వల్లే నేడు గ్రామంలోని వందలాది మంది విద్యార్థులు నాణ్యమైన చదువును అభ్యసించి, ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడుతూ సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదుగుతున్నారు.

**దాతల గొప్పతనం గురించి కొన్ని ముఖ్యమైన మాటలు..**

అది కేవలం అరెకరం భూమి కాదు, వేలాది మంది కలలకు వేసిన బలమైన పునాది. స్కూల్?కు ఇచ్చిన ఆ భూమి నేడు గ్రామానికి దక్కిన గొప్ప వరం.

తమ కోసం కాదు, రాబోయే తరాల కోసం ఆలోచించే దాతృహృదయం వారిది.దాతల పేర్లు శిలాఫలకాలపై మాత్రమే కాదు, విద్యనభ్యసించిన ప్రతి విద్యార్థి హృదయంలో శాశ్వతంగా నిలిచిపోతాయి. భూమిని ఇవ్వడం అంటే కేవలం స్థలాన్ని ఇవ్వడం కాదు, భవిష్యత్తును నిర్మించడం. జాంగారి భూపాల్ రెడ్డి దంపతుల సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాచాపూర్ గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నోడల్ అధికారులు సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వర్తించాలి


-జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్, ఐఏఎస్

-మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై సాధారణ పరిశీలకుల సమీక్ష

-ఎన్నికల ఏర్పాట్లను వివరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డిజనవరి 28 (తెలంగాణ పత్రిక) న్యూస్..





జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆయా నోడల్ అధికారులు సమన్వయంతో తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్, ఐఏఎస్ సూచించారు. బుధవారం కలెక్టరేట్?లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్ నోడల్ అధికారులతో సమావేశమై, జిల్లాలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, జిల్లాలోని 11 మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్ల వివరాలను సాధారణ పరిశీలకులకు వివరించారు. నేటి నుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని, రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం మున్సిపల్ ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో ఆయా నోడల్ అధికారులకు కేటాయించిన విధుల అమలు పురోగతి, ఇప్పటివరకు చేపట్టిన చర్యలపై సాధారణ పరిశీలకులు వివరంగా ఆరా తీశారు. దీనిపై నోడల్ అధికారులు తమ బాధ్యతల పరిధిలో చేపట్టిన చర్యలను పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు పలు సూచనలు చేసి, ఎన్నికల ప్రక్రియను ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు, నోడల్ అధికారులు జానకి రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్.బి. రామాచారి, అఖిలేష్ రెడ్డి, అరుణ, తులచ్య నాయక్, జగదీష్, కిరణ్ కుమార్, చలపతిరావు, బాల్ రాజ్, విజయలక్ష్మి, స్వప్న, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు వెళ్లే భక్తులకు మహా అన్నదానం

-సూర్య మెస్ నిర్వాహకులు శశిధర్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కార్యక్రమం

ఆత్మకూర్, జనవరి 28,( తెలంగాణ పత్రిక):



ఆత్మకూరు మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు సమీపంలో మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే భక్తుల కోసం సూర్య మెస్ నిర్వాహకులు శశిధర్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం గంటల నుంచి మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జాతరకు తరలివెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యవంతంగా భోజనం ఏర్పాట్లు చేశారు. భక్తులు తమ వాహనాలను సమీపంలోని పార్కింగ్ స్థలాల్లో నిలిపి ప్రశాంతంగా భోజనం చేసి అనంతరం జాతరకు వెళ్లేలా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అన్నదానం కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి భక్తితో ప్రసాద స్వీకారం చేశారు. శుభ్రత, క్రమశిక్షణతో నిర్వహించిన ఈ మహా అన్నదానం భక్తుల మనసును గెలుచుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మకూరు గ్రామ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు హాజరై అన్నదానం నిర్వహణను అభినందించారు. ఆమె మాట్లాడుతూ, "సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యప్రదమైన కార్యం. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెందరో ముందుకు రావడానికి ప్రేరణగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు. అదే విధంగా ప్రముఖ న్యాయవాది టింగిరికారి సత్యనారాయణ, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు. భక్తులు మహా అన్నదానం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సూర్య మెస్ నిర్వాహకులు శశిధర్?కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సమ్మక్క సారలమ్మ తల్లికి భక్తితో చేసే సేవే అసలైన భక్తి అని నిరూపిస్తూ, ఈ మహా అన్నదానం కార్యక్రమం ఆత్మకూరులో భక్తి వాతావరణాన్ని మరింత ఉత్సాహపరిచింది.

# మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్పు ఖండిస్తున్నా

**-డీసీసీ గద్వాల అధ్యక్షులు శ్రీ మలిచేటి రాజీవ్ రెడ్డి**

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక 28/01/26





గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మారుస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా తిరస్కరిస్తూ, గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని ఆయా గ్రామాల అమరవాయి, బిజ్వారం, కుర్తిరేవుల్ చెరువు ప్రజలు మరియు స్థానిక నాయకులు గ్రామ సభల ద్వారా తమ అభిప్రాయాన్ని స్పష్టంగా వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రజల జీవనాధారంగా మారిన ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే ఏ ప్రయత్నానికైనా వ్యతిరేకంగా నిలవాలని గ్రామ సభల్లో ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సభల్లో ఆమోదించిన తీర్మాన పత్రాలను జోగులాంబ గద్వాల జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ మలిచేటి రాజీవ్ రెడ్డి గారికి గ్రామ ప్రజలు మరియు నాయకులు అధికారికంగా అందజేశారు. ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో పేదల కోసం తీసుకొచ్చిన చారిత్రక సంక్షేమ పథకమని, దాని అసలు స్వరూపాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాస్వామిక వాదిపై ఉందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణలో ఎప్పుడూ ముందుండే కాంగ్రెస్ పార్టీ ఈ అంశంపై గ్రామ స్థాయి నుంచి పోరాటాన్ని కొనసాగిస్తుందని,డీసీసీ గద్వాల అధ్యక్షులు శ్రీ రాజీవ్ రెడ్డి స్పష్టం చేసారు

# భక్తులతో జన సంద్రంగా మారిన జంపన్న వాగు

**-జంపన్న వాగు లో భక్తుల పుణ్య స్నానాలు.**

ఏటూరునాగారం(మేడారం) జనవరి 28 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:





ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగు లో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున జరిగే మహా జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించడం అనవాయితీ గా వస్తుంది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు జంపన్న వాగులో ఇసుకతో వన దేవతల ప్రతిమలు ఏర్పాటు చేసి కొబ్బరి కాయ పసుపు కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శివ సత్తుల పునకాలతో జంపన్న వాగులో "పదివేల దండలే తల్లి అబ్బిస్సా అంటూ సమ్మక్క తల్లికి పబ్బతి పడుతూ పుణ్య స్నానాల ఆచరించి వన దేవతలకు ఓడి బియ్యం బంగారం సమర్పించి తమ మొక్కలను చెల్లించి తమ కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా ఇంటి ఇలవేల్పుగా ఆరాధిస్తున్నారు.

# భద్రాచలం లో 50.4 kg ల గంజాయి పట్టివేత

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 28

ఒరిస్సా నుంచి కేరళకు కారు లో గంజాయి తరలింపు. నిందితుల నుంచి రూ. 17 వేలు స్వాధీనం.ఒరిస్సా మల్కాన్గిరి జిల్లా నుంచి కేరళకు కారులో అక్రమంగా తరలిస్తున్నటువంటి గంజాయిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది పట్టుకున్నారు. 50.4 కేజీల గంజాయి తో పాటు రూపాయలు 17,000 నగదును కూడా స్వాధీనం చేసుకున్నారు.ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.తిరుపతి ఆధ్వర్యం లో ఎస్ ఐ సి హెచ్ .శ్రీ హరి రావు సిబ్బంది కలిసి భద్రాచలం టు నెల్లిపాక రోడ్డు లో తనిఖీలు తనిఖీలు చేపట్టారు.భద్రాచలం ఇసుక రీచ్ సమీపం లో అనుమానాస్పదంగా కనిపించిన ఒక ఎఫ్ఐఎటి కారు ను ఆపి తనిఖీ చేయగా కారు లో 50.4 ఎస్త్ర ల గంజాయి లభ్యమైంది. తదుపరి విచారణ లో ఇట్టి గంజాయి ని తిరువనంతపురం (కేరళ)కి చెందిన ఏ1) అక్షయ్ సురేష్ , ఏ2) కుంజుమాన్ సురేంద్రన్ మినిమోల్ ఏ3) అనంత కృష్ణన్ లు ఒడిశా రాష్ట్రం లోని మల్కాన్ గిరి నుండి తిరువనంతపురం (కేరళ) కు తరలిస్తున్నట్లు నిందితులు అంగీకరించారు.తదుపరి విచారణ నిమిత్తం ఇట్టి గంజాయిని , ఎఫ్ ఐ ఏ టి కార్ ను , ముగ్గురు ముద్దాయిలను , 4 సెల్ ఫోన్లను మరియు రూ. 17 వేల నగదును సీజ్ చేసి ( వీటి మొత్తం విలువ 28 లక్షల 70 వేల రూపాయలు) భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించడమైనది.ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ యం.ఏ.కరీం, కానిస్టేబుల్స్ సుధీర్,వెంకట్, హనుమంతరావు, వీరబాబు , ఉపేందర్ లు ఉన్నారు. గంజాయిని పట్టుకున్న టీం ను తెలంగాణ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్



ఖాసీం, స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్ అభినందించారు.ఏదైనా గంజాయి కి సంబంధించిన సమాచారం ఉంటే ఎక్సైజ్ టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కు సమాచారం అందించగలరని, మీ వివరాలు గోప్యం గా ఉంచబడతాయి అని ఈఎస్ తిరుపతి తెలియజేశారు .

# ఉపాధి పథకం పేరు మార్చడం మోడీ ప్రభుత్వానికి తగదు

**-ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్**

మెదక్‌జిల్లా చిన్నశంకరంపేటజనవరి 28 తెలంగాణ పత్రిక)





మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం మోడీ మార్చడం తగదని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. బుధవారం చిన్న శంకరంపేట మండలం కోర్వి పల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పేరు మార్చడం పట్ల నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉపాధి హామీ మహిళలుభారీగా తరలివచ్చారు కార్యక్రమానికి ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్, తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పాల్గొనగా, ఆమె మాట్లాడుతూ 2005 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కేంద్రంలో ప్రవేశపెట్టిందని తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం ఉపాధి హామీని తీసుకొచ్చినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ పిసిసి అధ్యక్షులు వి. హనుమంతరావు, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పిసిసి ప్రతినిధి అనిల్, పీసీసీ ప్రతినిధి ముబాకర్ అలీ ఖాన్, గ్రంథాలయ చైర్మన్ సుహాసిని, దుబ్బాక ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, సర్పంచుల ఫోరంమండల అధ్యక్షుడు అలావత్ మోహన్ నాయక్, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, సర్పంచ్ పుల్లారావు మాజీ సర్పంచ్ రాజిరెడ్డి తోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# మిర్యాలగూడలో నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన

# సబ్ కలెక్టర్ నారాయణ అమిత్





మిర్యాలగూడ ప్రతినిధి// జనవరి 28:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల నామినేషన్లు ప్రారంభమయ్యాయి బుధవారం ఉదయం10:30ని,లకు నామినేషన్ల ప్రక్రియ మొదలైంది ఎన్నికల నామినేషన్లు ప్రక్రియలో భాగంగా బుధవారం అంబేద్కర్ భవన్లో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రంలో చేసిన ఏర్పాట్లు హెల్ప్ డెస్కు పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు సంబంధిత ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు అవసరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసిల్దార్ శ్రీనివాసులు ఉన్నారు.

## మేడిపల్లి మండల కేంద్రంలో కాంప్లెక్స్ సమావేశం



మేడిపల్లి తెలంగాణ పత్రిక జనవరి 28

మేడిపల్లి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడిపల్లి లో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు రాబోయే ఫిబ్రవరి 26వ తేదీన దేశవ్యాప్తంగా మూడవ తరగతి పిల్లలకు జరిగే సర్వే ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ ఉంటుందని దీని కొరకు మూడవ తరగతి విద్యార్థులకు ఇప్పటినుండే సన్నద్ధం చేయాలని లో శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్స్ డి. గోవర్ధన్, ఎం. రోజా రాణి ఆంగ్లంలో మరియు గణితంలో పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధంగా ఎలా చెప్పవచ్చు చాలా చక్కగా వివరించి చెప్పడం జరిగింది . ఇట్టి కాంప్లెక్స్ సమావేశానికి మండల విద్యాధికారి ఆకుల లక్ష్మి నరసయ్య కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ ఫిబ్రవరి 26వ తేదీన జరిగే సర్వేలో పిల్లలను ఇప్పటినుండే సన్నద్ధం చేయాలని దాని కొరకు మనమంతా కష్టపడి మన జగిత్యాల జిల్లాలోని మేడిపల్లి మండలాన్ని మొదటి స్థానంలో ఉంచాలని కోరారు. ఇట్టి సమావేశానికి రిసోర్స్ పర్సనల్గా గోవర్ధన్, రోజా రాణి మరియు సి ఆర్ పి చంద్రశేఖర్ మండలంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి పటిష్టంగా అమలు చేస్తాం

**-సూర్యాపేట పట్టణంలో మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలు పరిశీలించిన ఎస్పి నరసింహ ఐపీఎస్**



తెలంగాణ పత్రిక సూర్యాపేట జనవరి 28

144 సెక్షన్ అమలులో ఉన్నది, నామినేషన్ కేంద్రాల వద్ద పౌరులు గుంపులగా చేరవద్దు.దమున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఈరోజు సూర్యాపేట పట్టణ మున్సిపాలిటీ భవణంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల కేంద్రాల వద్ద అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియను ఎస్పి నరసింహ ఐపిఎస్ పరిశీలించి బందోబస్తు పర్యవేక్షణ చేసినారు. నామినేషన్ కేంద్రాలు పూర్తి సీసీ కెమెరాల నిఘాలో ఉన్నాయి అన్నారు. ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తాం, పోలీస్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నిరంతరంగా తనిఖీలు నిర్వహిస్తాం, ఎలాంటి ప్రలోభాలకు లేకుండా ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా భద్రత కల్పిస్తాం. పోలింగ్ కేంద్రాల వద్ద నిభందనలు అమలు చేస్తున్నాం, 100 మీటర్ల పరిధిలో బారికేడింగ్ ఏర్పాటు చేశాము, పోలింగ్ కేంద్రాల పరిధిలో గుంపులుగా చేరవద్దు, 144 సెక్షన్ అమలులో ఉన్నది, ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 2 చెక్ పోస్ట్ లు, తనిఖీ టీమ్స్ ఉంటాయి, రూ.50 వేలకు మించి తీసుకువెళ్ళవద్దు అని కోరారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులను ముందస్తుగా రూ.5 లక్షల వరకు బైండోవర్ చేస్తున్నాము, బైండోవర్ నిభందనలు ఉల్లంఘిస్తే పూచీ నగదును రూ.5 లక్షలు జరిమానా కట్టిస్తాం అన్నారు.ఎస్పి వెంట స్థానిక ఆర్డీవో వేణుమాధవ్, డిఎస్పీ ప్రసన్న కుమార్, ఎమ్మార్వో కృష్ణయ్య, ఇన్స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, మున్సిపల్ కమీషనర్ హనుమంత రెడ్డి, పోలింగ్ నామినేషన్ పరిశీలన అధికారులు ఉన్నారు.

## వడ్డేపల్లి మున్సిపాలిటీలోని 9వ వార్డుకు నామినేషన్ వేసిన వడ్డేపల్లి శ్రీనివాసులు తనయుడు అజయ్ కుమార్





జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)28/01/26

వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రమైన రామచంద్ర నగర్ కాలనీకు (9వ వార్డు) మాజీ జెడ్పిటిసి వడ్డేపల్లి శ్రీనివాసులు గారి తనయుడు మాజీ కౌన్సిలర్ అజయ్ కుమార్ అధికారికంగా నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. అనంతరం అజయ్ కుమార్ మాట్లాడుతూ, వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వార్డు సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు ప్రకటించారు.

## గద్వాల బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణ కార్యకర్తల సమావేశం

-హాజరైన స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ ,
గద్వాల మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ డాక్టర్ ఆంజనేయ గౌడు




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)28/01/26

నియోజకవర్గ ఇంచార్జ్ హనుమంతు నాయుడు మాజీ మున్సిపల్ చైర్మన్ బీ ఎస్ కేశవ్ మాజీ జెడ్పిటిసి పద్మా వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్ రాములు, జనార్ధన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ యూసుఫ్, మాజీ కౌన్సిలర్ కౌన్సిలర్ కోటేష్, గద్వాల పట్టణంలోని 37 వార్డుల నుంచి కౌన్సిలర్ అభ్యర్థులతో పాటు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున సమావేశానికి తరలి వచ్చారు. బీజేపీ,కాంగ్రెస్ పార్టీ లకు చెందిన ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు...

## విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించిన రవాణా శాఖ

కామారెడ్డి ,జనవరి 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం బాన్సువాడ పట్టణంలో రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ తమ పాఠశాలల నుంచి ర్యాలీగా బయలుదేరి రహదారి భద్రతకు సంబంధించిన నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారులు శ్రీ ఉదయ్ కుమార్, మధు మాట్లాడుతూ రహదారి భద్రత ప్రాముఖ్యతను వివరించారు. రవాణా అధికారి కె. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్, సీట్?బెల్ట్ ధరించడం తో పాటు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించినప్పుడే ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టినట్లవుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని పిలుపునిచ్చారు. ఇదే సందర్భంలో న్యూటన్ స్కూల్?లో నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పిన్న వయసులోనే విద్యార్థులు రహదారి భద్రతపై అవగాహన ప్రదర్శించడంపై అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, రవాణా శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 28 తెలంగాణ పత్రిక



సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసం లో చర్లపల్లి డివిజన్ కి చెందిన సగిలే రత్నం కు మంజూరు ఐన 2 లక్ష రూపాయలు అలాగే నాచారం కి చెందిన హరి బాబు కి మంజూరు ఐన 2 లక్ష రూపాయలు ఎల్ ఓ సి నీ ఎమ్మెల్యే అందజేయడం జరిగింది ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎల్ ఓ సి నీ అందరూ వినియోగించుకోవాలి అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కర్తనూరులో ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి శంకుస్థాపన

-అత్యాధునిక వసతులతో భవన నిర్మాణం :
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 28 తెలంగాణ పత్రిక




సంగారెడ్డి జిల్లా కర్తనూరు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా ఇన్?చార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంస్కరణలు అమలు చేస్తోందని తెలిపారు. ధరణి వ్యవస్థను రూపుమాపి భూభారతి చట్టాన్ని తీసుకురావడమే కాకుండా, సామాన్య ప్రజలకు ఒక “చుట్టంలా” ఉపయోగపడే చట్టంగా దీనిని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం కోట్ల రూపాయలు ఫీజుల రూపంలో చెల్లిస్తున్న వినియోగదారులు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో వేచి ఉండేందుకు ఇబ్బందులు పడకుండా, ఓఆర్ఆర్?కు బయట ఉన్న 39 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను 11 ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలుగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే పటాన్?చెరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఈ భవనాలను ప్రైవేటు సంస్థల సహకారంతో నిర్మిస్తున్నామని, రాబోయే ఆరు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. చిన్న పిల్లలతో వచ్చే తల్లులు, నూతన వధూవరులు, వృద్ధులు సహా అందరికీ సౌకర్యంగా ఉండేలా 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక వసతులతో ఈ భవనాలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. నామమాత్రపు వసతులతో కాకుండా, నిర్మాణంతో పాటు ఐదు సంవత్సరాల పాటు నిర్వహణ బాధ్యతను కూడా నిర్మాణ సంస్థలకే అప్పగించామని మంత్రి తెలిపారు. ఈ ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలు భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా రూపకల్పన చేయబడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

## మానవత్వం చాటుకున్న మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్





-క్షతగాత్రులను స్వయంగా అంబులెన్సులో ఎక్కించిన అదనపు ఎస్పీ

వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 28 (తెలంగాణ పత్రిక):

అక్కన్నపేట గ్రామ శివారులోని అక్కన్నపేట ఫారెస్ట్ పార్క్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బస్వాపూర్ గ్రామం నుంచి పాతూర్ సంతకు వెళ్తున్న ఆటో అదుపు తప్పి ట్రాక్టర్?ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఢీకొన్న తీవ్రతకు వాహనం పూర్తిగా ధ్వంసమై, ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. అదే వాహనంలో ఉన్న మరికొందరు తీవ్రంగా గాయపడగా, ప్రమాదంతో రహదారిపై ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయింది. ఇదే సమయంలో రామాయంపేట వైపు వెళ్తున్న మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ప్రమాదాన్ని గమనించి వెంటనే ప్రమాద స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను సహాయపడేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో, ఆయన తన గన్?మన్ ప్రశాంత్, డ్రైవర్ గోవర్ధన్, మరియు కాట్రాయల్ సర్పంచ్, సహాయంతో గాయపడిన వారిని స్వయంగా అంబులెన్సులో ఎక్కించి ఆసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడే ఉండి ట్రాఫిక్ నియంత్రణ చేపట్టి వాహనాల రాకపోకలను సజావుగా నిర్వహించారు. అదనపు ఎస్పీ చూపిన మానవత్వం, సేవాభావం అక్కడున్న ప్రజలను ఆకట్టుకుంది. విధి నిర్వహణకే పరిమితం కాకుండా, ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలవడం పోలీస్ శాఖ సేవాతత్వానికి నిదర్శనంగా నిలిచింది

## నేడే వనదేవత సమ్మక్క తల్లి ఆగమనం





-ఘనంగా సాగిన సారలమ్మ ఆగమనం...
-మహా కుంభమేళను తలపిస్తున్న వీణవంక మినీ మేడారం..
-మినీ మేడారంకి విచ్చేయనున్న మంత్రులు, ప్రవాస భారతీయులు..

వీణవంక ప్రతినిధి, జనవరి 28 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని వీణవంక, పోతిరెడ్డిపల్లి, కోర్కల్, చల్లూరు, ఎల్బాక - గంగారం గ్రామాలలో సమ్మక్క -సారలమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజున సారలమ్మ తల్లి గద్దెలపై ప్రతిష్టాపన గ్రామ గ్రామాన అమల పండుగగా జరిగింది. 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని, అనంత కోటి భక్త జనానికి కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమైన వీణవంక మినీ మేడారం జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. మొదటి రోజున సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా బుధవారం సారాలమ్మ తల్లి గద్దెకు కోయ పూజారుల సమక్షంలో ఘనంగా ప్రతిష్టాపన జరిగింది. వనజాతర, జన జాతర, గిరిజన మహా జాతర, వీణవంక మినీ మేడారం జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభం కాగా, మొదటి రోజున బిడ్డ సారలమ్మ గద్దెలపై ఆశీస్సులు కాగా, భక్తుల సంతోష సంబరాలతో, డప్పు చప్పులతో, ఒగ్గుడోల సవ్వలతో వీణవంక పురవీధుల గుండా బయలుదేరుతూ, అశేష భక్త వాహిని నడుమ, శివశక్తుల పూలకాలతో, మహిళలు పెద్ద ఎత్తున నిండు బిందెలతో అమ్మవారికి నీరు ఆరగిస్తూ స్వాగతం పలుకుతూ, అమ్మవార్లను ఆలింగనం చేసుకుంటూ, పసుపు, కుంకుమ తిలకంగా ధరిస్తూ, సర్వ దోషాలు నివృత్తికై, అమ్మ వార్ల ఆశీర్వాదం పొందుతూ, వీణవంక పురవీధుల గుండా, అశేష భక్త జనావాహిని నడుమ, సార్లమ్మ తల్లిని గద్దెకు ప్రతిక్షేపించడం భక్తులకు మరుపురాని మధుర క్షణాలు, పంచభూతాల సాక్షిగా, అష్టదిక్పాలక సాక్షిగా, సబ్బండవర్గాల భక్తజనం,కోయ పూజారుల సమక్షంలో, వీణవంక పోలీస్ వారు గట్టి బందోబస్తు సహకారంతో అమ్మవారిని గద్దెకు కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా, భక్తి పరవశంతో అమ్మవారి ని ఘనంగా ప్రతిష్టించారు. ఈ వన దేవతల ఉత్సవాలలో పాడి వంశీయులు, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గద్దెపైకి సారలమ్మ ఆగమనం - భక్తులతో కిక్కిరిసిన అగ్రంపాడు జాతర

ఆత్మకూర్, జనవరి 28,( తెలంగాణ పత్రిక):

మినీ మేడారంగా పేరుగాంచిన ఆత్మకూర్ మండలం అగ్రంపాడు గ్రామంలో జరుగుతున్న శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర అత్యంత వైభవంగా కొనసాగుతోంది. బుధవారం తొలుతవనం, ఘఠం కుండలు సాయంత్రం సారలమ్మ గద్దెపైకి ఆగమనంతో జాతర ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. అడుగడుగునా భక్తజన సందోహం, “సమ్మక్క సారలమ్మ తల్లికి జయహో” నినాదాలతో అగ్రంపాడు పరిసర ప్రాంతాలు మార్మోగాయి. బుదవారం ప్రారంభమైన ఈ జాతరలో సంప్రదాయ ఆచారాలు, గిరిజన సంప్రదాయ పూజలతో అమ్మవార్లను గద్దెపైకి తీసుకువచ్చారు. పూజారులు వేద మంత్రోచ్చారణల మధ్య అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు బంగారం, బెల్లం, కొబ్బరికాయలు, చీరలతో మొక్కులు తీర్చుకున్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు వేలాది మంది భక్తులు అమ్మవారి దర్శనానికి తరలివచ్చారు. జాతర నేపథ్యంలో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, వైద్య శిబిరాలు, పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాలు భక్తులకు ఎంతో ఉపకరించాయి. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆరోగ్య శిబిరాలను పర్యవేక్షించారు.అదే విధంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, మహిళా భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. జాతరకు వచ్చిన భక్తులు క్రమశిక్షణ పాటిస్తూ అమ్మవారి దర్శనానికి సహకరించారు.మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ జాతరలో శుక్రవారం వరకు భక్తులు అమ్మవార్లను దర్శించుకోనున్నారు. శనివారం తిరిగి అమ్మవార్ల వనప్రవేశంతో జాతర ముగియనుంది. అగ్రంపాడు జాతర




మత సామరస్యానికి, గిరిజన సంస్కృతి వైభవానికి ప్రతీకగా నిలుస్తోందని భక్తులు కొనియాడుతున్నారు. నేడు (గురువారం) సమ్మక్క గద్దె పైకి వచ్చి భక్తులకు దర్శనం ఇవ్వనున్నది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# టీఆర్పీ పార్టీలోకి జర్నలిస్ట్ తొగరి కరుణాకర్

-తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం.

-రాష్ట్ర నాయకులు రజిని కుమార్ యాదవ్

వేములవాడ, జనవరి, 28, తెలంగాణ పత్రిక.

బిసిల హక్కుల సాధనకై ఏర్పడ్డ తెలంగాణ రాజ్యాధికార పార్టీ మున్సిపల్ ఎలక్షన్ గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి వేములవాడకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ తొగరి కరుణాకర్ ను ఆ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి రజిని కుమార్ యాదవ్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర మల్లేశం గౌడ్ పార్టీలోకి సాధారంగా కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ కార్యాలయంలో ముఖ్య నేతల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రజినికుమార్ యాదవ్ మాట్లాడుతూ బిసిల హక్కుల కోసం ఏర్పడ్డ ఏకైక పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అని తెలిపారు. సిరిసిల్ల 39 వార్డుల్లో, వేములవాడ 28 వార్డుల్లో పార్టీ తరుపున అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా



అధ్యక్షులు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో మున్సిపల్ ఎలక్షన్ లలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరుపున పోటీ చేయాలనీ అనుకున్నవారు జిల్లా పార్టీ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. అలాగే వేములవాడ పట్టణంలోని అన్ని వార్డులలో అభ్యర్థులు పోటీ చేసేవారికి పార్టీ బి ఫార్మ్ ఇస్తామని, వేములవాడ పట్టణంలో కరుణాకర్ ను సంప్రదించాలని పేర్కొన్నారు. వేములవాడ పట్టణం తరుపున నియామకం అయిన తొగరి కరుణాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరుపున వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులు గట్టి పోటీ ఇవ్వాలని, ఎవరైనా పార్టీ తరుపున పోటీ చేయాలనీ అనుకుంటే జిల్లా పార్టీ కార్యాలయంలో సంప్రదించాలని



తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అఖిల్ పాషా, సిరిసిల్ల నాయకులు మల్లేష్, వేములవాడ నాయకులు కోరేపు అనిల్, లాల శేఖర్, దుర్గ ప్రసాద్, శేఖర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ నగర్ కాలనీలో వాకింగ్ ట్రాకును ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 28 తెలంగాణ పత్రిక

సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో సరస్వతీ నగర్ కాలనీలోని ఖాళీ స్థలంలో వాకర్స్ కొరకు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం జరిగింది అలాగే ఒక స్టోర్ రూమ్ నిర్మించడం జరిగింది పనులు పూర్తి అయిన సందర్భంగా బుధవారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి ప్రారంభించడం జరిగింది స్థానికుల కోరిక మేరకు తొందర్లోనే ఇక్కడ ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో డీ ఈ



ఉమామహేశ్వరి ఏ ఈ సూరజ్ వర్క్ ఇన్స్పెక్టర్ బి ఆర్



ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాపూజీ నగర్ సరస్వతి నగర్ కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని భర్తను దారుణ హత్య

మాడుగులపల్లి/నల్గొండ/జనవరి 28:(తెలంగాణ పత్రిక):-

సీత్య తండా గ్రామంలో తన వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని భర్తను అతికిరాతకంగా హతమార్చిన ఘటన మాడుగులపల్లి మండలం సీతండ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్ళగా సీత్య తండా గ్రామానికి చెందిన రమావత్ రవి ఇతనికి నలుగురు అన్నదమ్ములు ఇతను ఆ ఇంటికి పెద్దవాడు ఇతను పిఏసిఎస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ ఉండేవాడు. బుధవారం రోజు తెల్లవారి ఏడు గంటలైనా కొడుకు నిద్ర లేవకపోవడంతో తండ్రి ఇంటికి వెళ్లి చూడగా కొడుకు విగత జీవుడుగా పడి ఉండటం కనిపించడంతో తండ్రి బోరున విలిపించడం జరిగింది. చుట్టుపక్కల వారు వచ్చి చూడగా రవి అతడి ముక్కులో నుంచి రక్తం కారి మరణించడం జరిగింది. ఆయన తెల్లవారుజామున అందాద మూడు నాలుగు గంటల సమయం మధ్యలో



మరణించి ఉండవచ్చు అని భావిస్తున్నారు. మృతుని భార్య లక్ష్మి అక్రమ సంబంధానికి భర్త రవి అడ్డువస్తున్నాడని ఎలాగైనా అతని అడ్డు తొలగించుకోవాలని ప్రియుడుతో పన్నాగం పన్నింది తన ప్లాన్ ప్రకారం భర్త రవి ని బుధవారం రాత్రి కిరాతకంగా చంపింది అనంతరం పోలీసుల వద్దకు వెళ్లి నేరం



ఒప్పుకొని లొంగిపోయింది. ఈ ఘటనతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా లక్ష్మి ఆమె ప్రియుడిని పోలీసులు అదుపులో చూసుకున్నట్లు సమాచారం. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన మోటార్ రెడ్డి మున్నూరు కాపు సంక్షేమ సంఘం

-సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 28 తెలంగాణ పత్రిక

మొటాటి రెడ్డి మున్నూరు కాపు స్వచ్ఛంద సంరక్షణ సంఘమునకు సంబంధించిన సమస్యలపై సంఘ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సంఘానికి సంబంధించిన భవనంలో ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణం/వినియోగానికి సంబంధించిన అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘ కార్యకలాపాలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు సంబంధిత శాఖల సమన్వయంతో సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు ఈ సమస్యపై అధికారులు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటారని సంఘ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మేకల హన్మంత రెడ్డి ప్రధాన కార్యదర్శి గిరి రామకృష్ణ ఉపాధ్యక్షులు నాయబు వెంకటేశ్వర్ రావు మేకల దయాసాగర్ రెడ్డి, సుక్క చంద్రమోహన్ బి ఆర్ ఎస్ పార్టీ



నాయకులు ఆకుల మహేందర్ సంఘ ప్రతినిధులు సభ్యులు పాల్గొన్నారు

# రాజ్‌నగర్ కాలనీ సమగ్రాభివృద్ధికి కృషి

-కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 28 తెలంగాణ పత్రిక

ఉప్పల్ డివిజన్‌లోని రాజ్‌నగర్‌కాలనీ సమగ్రాభివృద్ధికి కృషి చేయనున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. రాజ్‌నగర్ కాలనీలో రూ.42 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు రజిత పరమేశ్వర్‌రెడ్డి దృష్టికి స్థానిక సమస్యలను తెచ్చారు. ముఖ్యంగా కాలనీలో డ్రైనేజీ సమస్య



తీవ్రంగా ఉందన్నారు. దీంతో పాటు వర్షం పడితే రోడ్లన్నీ కూడా వరదతో నిండిపోతున్నాయని కార్పొరేటర్‌కు వివరించారు. డ్రైనేజీ, వర్షపు నీటి సమస్య పరిష్కారానికి సకాలంలోనే పనులను చేపట్టనున్నట్టుగా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో



డిఈ వెన్నెల్ గౌడ్ ఏఈ రాజ్ కుమార్ హెచ్ఎమ్ డబ్ల్యూ ఎస్ అధికారి సత్యనారాయణ,దుబ్బ నర్సింహ రెడ్డి ,కలూరి వేణు ,అయోధ్య ,సల్లా ప్రభాకర్ రెడ్డి,జీవన్ రెడ్డి ,దేవిడ్, కిషోర్ ,కేశవ రావు, పవన్, బాలు ,నాగరాజు ,రాజ్ కుమార్ ,చంద్రం, ప్రశాంత్ చారి,శ్రీ బాలాజీ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను గెలిపించండి

-జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో వామపక్ష లౌకిక ప్రజాతంత్ర శక్తులతో కలిసి పోటీ చేస్తాం

-సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

తెలంగాణ పత్రిక సూర్యాపేట జనవరి 28




మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. ఈ రోజు ఎం వి ఎన్ భవన్లో జరిగిన సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో సిపిఎం పార్టీకి పట్టున్న స్థానాల్లో పోటీ చేస్తామన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో వామపక్షాలు లౌకిక ప్రజాతంత్ర శక్తులతో కలిసి పోటీ చేస్తామన్నారు.నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం పోరాడుతుందన్నారు.సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తే మున్సిపల్ కౌన్సిల్ లో ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తారని అన్నారు.మున్సిపాలిటీల్లో అనేక సమస్యలు పేరుకుపోయాయని ఆ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం దశలవారీగా ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తుందన్నారు. సూర్యాపేట పట్టణంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. ప్రజా సమస్యలపై అవగాహన కలిగి నిరంతరం ఉద్యమాలు చేస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాదివెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ములకలపల్లి రాములు, కోట గోపి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు చట్టాల పై అవగాహన కలిగి ఉండాలి

-యం ఈ ఓ గోపాల్ రావు

మోతె జనవరి 28 తెలంగాణ పత్రిక



బుధవారం మండల కేంద్రం తో పాటు కూడలి , సర్వరం గ్రామాలలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో చట్టాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న యం ఈ ఓ కె గోపాల్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని మీకు ఉన్న సమస్యలన్ని పరిస్కారం అవుతాయని యం ఇ ఓ కె గోపాల్ రావు అన్నారు జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అవగాహన కార్యక్రమం పాల్గొని మాట్లాడారు పిల్లలకు ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల ప్రకారంగా ఆడ పిల్లలకు 18 మగ పిల్లలకు 21 వయస్సు వచ్చిన తరువాతే పెళ్ళిలు చేయాలని కోరారు లేదంటే వయసు లేని పిల్లల పెళ్లిల కు ఎవరు సహకరించిన శిక్ష తప్పదని హెచ్చరించారు తల్లి దండ్రులు మైనార్ డ్రైవింగ్ కు సహకరిస్తే జైలు పాలు కాక తప్పదని చెప్పారు ఈ కార్యక్రమం లో సర్వారం సర్పంచ్ మూడు నగేష్ , కూడలి మోతె ఉప సర్పంచ్ లు సంధ్య ఉపేందర్ రెడ్డి జిల్లా లీగల్ సర్వీస్ అదారిటి జిల్లా ప్యారా లీగల్ వాలెంటర్స్ జటంగి సమనయ్య , గుద్దేటి వెంకన్న , పల్లెల లక్ష్మణ్ , యస్ కృష్ణవేణి ఉపాధ్యాయులు ఉస్మాన్ , వెంకన్న , వెంకట్ రెడ్డి , ముంత శ్రీను , వార్డ్ సభ్యులు వీరబాబు , తరుణ్ , రమేష్ , విజయ అంగన్వాడీ టీచర్లు పద్మ , పార్వతి మల్లిక ఆశ కార్యకర్తలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## నిన్నటి కన్నీళ్లకు ఈరోజు అండగ రేపటి ఆశలకు వైఎస్ రెడ్డి ట్రస్ట్ తోడు

-సహాయం చేయడం కాదు జీవితాలకు దిశ చూపడమే వైఎస్ రెడ్డి ట్రస్ట్ లక్ష్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 28 తెలంగాణ పత్రిక



గ్రేటర్ హైదరాబాద్ ఏదులాబాద్ డివిజన్ పరిధిలోని ఔషపూర్ గ్రామంలో పోస్టాఫీస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైఎస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో సుకన్య సమృద్ధి యోజన కింద ఆడపిల్లలకు ఖాతాలు ఓపెన్ చేసి ఖాతా పుస్తకాలు పంపిణీ చేశారుఎఈ సందర్భంగా "సహాయం చేయడం కాదు... జీవితాలకు దిశ చూపడమే వైఎస్ రెడ్డి ట్రస్ట్ లక్ష్యం" అనే భావనను కార్యరూపంలో చూపిస్తూ ఆడపిల్లల భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పించే ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చారుఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ, మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి స్పాన్సర్?గా నిలిచి ఆడపిల్లల భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పించే ఈ పథకాన్ని ముందుండి ప్రోత్సహించారుఖాతాలు ప్రారంభించిన అనంతరం ఖాతా పుస్తకాలను మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ ఏనుగు లక్ష్మారెడ్డి ఆడపిల్లలకు వారి చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా కావేరి మాట్లాడుతూ సుకన్య సమృద్ధి యోజన ప్రతి తల్లిదండ్రులు తప్పక వినియోగించుకోవాల్సిన పథకమని ఇది ఆడపిల్లల చదువు భవిష్యత్తు భద్రతకు బలమైన ఆధారమని తెలిపారు అలాగే వైఎస్ రెడ్డి ట్రస్ట్ గ్రామ ప్రజలకు ఎల్లవిధాలుగా అండగా ఉంటుందని విద్య సంక్షేమం సామాజిక సేవల రంగాల్లో తమ సహకారం నిరంతరం కొనసాగుతుందని గ్రామ ప్రజలకు భరోసా ఇచ్చారు

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా విజన్



## నెరవేరిన కోరిక రామంతాపూర్‌కు పోలీస్ స్టేషన్

-రామంతాపూర్ ప్రాంత ప్రజల దీర్ఘకాలిక కోరిక నెరవేరింది.

-నెరవేర్చిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు

-హబ్సిగూడ రామంతాపూర్ వెంకట్ రెడ్డి నగర్ ప్రజల కోరిక

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 28 తెలంగాణ పత్రిక



రామంతాపూర్?లో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు కావడం ద్వారా ప్రజలకు మరింత భద్రత సత్వర న్యాయం అందుబాటులోకి రానుంది

ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రామంతాపూర్ పోలీస్ స్టేషన్ ప్రారంభంతో శాంతిభద్రతలు మరింత మెరుగుపడతాయని ప్రజల సమస్యలకు వెంటనే పరిష్కారం లభిస్తుందని తెలిపారు ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని అన్నారు.ప్రాంత అభివృద్ధి, ప్రజల భద్రతే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు

## నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

-సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

కామారెడ్డి, జనవరి 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోనీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రం మున్సిపాలిటీ లోని 7, 8, 27 వార్డుల్లో సిపిఎం పోటీ చేస్తుందని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నామని అన్నారు ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పి అనేక హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత ఓటు వేసిన వారికి ముఖం కూడా చూపించకుండా తమ స్వలాభాల కోసం వ్యాపారాలు, కబ్జాలు, సెటిల్మెంట్ ల కోసం తిరిగే నాయకులకు ఓటు వేయవద్దని ప్రజల కోసం కొట్లాడుతూ తప్పుడు కేసులు మీదేసుకొని లాఠీచార్జీలు, దెబ్బలు తిని జైలు కెళ్ళి తిరిగి మళ్లీ ప్రజల కోసం కొట్లాడుతున్న సిపిఎం అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని మీ మీ ప్రాంతాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరుతున్నామని అన్నారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వెంకట్ గౌడ్ మోతిరామ్ నాయక్ కొత్త నరసింహులు పాల్గొన్నారు.

## ఎర్రగుంట పి హెచ్ సి ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారం రాథోడ్



అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 28, తెలంగాణ పత్రిక.

అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ( డి ఎం హెచ్ ఓ) డాక్టర్ తుకారం రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందుతున్న వైద్య సేవలపై వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, అత్యవసర మందులు ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. గర్భిణీలను క్రమం తప్పకుండా నమోదు చేసి పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్య సదుపాయాల కోసం రామవరం ఎంసీహెచ్ సెంటర్?కు రిఫర్ చేయాలని ఆదేశించారు. అలాగే బీపీ, షుగర్‌కు సంబంధించిన మందులను ప్రజలకు సక్రమంగా పంపిణీ చేయాలని తెలిపారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మరియు హాస్టళ్లలో ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, ముఖ్యంగా పిల్లల్లో రక్తహీనతను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలకు ఆరోగ్య విద్య బోధిస్తూ చేతులు శుభ్రంగా కడుక్కోవడం, మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఆరోగ్యకరమైన అలవాట్ల వల్ల వ్యాధుల ముప్పు తగ్గి ఆరోగ్యంగా జీవించవచ్చని పేర్కొన్నారు. ఈ నెల 30వ తేదీ నుంచి ప్రారంభమయ్యే కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి గ్రామంలో ఎస్ ఎల్ ఏ సి కుష్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించాలని సూచించారు. అలాగే పి హెచ్ సి లో నెలకొన్న తాగునీటి సమస్యపై స్థానిక సర్పంచ్‌తో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, సీహెచ్ఓ వాణి, పిహెచ్ఎన్ ఎస్తేరు రాణి, మోహన్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం

## ఐజ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోనికి ఆహ్వానించిన

-అలంపూర్ శాసనసభ్యులు శ్రీ విజయుడు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)28/01/26

బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన మధు మాస్టర్ మాట్లాడుతూ కాంగ్రెస్‌లో తమకు, బృందానికి గుర్తింపు లభించకపోవడం, ఐజ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ కే ఏకైక మార్గమని మధు మాస్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐజ పట్టణ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## సీఎం కప్ సెలెక్షన్ ను ప్రారంభించిన మండల అభివృద్ధి అధికారి కావూరి మహాలక్ష్మి

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 28, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి మండలంలోని ఎర్రగుంట ఉన్నత పాఠశాలలో బుధవారం సీఎం కప్ క్రీడా పోటీల సెలెక్షన్ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి కావూరి మహాలక్ష్మి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల మధ్య స్నేహపూర్వక క్రీడా పోటీలు కూడా నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్, కోకో వంటి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేశారు. అలాగే పాఠశాలలో ఏర్పాటు చేసిన వివిధ హౌస్?ల కెప్టెన్?లు, వైస్ కెప్టెన్?లు మరియు కమిటీల సెక్రటరీలతో మండల అభివృద్ధి అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎం పి డి ఓ కావూరి మహాలక్ష్మి. మాట్లాడుతూ, క్రీడాకారులు



శ్రమతో సాధన చేసి జిల్లాలోనే కాక రాష్ట్ర స్థాయిలో కూడా మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ధైర్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ మాట్లాడుతూ, హౌస్ వ్యవస్థ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి గూడెం



సర్పంచ్ సున్నం నాగభూషణం, ఉప సర్పంచ్ వేముల నరేష్, గుంటూరు జిల్లా ఉప విద్యాశాఖాధికారి యేసురత్నం, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు జీ. శంకర్ మహదేవన్, వ్యాయామ ఉపాధ్యాయులు సున్నం కృష్ణారావు, లకావత్ జయరాం, ఉపాధ్యాయులు, మండల క్రీడాకారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అశ్వారావుపేట మున్సిపాలిటీ 10వ వార్డులో హోరెత్తిన ఇంటింటి ప్రచారం

-ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడు మిండా హరిబాబు

అశ్వారావుపేట ఆర్ సి, జనవరి 28, తెలంగాణ పత్రిక.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా 10వ వార్డులో అభ్యర్థిగా పోటీ చేస్తున్న మిండా హరిబాబు శుక్రవారం విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉదయం నుంచే ప్రారంభమైన ఈ కార్యక్రమం వార్డు అంతటా ప్రజల నుంచి విశేష స్పందనను పొందింది. మిండా హరిబాబు ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం, పేదల సంక్షేమం వంటి మౌలిక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో ప్రజలతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ, భవిష్యత్తులో మరింత పారదర్శకంగా సేవలందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ, "మిండా హరిబాబు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించే నాయకుడు ఆయన. రాత్రి అయినా పగలైనా ప్రజల కోసం పరుగెత్తే సేవాభావం ఆయన ప్రత్యేకత" అని ప్రశంసించారు. మాటలకే పరిమితం కాకుండా పనుల్లో నమ్మకం చూపించే యువ నాయకుడిగా ఆయనకు తమ మద్దతు ప్రకటించారు. ఇంటింటి ప్రచారంలో మహిళలు, వృద్ధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి ఆశీర్వాదాలు అందించారు. తమ సమస్యలను నేరుగా వివరించేందుకు అవకాశం కల్పించినందుకు ప్రజలు హరిబాబుపై కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల నుంచి



లభిస్తున్న అపూర్వ ఆదరణతో 10వ వార్డులో మిండా హరిబాబు విజయం ఖాయమని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. సేవా దృక్పథంతో, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా మిండా హరిబాబు వార్డులో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## నూతన మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరాలి ఎమ్మెల్యే జారె

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 28, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మున్సిపాలిటీ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలతో నేరుగా మమేకమవుతున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాహిత పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన గత రెండు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచే అభ్యర్థులకు అండగా నిలవాలని ఓటర్లను అభ్యర్థిస్తు ప్రచారం నిర్వహిస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ఏర్పడిన విశ్వాసం కారణంగా విపక్ష పార్టీలకు చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్



పార్టీ విధానాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంలో పార్టీలో చేరిన వారిని సాదరంగా ఆహ్వానిస్తూ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో ప్రత్యేక సమావేశం



నిర్వహించి రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపు సాధించేందుకు అవలంబించాల్సిన విధి విధానాలపై విస్తృతంగా చర్చించారు గత అనుభవాలను విశ్లేషిస్తూ లోటుపాట్లను సరిదిద్దుకునే దిశగా కార్యాచరణ రూపొందించి ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు

## బోధన్ ఇందూర్ హైస్కూల్లో సైన్స్ ఫెయిర్ 2026 క్రియేటివ్ క్రాఫ్ట్స్ మేల

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. జనవరి 28...

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని ఇందుర్ హైస్కూల్లో సైన్స్ ఫెయిర్ నిర్వహించిన స్కూలు కరస్పాండెంట్ ఆఫ్ కోదలి కిషోర్ కుమార్ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కల్పించడం కొరకు ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు విద్యార్థులు భవిష్యత్తులో ఒక చదువు తప్ప అనేక రంగాలలో ఒక్కొక్క విద్యార్థి కి ఒక్కొక్క నైపుణ్యత ఉంటుందని ఈ సంవత్సర కాలంలో రెండు సార్లు సైన్స్ఫేర్ నిర్వహించినట్లు ఇందు ర్ పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్ మాట్లాడడం మంత్రం విద్యా వికాస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు అనేక రకాల వస్తువులపై ముఖ్యంగా క్రాఫ్ట్ పేపర్ తయారు చేసిన చిత్రాలు ఒక సైకిల్ తో వాషింగ్ మిషన్ కూడా తయారు చేయడం సూర్యకిరణాల ద్వారా సోలార్ వాటర్ వేడి చేయడం వేస్టేజ్ ఫుడ్ చేపల ఆహారంగా అనేక రకాలుగా సైన్స్



ఫెయిర్ లో విద్యార్థులు పోటీతో వస్తువులను తయారు చేయడం జరిగింది ఇట్టి సైన్స్ ఫెయిర్ కు ముఖ్యఅతిథిగా బోధన్ ఎంఈఓ నాగయ్య చీఫ్ గెస్ట్ గా రావడం విద్యార్థులు తయారుచేసిన పరికరాలను చూసి వారిని అభినందించి ఇట్టి. సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో మమ్మీ వాయిస్ మెషిన్ విద్యార్థులకు సోలార్ తయారు చేసిన విద్యార్థులకు. మొదటి బహుమతి రెండో బహుమతి ఎంఈఓ గారి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం అలాగే ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన ప్రైవేట్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ శ్రీనివాస్ హరీష్ ఇందూర్







హై స్కూల్ కరస్పాండెంట్ కొడాలి కిషోర్ కుమార్ మరియు పాఠశాల టీచర్లు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని చాలా ఘనంగా నిర్వహించుకున్నారు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు

## మున్సిపల్ ఎన్నికలను జిల్లాలో పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జోనల్ అధికారులు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

తెలంగాణ పత్రిక సూర్యాపేట జనవరి 28

సమీకృత జిల్లాకార్యాలయాల సముదాయంలోని సమావేశం మందిరంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన జోనల్ అధికారులు,ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి ,వి ఎస్ టి, వ్యయ పరిశీలికుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ప్రతి జోన్ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లపై జోనల్ అధికారులు నేరుగా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల స్థితిగతులు, సిబ్బంది నియామకం, ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి ఉల్లంఘనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకుని శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత జోనల్ అధికారులపై ఉందన్నారు.పోలింగ్ రోజున ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా చూసుకోవాలని, ఫిర్యాదులకుతక్షణస్పందన అందించాలని ఆదేశించారు. వ్యయ పరిశీలకులు ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చు పరిమితిని తప్పనిసరిగా పాటించేలా పర్యవేక్షించడం వ్యయ పరిశీలకుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. డబ్బు, బహుమతులు, మద్యం వంటి వాటి అక్రమ పంపిణీని అరికట్టేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్?తో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనుమానాస్పద లావాదేవీలపై నిఘా ఉంచి, అవసరమైతే తక్షణ ఎస్ ఎస్ టి బృందాలు నగదు, మద్యం, బహుమతులు, ఇతర ప్రలోభక వస్తువుల అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకోవాలని అన్నారు.చెక్?పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహించాలని ఎఫ్ఎస్టి బృందాలు క్షేత్రస్థాయిలో చురుకుగా తిరుగుతూ ఫిర్యాదులపై తక్షణమే నివేదికలు సమర్పించాలని



ఆదేశించారు.అదనపు కలెక్టర్ సీతారామారావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, పెళ్లిళ్లకు సంబందించి ఆస్పత్రికి వెళ్లే వారి విషయంలో ఉదాసీనతతో వ్యవహరించాలని, నగదు, మద్యం పట్టుబడితే వీడియోగ్రఫీద్వారా చిత్రీకరించాలన్నారు .ఈ శిక్షణ కార్యక్రమానికి ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి, వ్యయ పరిశీలకుల నోడల్ అధికారి ప్రవీణ్ కుమార్, మాస్టర్ ట్రైనర్ రమేష్, జోనల్ అధికారులు,ఎఫ్ ఎస్ టి, వ్యయ పరిశీలకులు హాజరయ్యారు

## కాకతీయ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు

నర్సంపేట జనవరి 28 తెలంగాణ పత్రిక

కాకతీయ కళాశాలలో ఫేర్వెల్ పార్టీ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథిగా ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి శ్రీధర్ సుమన్ , గౌట్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బి.వెంకన్న , సిద్ధార్థ ప్రైమ్ స్కూల్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ జి. ప్రభాకర్ రెడ్డి సీరియల్ నాటకం కె చందన హాజరు కావటం జరిగింది. విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను అతిథులు తిలకించి,కళాశాలలో నిర్వహించిన గేమ్స్ లో విజేతలకు ఇంటర్ వార్షిక పరీక్షలలో టాపర్ గా నిలిచిన విద్యార్థులకు సీల్డ్









లను బహూకరించడం జరిగింది. ఇట్టి ఫేర్వెల్ డే వేడుకలను ఉద్దేశించి ఇంటర్మీడియట్ జిల్లా విద్య శాఖ అధికారి శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటి సాధన కోసం కృషి చేయాలని అలాగే విద్యార్థులకు విద్యతో పాటు గేమ్స్ కూడా నిర్వహించిన కళాశాల యాజమాన్యాన్ని అభినందించడం జరిగింది. బి.వెంకన్న మాట్లాడుతూ నేను చదివిన కాకతీయ కళాశాలకు ముఖ్య అతిథిగా రావడం చాలా ఆనందంగా ఉంది అని విద్యార్థులు ఎంసెట్ తో పాటు జై మెయిన్స్ లక్ష్యంగా చేసుకొని విజయం సాధించాలని చెప్పడం జరిగింది. ఇట్టి వేడుకలలో ప్రిన్సిపాల్ వి.మాధవరెడ్డి , ఎట, వీరా రెడ్డి అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

## బాన్సువాడలో నామినేషన్ల స్వీకరణ కేంద్రం పరిశీలన

కామారెడ్డి,జనవరి 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబాన్సువాడలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాల ను జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సందర్శించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, ఎన్నికల విధుల పట్ల పూర్తి జాగ్రత్తతో వ్యవహరించాలని జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారంబాన్సువాడ మండలంలోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయాల్లో నామినేషన్ స్వీకరణ ప్రక్రియను, నామినేషన్ ఫారాలు, రిజిస్టర్లను పరిశీలించారు. మొదటి రోజు ఆయా డివిజన్లు, వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన తదితర అన్ని ప్రక్రియలు ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, రోజువారీగా వెంటనే టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను సక్రమంగా దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుబడి పాటిస్తూ, ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 30వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని తెలిపారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు సంబంధిత మున్సిపాలిటీ పరిధిలోని ఏదైనా డివిజన్/వార్డులో ఓటరుగా నమోదై ఉండవచ్చని తెలిపారు. అయితే ప్రతిపాదకులు (ప్రపోజర్స్) మాత్రం అదే



డివిజన్/వార్డుకు చెందిన ఓటరై ఉండాలని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో అన్ని నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో ఓటర్ల జాబితాలను అందుబాటులో ఉంచామని, నామినేషన్ పత్రాల పరిశీలన కోసం అవసరమైన సిబ్బందిని నియమించామని తెలిపారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించబడతాయని, ఎవరూ కూడా ఎలాంటి అపోహలు లేదా సందేహాలకు గురికావద్దని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజశ్యామల యాగం లో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ





సంగారెడ్డి జనవరి 28 (తెలంగాణ పత్రిక) న్యూస్

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి లోని పోతిరెడ్డి పల్లి చౌరస్తా సమీపం లో దత్తగిరి ఆశ్రమం అద్వర్యం లో లోక కల్యాణార్థం నిర్వహించిన శ్రీ రాజ శ్యామల యాగం లో పాల్గొన్నారు . ఈ సందర్బంగా దత్తగిరి ఆశ్రమం పీఠాధిపతి అవధూతగిరి మహారాజ్ గారి నేతృత్వం లో పండితులు , వేద పాఠశాల విద్యార్థులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద పండితులు తమ మంత్రోచ్చారణ తో రాజశ్యామల యాగం ను మంత్రి దామోదర్ రాజనర్సింహ గారిచే నిర్వహించారు .అనంతరం పూర్ణహుతి కార్యక్రమం లో పాల్గోని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు ఆహార ప్యాకెట్లు అందజేసిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ

నర్సంపేట జనవరి 28 తెలంగాణ పత్రిక



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో యందు మేడారం మహా జాతర కొరకు ప్రత్యేక బస్సుల యందు డ్యూటీ చేయుచున్న ఉద్యోగులకు నర్సంపేట వడ్డే జీవన మెమోరియల్ ట్రస్ట్ వారి సౌజన్యం తో (మహాలక్ష్మి ఆటో మొబైల్స్)మధ్యాహ్నం ఆహార ప్యాకెట్లు, మజ్జిగ అందజేసిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ .

## నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

-సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ రెడ్డి

కామారెడ్డి ,జనవరి 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ల ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏయే ధ్రువీకరణ పత్రాలు జత చేయాలో స్పష్టంగా తెలియజేయాలని, ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే వెంటనే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల వివరాలను పరిశీలించారు. మొదటి నామినేషన్ కేంద్రం రెవెన్యూ సెక్షన్?లో ఏర్పాటు చేయగా, అక్కడ 1 నుండి 15 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. రెండవ నామినేషన్ కేంద్రం కౌన్సిల్ మీటింగ్ హాల్లో ఏర్పాటు చేయగా, అక్కడ 16 నుండి 45 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మూడవ నామినేషన్ కేంద్రాన్ని అకౌంట్స్ సెక్షన్లో ఏర్పాటు చేసి, అక్కడ 46 నుండి 49 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అలాగే అన్ని నామినేషన్ కేంద్రాలలో సీసీ కెమెరాలు, డిజిటల్ వాచ్లు ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ బందోబస్తును పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు పరిశీలకులు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థులు చెల్లించవలసిన డిపాజిట్ మున్సిపల్ వార్డు సభ్యుడు ఎస్సీ, ఎస్టీ ,బిసిఅభ్యర్థులు 1,250, ఇతరులు 2,500.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎంశ్రీ పాఠశాలల్లో విద్యార్థులకు సకల సౌకర్యాలు - కార్పొరేట్‌కు దీటుగా సదుపాయాలు

సదాశివనగర్, జనవరి28(తెలంగాణ పత్రిక):



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన బోధన,అభ్యసనతో పాటు వారి సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని సదాశివనగర్ మండల విద్యాధికారి యోసేఫ్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మూడోదశ పీఎం శ్రీ పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం ముగిసింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వ సహకారంతో పీఎంశ్రీ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తోందని అన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో పీఎంశ్రీ బడుల్లో మౌలిక సదుపాయాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు.ఇప్పటికే పాఠశాలల్లో సమగ్ర శిక్షా అభియాన్? ఆధ్వర్యంలో పనులు సాగుతున్నాయి.ఈ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా నిర్వహణ నిధులను కేటాయిస్తున్నారు.పిల్లలకు ప్రాక్టికల్? నాలెడ్జ్? కోసం బడుల్లో ప్రయోగశాలలను కూడా ఏర్పాటు చేశారని కొనియాడారు విద్యార్థులకు దసరా,సంక్రాంతి సెలవుల్లో సమీపంలోని పరిశ్రమలు,సంస్థల గురించి అవగాహన వచ్చేందుకు ఇంటర్న్?షిప్? సైతం కల్పిస్తున్నారు.పీఎంశ్రీ పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ఆటిజం కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.బడుల్లో తరగతి గదులు అందుబాటులో ఉండే వాటిని ఆటిజం కేంద్రాలుగా మారుస్తు,డిజిటల్? అభ్యసన పరికరాలు,సెన్సరీ కిట్లు,ఇతర ప్రత్యేక సామగ్రి సైతం అందిస్తున్నారు.వ్యక్తిగత అభ్యాస విధానంను అమలు చేస్తున్నారు.

## మానేరు వాగులో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని కాపాడిన డిస్ట్రిక్ట్ గార్డ్ కానిస్టేబుల్స్ గంగరాజు, అనిల్

తెలంగాణ పత్రిక సిరిసిల్ల టౌన్



సిరిసిల్ల మానేరు వాగులో దూకి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించిన వ్యక్తిని డిస్ట్రిక్ట్ గార్డ్ కానిస్టేబుల్స్ గంగరాజు, అనిల్ ధైర్యసాహసాలతో కాపాడారు. తంగలపల్లి గ్రామానికి చెందిన సుర నవీన్ (వయస్సు: 27) అనే వ్యక్తి ఈరోజు సాయంత్రం తంగలపల్లి బ్రిడ్జి వద్ద మానేరు వాగులోకి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించాడు.ఆ సమయంలో విధి నిర్వహణలో భాగంగా అటువైపు వెళ్తున్న డిస్ట్రిక్ట్ గార్డ్ కానిస్టేబుల్స్ గంగరాజు, అనిల్ వెంటనే స్పందించి వాగులోకి దూకి ఆ వ్యక్తిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్రచారి ఆ వ్యక్తితో మాట్లాడి కౌన్సెలింగ్ ఇచ్చి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించి ప్రాణాపాయం లెక్కచేయకుండా వ్యక్తిని రక్షించిన డిస్ట్రిక్ట్ గార్డ్ కానిస్టేబుల్స్ గంగరాజు, అనిల్?లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని పరామర్శించిన మాజీ సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింహారెడ్డి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 28

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ రహీంను కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ రాజనర్సింహారెడ్డి బుధవారం పరామర్శించారు ఇటీవల అబ్దుల్ రహీం మాతృమూర్తి స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొని బుధవారం రోజున ఇంటికి వెళ్లి వారి తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవదేవుని ప్రార్థిస్తూ కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ రాజనర్సింహారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగ రాజారాంరెడ్డి లు పరామర్శించి ఓదార్చారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆధ్వర్యంలో 25వ వార్డు నుండి కాంగ్రెస్ లోకి చేరికలు





నర్సంపేట జనవరి 28 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణంలోని అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి పెండెం లక్ష్మిరామానంద్ అధ్యక్షతన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ సంతోష్, నల్గొండ వంశీ, చీకటి శివమణి, ముద్రబోయిన రాజు, పుట్ట జగదీష్, పుట్ట రామస్వామి, జాటోతు వీరన్న, మురారి వినయ్, స్వామి శెట్టి రాజశేఖర్, చీకటి విజయ్, శ్రీనివాస్ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరినారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, కాట రఘు, మెరుగు కిరణ్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 12న దేశవ్యాప్త సమ్మె కామారెడ్డి డిఎస్ఓ నోటీస్

కామారెడ్డి, జనవరి 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా సివిల్ సప్లై అధికారి. కె. శ్రీకాంత్ కి ఫిబ్రవరి 12వ తేదీన 2026 రోజు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సివిల్ సప్లై అధికారి తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి బాలరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12. దేశవ్యాప్తంగాఏఐటీయూసీ అనుబంధ సంఘాలు ఇతర కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కార్మిక చట్టాలను అమలు చేయాలని కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పని భద్రత కల్పించాలని 55 సంవత్సరాల నుండి ప్రతీ కార్మికునికి పింఛన్ సౌకర్యం కల్పించాలని కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా తయారుచేసిన కేంద్ర ప్రభుత్వానికి అన్ని రంగాలను ప్రైవేటీపరం చేస్తున్న బ్యాంకింగ్ ఎల్ఐసి రైల్వే రవాణా సింగరేణి అనేక రంగాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడానికి సిద్ధంగా ఉన్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికుల పనిగంటలు పెంచడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని వారన్నారు అదేవిధంగా కామారెడ్డి జిల్లా సివిల్ సప్లై జిల్ల పాలన అధికారి గారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో



ఏఐటీయూసీ. జిల్లా కార్యదర్శి. పి బాలరాజ్. ఏఐటీయూసీ. జిల్లా గౌరవ అధ్యక్షులు. ఎల్. దశరథ్ . సివిల్ సప్లైస్ హమాలి యూనియన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. కె. బాజీ జిల్లా కోశాధికారి. యు. మైపాల్. కె. సాయిలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇల్లంతకుంటలో ముదిరాజ్ ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం

ఇల్లంతకుంట, జనవరి 28 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల ముదిరాజ్ ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చొక్కల రాము ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు చొప్పరి రామచంద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి సరుగు నరేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా చొక్కల రాము ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజుల ఐక్యతే బలమని అన్నారు. ఇల్లంతకుంట మండలంలో ఐక్యతకు నిదర్శనంగా ఏడు గ్రామాల్లో ముదిరాజ్ సర్పంచులు ఎన్నిక కావడం శుభ పరిణామమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే ఐక్యత కొనసాగించి ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ పదవులను సాధించాలని పిలుపునిచ్చారు. ముదిరాజ్ కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, విద్యతో పాటు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులం ఆశించే స్థాయిలో కాకుండా శాసించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసిన మండల అధ్యక్షులు ఏలవేణి రమేష్‌తో పాటు కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు కంకటి ప్రభాకర్, కనుకయ్య, బీసీ మహా అధ్యక్షులు బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి



కొమ్ముల నర్సింహం, పల్లే రాజశేఖర్, పర్శరములు, నాగరాజు ఎర్రచందన్, కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అలాగే సర్పంచులు పండగ సునీత, గౌరవేని శ్రీ వాణి, కుడుములు రేణుక, చింతమడక కళ్యాణ్, చొప్పరి భూమయ్య, గొడుగు విట్టల్, గుడెల్లి స్వప్నతో పాటు ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ముదిరాజ్ కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు

# విద్యానికేతన్ పాఠశాలలో వీడ్కోలు సమావేశం వేడుకలు

నర్సంపేట/దుగ్గొండి/ జనవరి 28 తెలంగాణ పత్రిక

దుగ్గొండి శ్రీ ఆదర్శవాణి పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి డైరెక్టర్ బిక్షపతి దుగ్గొండి ఎస్సై రణధీర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు విద్యార్థిని ఎస్సై రణధీర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం అంటే బాల్యాన్ని విడిపోతున్నట్లు జీవితంలో ముఖ్య సన్నివేశాలు సంతోషాలు అన్నీ కూడా టెన్త్ క్లాస్ వరకే ఉంటాయని ఆ తర్వాత భాగం జీవితంలో ముందుకు వెళ్లడానికి పరిగెత్తవలసి ఉంటుందని తెలియజేశారు అలాగే విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు స్పోర్ట్స్ వైపు వెళ్లాలని ఎన్డీఏలో సీట్లు సాధించాలని ఎన్డీఏలో సీట్లు సాధించినట్లయితే దేశ రక్షణ కోసం పోలీస్ ఆర్మీ విభాగంలో పని చేయవచ్చునని తెలియజేశారు విద్యార్థిని విద్యార్థులు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని దేశం కోసం ఆర్మీలో చేరాలని తెలియజేశారు. అలాగే చైర్మన్ రవి గారు మాట్లాడుతూ బాల్యం అమూల్యమైనదని బాల్య దశను తిరిగి చెందలేనిదని పాఠశాల నుండి వెళుతున్న టెన్త్ క్లాస్ విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశాడు అలాగే విద్యార్థిని విద్యార్థులు గొప్ప సంకల్పాన్ని కలిగి ఉండాలని తితీగ పక్షిని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు పక్షి సముద్రంతో కొట్లాడిన తీరును



విద్యార్థులకు వివరించారు సముద్ర తీరాన ఎన్నిసార్లు గుడ్లు పెట్టిన సముద్రుడు తనలో కలుపుకున్న విధానాన్ని విద్యార్థులకు వివరించాడు ఒకసారి గుడ్లు పెట్టిన సముద్రుడు మింగాడు రెండవసారి సముద్రుడు మింగాడు మూడవసారి సముద్రుడు మింగాడు తర్వాత తితిబ పక్షికి చాలా కోపం వచ్చింది సముద్రంపై సవాల్ విసిరాడు నాకన్నా నువ్వు ఇందులో గొప్ప నేను పైకి ఎగర గలను ఈ సముద్రాన్ని పూడుస్తా చూడు అని ఒక సంకల్పంగా ముందుకు వెళ్లాడు సముద్ర తీరాన ఉన్న ఇసుకలో దొర్లుతూ కొంత ఇసుకను తీసుకొచ్చి సముద్రంలో పోయే సాగింది దాన్ని చూసిన మిగతా పక్షులు ఇక్కడ ఏం జరిగింది అని అడిగాయి దానికి తిథిబ పక్షి తనకు జరిగిన విషయం గురించి చెప్పింది దానికి అన్ని పక్షులు కలిసి తమ గురువు గరుత్మంతుని దగ్గరికి వెళ్లాయి వెళ్లి జరిగిన విషయాన్ని చెప్పగా గరత్మంతుడు మిగతా పక్షులు అన్నీ కలిసి చిన్న చిన్న రాళ్ళను పెద్దపెద్ద బండలను తీసుకొచ్చి సముద్రంలో



వేయసాగాయి పక్షులతాటికి సముద్రుడు సైతం విలపించి ఆ విష్ణుమూర్తిని వేడుకోని పక్షి రాజుకు పక్షులకు క్షమాపణ చెప్పిన విధానాన్ని విద్యార్థులకు కళ్ళకు కట్టినట్లుగా వివరించాడు అలాగే విద్యార్థులు గొప్ప సంకల్పంతో ముందుకు వెళ్లాలని తెలియజేశాడు. అలాగే డైరెక్టర్ బిక్షపతి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని నిత్యం తమ తల్లిదండ్రులు తమ కోసమే కష్టపడుతున్నారని వారి ఆశయాలను కలలను నెరవేర్చాలని వారి మాట వినాలని పేర్కొన్నారు తల్లి తండ్రిని గౌరవించని వాడు ఈ లోకంలో రాణించలేడని క్రమశిక్షణతో తల్లిదండ్రుల మాటలని ఉపాధ్యాయుల బోధనలను వినాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగన రవి డైరెక్టర్ కవిత బిక్షపతి దుగ్గొండి ఎస్సై రణధీర్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరాలి ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక జనవరి 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మున్సిపాలిటీ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలతో నేరుగా మమేకమవుతున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాహిత పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన గత రెండు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచే అభ్యర్థులకు అండగా నిలవాలని ఓటర్లను అభ్యర్థిస్తు ప్రచారం నిర్వహిస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ఏర్పడిన విశ్వాసం కారణంగా విపక్ష పార్టీలకు చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్



పార్టీ విధానాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంలో పార్టీలో చేరిన వారిని సాదరంగా ఆహ్వానిస్తూ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో ప్రత్యేక సమావేశం



నిర్వహించి రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపు సాధించేందుకు అవలంబించాల్సిన విధి విధానాలపై విస్తృతంగా చర్చించారు గత అనుభవాలను విశ్లేషిస్తూ లోటుపాట్లను సరిదిద్దుకునే దిశగా కార్యాచరణ రూపొందించి ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

# గ్రామీణ మహిళల ఆరోగ్య రక్షణే లక్ష్యం: సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన

– ఆరోగ్య మహిళ పీహెచ్సీలు, మొబైల్ క్యాంపులతో మహిళలకు వైద్య సేవలు… జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య .

సంగారెడ్డి జనవరి 28 (తెలంగాణ పత్రిక) న్యూస్…

గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు వచ్చే రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించి ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసిందని సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సంగారెడ్డి లోని ఎస్ ఎస్ గార్డెన్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్తో పాటు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ… మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు, వైద్య సలహాలు అందిస్తామని తెలిపారు. క్యాన్సర్‌పై ఉన్న భయాలు, అపోహలను తొలగించి మహిళల్లో ధైర్యం నింపడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామీణ మహిళలు తమ ఆరోగ్యాన్ని పక్కన పెట్టి కుటుంబం కోసం ఎక్కువగా శ్రద్ధ చూపుతారని, దీనివల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. మహిళలకు ప్రధానంగా వచ్చే క్యాన్సర్లు రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ అని, వీటిని తొలి దశలోనే గుర్తిస్తే పూర్తిగా అరికట్టే అవకాశం ఉందన్నారు.




ఇందిరా మహిళా శక్తి, మహిళలకు ముందుగా అవగాహన కల్పించి వారి ద్వారా మహిళలందరికీ విస్తృత అవగాహన కల్పించడంతో క్యాన్సర్ ను అరికట్టవచ్చని అన్నారు. మహిళలు తప్పనిసరిగా తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో ఎత్తు, బరువు తక్కువ పిల్లలను గుర్తించి పౌష్టికాహారం అందించాలని అన్నారు. ఎన్ ఆర్ .ఇ జి ఎస్ కార్యక్రమం ద్వారా న్యూట్రిషన్ గార్డెన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆరోగ్య మహిళ పీహెచ్సీలుగా గుర్తించామని తెలిపారు. అక్కడ మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లాలో మహిళా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో మొబైల్ మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏసీ బస్సులతో కూడిన ఈ మొబైల్ క్యాంపుల్లో ఆధునిక వైద్య పరికరాలు, వైద్యులు, సిబ్బంది అందుబాటులో



ఉంటారని తెలిపారు. మేజర్ జీపీలలో, మండల కేంద్రాలలో ఈ మొబైల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని చుట్టుపక్కల ప్రాంతాల మహిళలు మొబైల్ క్యాంపులను వినియోగించుకోవాలని సూచించారు. మహిళలు సంకోచం విడిచిపెట్టి రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించు కోవాలని కోరారు. జిల్లాలో ప్రతి గ్రామానికి ఈ అవగాహన కార్యక్రమం చేరేలా చర్యలు తీసుకోవాలని మహిళాసంఘాలకు సూచించారు. అవసరమైన మహిళలకు మెరుగైన వైద్య చికిత్స అందేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రాన్యూల్స్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా చిగురుపాటి , ఏఐజి హాస్పిటల్ అంకాలాజిస్ట్ ఆంకోప్లాస్టిక్ సర్జన్ మరియు యూసీ బ్రెస్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ ప్రజ్ఞ చిగురుపాటి నర్రా, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు , ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళా సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లోని చారిత్రక ఆలయాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- వరంగల్ కోటలో నూతన పురావస్తు మ్యూజియం అభివృద్ధి పై సమీక్ష

వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 28 తెలంగాణ పత్రిక

వరంగల్ లోని చారిత్రక దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.వరంగల్ కోటలో నూతనంగా ఏర్పాటు చేయనున్న పురావస్తు మ్యూజియం అభివృద్ధి పనులపై బుధవారం హనుమకొండలోని కుడా కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు, ఇతర అధికారులతో కలిసి మ్యూజియం అభివృద్ధి, వారసత్వ సంపద పరిరక్షణకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు.ఈ సమావేశంలో కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) వైస్ చైర్పర్సన్ చాహత్ బాజ్‌పాయ్, సీపీవో అజిత్ రెడ్డి, పురావస్తు శాఖ అధికారులు, టార్చ్ (టీమ్ ఆఫ్ రీసెర్చ్ ఆన్ కల్చర్ అండ్ హెరిటేజ్) కార్యదర్శి అరవింద్ ఆర్య, తదితరులు పాల్గొని, వరంగల్‌ను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే దిశగా చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వరంగల్ పురావస్తు మ్యూజియంను వరంగల్ కోటలో నూతనంగా నిర్మించిన భవనానికి తరలించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. వరంగల్ కోటతో పాటు పరిసర వారసత్వ ప్రాంతాల్లో చేపట్టవలసిన మరమ్మత్తులు, అభివృద్ధి పనుల అంచనాల కోసం కుడా ఇంజనీరింగ్ విభాగం, హెరిటేజ్ శాఖలు సంయుక్తంగా త్వరలోనే స్థల పరిశీలన చేపట్టనున్నట్లు తెలిపారు. వరంగల్ కోటలోని మ్యూజియం అభివృద్ధి లో భాగంగా కాంపౌండ్ వాల్ నిర్మాణం, ల్యాండ్‌స్కేపింగ్,



విద్యుత్ సదుపాయాల కల్పన వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే మొగిలిచర్లలోని ఏకవీర దేవాలయ పునరుద్ధరణ, శాయంపేటలోని పాంచాలరాయ ఆలయ అభివృద్ధి, వరంగల్ కోటలోని శంభుని గుడి పునరుద్ధరణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. వరంగల్ నగరానికి ఉన్న చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, వారసత్వ పరిరక్షణతో పాటు పర్యాటకాభివృద్ధికి దోహదపడే విధంగా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్డీవో సుమ, యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ ఇంచార్జ్ టూరిజం ఆఫీసర్ అనిల్ కుమార్, తహసిల్దార్ శ్రీకాంత్, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ పట్టణంలో కస్తూర్బా గాంధీ విద్యాలయం సందర్శించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక బోధన్ మండలం జనవరి. 28.

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయమును సందర్శించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కేజీబీవీలో మౌలిక వసతులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. బోధన్ మండలానికి అతి దగ్గరలో ఉన్న అమ్ దాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల హాస్టల్ సదుపాయాలపై విస్తృతంగా తనిఖీ ఈ కార్యక్రమానికి బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహా జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్ బోధన్ ఎంఈఓ నాగయ్య. హాస్టల్లో విద్యార్థులకు విద్యా నివాస అవసరాల భవనాల పరిస్థితి స్థితిగతులను విద్యుత్ సరఫరా తాగునీటి సౌకర్యం మరుగుదొడ్లు వంటశాల హాస్టల్ తరగతి గదులను పరిశీలించి చిన్నపాటి మరమ్మత్తులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తక్షణమే ఆ యొక్క పనులను చేయించాలని ఆమె అన్నారు. విద్యాలయం సజావుగా సాగేలా పరిశుభ్రత పరిశుద్ధం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రిన్సిపల్ కు సూచించారు. తరగతి గదులు తిరుగుతూ తరగతి గదిలో నిలబడి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు పలు అంశాలపై అడిగి



ఒక పాఠ్య పుస్తకాన్ని తీసుకొని అందులోని అంశాలను అడిగి తెలుసుకున్నారు.. ఈ ఆకస్మిక తనిఖీలో బోధన సబ్ కలెక్టర్ వికాస్ మహా బోధన్ ఎం యు నాగయ్య మరియు కస్తూర్బా గాంధీ మునిసిపల్ సిబ్బంది. అందరు పాల్గొన్నారు.

# బీసీలను ఏకతాటి పైకి తెచ్చిన తీన్మార్ మల్లన్న లింగాల గంగాధర్

కామారెడ్డి, జనవరి 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్థాపన ద్వారా రాష్ట్రంలోని బీసీలకు తీన్మార్ మల్లన్న ఏకం చేశాడని టీఆర్పీ ఎన్నికల ఇన్చార్జి లింగాల గంగాధర్ అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో బీసీలకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత మల్లన్న గ్రహించి పార్టీని స్థాపించారని తెలిపారు. బీసీల ఓట్లు బీసీలే వేసుకోవాలని, అందుకే జిల్లాలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో రాజ్యాధికార పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున పోటీ చేస్తున్న బీసీ నాయకులనే ఎన్నుకోవాలని సూచించారు.




# బి బి పేటలో ఘనంగా జరిగిన కన్యకాపరమేశ్వరి అమ్మవారి వార్షికోత్సవం



కామారెడ్డి ,జనవరి 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబిబిపేట మండల కేంద్రంలోని శ్రీ నగరేశ్వర దేవాలయంలో ప్రతిష్టించబడిన శ్రీమాతా కన్యకా పరమేశ్వరి అమ్మవారిప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం నుండి కలుశాలతో మార్కండేయ మందిరం నుండి అమ్మవారి మందిరం వరకు సతి సమేతంగాఊరేగింపు నిర్వహించారు తదనంతరం పుణ్యాహవచనం, గణపతి పూజ, హోమం, పూర్ణాహుతి తదు పరి తీర్థప్రసాదాలు మరియు దాదాపు 2000మందికి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించినాము ఇట్టి కార్యక్రమ మునకు కన్యకా పరమేశ్వరి అమ్మవారి అనుగ్రహంతో శ్రీ మసన్ పల్లి చంద్రకళ పెరమాశీడ్లు తన విశాల హృదయంతో శ్రీ నగేశ్వర దేవాలయంలో కళ ధ్వజస్తంభమునకు ఇత్తడి తొడుగు నిర్మాణమునకు గాను 2 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి క్లబ్ సభ్యులందరూ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# వైరా ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్. సారంగపాణి



తెలంగాణ పత్రిక జనవరి 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

వైరా ఏసీపీగా ఎస్. సారంగపాణి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రాష్ట్రంలో పలువురు డీఎస్పీల బదిలీల్లో భాగంగా వైరా ఏసీపీగా ఎస్. సారంగపాణిని నియమిస్తూ ఇటీవల డీజీపీ శివధర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఈరోజు రిపోర్ట్ చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీసీలను మోసం చేసిన రాజకీయ పార్టీలు

– బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్.

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 28:(తెలంగాణ పత్రిక):–



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాత్రమే కాకుండా దేశంలో కూడా బీసీ వాదం బలపడుతుంది అని గ్రహించిన అగ్రవర్ణ పార్టీలు మోసపూరిత హామీలు వీగిపోయే చట్టాలతో బీసీలను మభ్యపెట్టి రిజర్వేషన్లు కల్పించకుండా ఉద్యోగాల్లో రాజకీయాల్లో అవకాశాలు తగ్గించి నేడు మున్సిపల్ ఎన్నికలు సైతం నిర్వహిస్తున్నారని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మోసపూరిత రాజకీయ అవసరాల కోసం బీసీలను వాడుకొని బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నట్లు మభ్యపెట్టి నిజంగా కొట్లాడే వారిని ఉద్యమాన్ని నీరుగార్చి విదంగా బీసీ వాదం బలహీన పరచడానికి చేసిన కుట్ర అని ఎద్దేవా చేశారు. బహుజనులరారా ఇప్పటికైనా ఈ మోసాన్ని గ్రహించి మున్సిపాలిటీ ఎన్నికలో బీసీల ఓట్లు పార్టీలకు అతీతంగా బీసీలకే వేసి గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు.

# తొర్రూరులో జోరందుకున్న ఇంటింటి ప్రచారం

పాలకుర్తి/ తొర్రూరు (తెలంగాణ పత్రిక)



పాలకుర్తి నియోజకవర్గం పరిధిలోని తొర్రూరు పట్టణంలో మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం జోరుగా ప్రారంభమైంది. నామినేషన్ల ప్రక్రియ మొదలైన తొలి రోజే అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి స్వయంగా పాల్గొని ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. తొర్రూరు పట్టణంలోని 6వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన గ్యారంటీ పథకాలు, అలాగే పట్టణంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ప్రజలకు వివరించారు.

## అతికం రాజశేఖర్ గౌడ్‌ను సత్కరించిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 28, తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన అతికం రాజశేఖర్ గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డా.వి.నరేందర్ రెడ్డి శాలువాతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు సభ్యుల సంక్షేమం కోసం చేపట్టే కార్యక్రమాలకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఆడెపు దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గీసుకొండ కాకతీయ టెక్స్టైల్ పార్క్

- రాజీవ్ గాంధీ స్టాచ్ పబ్లిక్ పార్క్ ఏర్పాటు
- వరంగల్ కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డి



పరకాల/గీసుకొండ/ జనవరి 28 తెలంగాణ పత్రిక

కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో రాజీవ్ గాంధీ స్టాచ్ పబ్లిక్ పార్క్ ఏర్పాటు గురించి స్థలం పరిశీల ఏర్పాటు గురించి సందర్శించిన కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాంపేట సర్పంచ్ గాలి యకయ్య పరకాల నియోజకవర్గం అధికార ప్రతినిధి చాడ కొమరారెడ్డి రెడ్డి గీసుకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మల శ్రీనివాస్ కూసం రమేష్ ఆకుల రుద్ర ప్రసాద్ కాయత బిక్షపతి దాడి శివ జాలరమేష్ శ్రీనువాస్ రెడ్డి అనిల్ శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపాలిటీనీ సందర్శించిన జిల్లా కలెక్టర్

- నామినేషన్ ప్రక్రియను సందర్శించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




హుజురాబాద్ జనవరి 28 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను బుధవారం రోజు జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సౌకర్యాలను, భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ సజావుగా సాగేలా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రక్రియ మొత్తం పారదర్శకంగా జరగాలని సూచించారు.

## సంగారెడ్డి మున్సిపల్ నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

సంగారెడ్డి జనవరి 28 (తెలంగాణ పత్రిక) న్యూస్...



సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలోని నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రావిణ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నామినేషన్ల స్వీకరణ కోసం చేసిన ఏర్పాట్లను ఆమె అధికారులను అడిగి తెలుసు కున్నారు. 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరణ ఉంటుందని తెలియజేశారు. అధికారులకు సూచించారు ఈ తనిఖీ ద్వారా ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# రఘునాధపాలెం పోలీస్ స్టేషన్ ఖమ్మం

తెలంగాణ పత్రిక జనవరి 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



ఉదయం 10:30 సమయంలో టౌన్ ఏసీపీ.రమణమూర్తి ఆదేశాల మేరకు రఘునాధపాలెం ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్ ఆద్వర్యంలో ఎస్సై నరేష్ తన సిబ్బందితో రఘునాధపాలెం పోలీస్ స్టేషన్ ఎదురుగా జింకల తండా ఎక్స్ రోడ్డు లో వాహనాలు తనిఖీలో అనుమానాస్పదంగా కనిపించిన ా్రా 28 దీజు 6372 నెంబర్ గల వ్యాగనార్ బ్లూ రంగు కారును తనిఖీ చేస్తుండగా కార్ డ్రైవర్ తో పాటుగా మరొక వ్యక్తి ఇద్దరు తప్పించుకొని పారిపోవటానికి ప్రయత్నించగా పోలీసులు వారిని వెంబడించి పట్టుకొని అట్టి వ్యక్తులను విచారించగా వారు గత కొంతకాలం నుండి ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో వాహనాలకు అనగా ట్రాక్టర్లు,జీజదీ లు, బస్సులకు ఉన్న బ్యాటరీలను దొంగిలించి రఘునాధపాలెం పల్లె ప్రకృతి వనం చెట్లు పొదలలో దాచి ఉంచి అట్టి బ్యాటరీలను, గ్యాస్ బండను, ఐరన్ రాడ్స్ ను తీసుకొని వెళ్లి ఖమ్మంలో అమ్ముకుందామని వెళుతున్నామని తెలిపారు. నిందుతుల వివరాలు 1)మొదటి వ్యక్తి తన పేరు ాఖ. అక్బర్ (45సం) వృత్తి కార్ డ్రైవర్ నివాసం ఖమ్మం. సొంత గ్రామం రామచంద్రపురం గ్రామం పెనుబల్లి మండలం ఖమ్మం జిల్లా 2). రెండో వ్యక్తి పేరు షేక్ సైదులు (31 సం) వృత్తి కార్ డ్రైవరు నివాసం బల్లేపల్లి, ఖమ్మం అర్బన్ మండలం వివిధ పోలీస్ స్టేషన్లో చేసిన దొంగతనాల వివరాలు:- 1). రఘునాధపాలెం మండలం గడ్డి కుంట గ్రామంలో ఆపి ఉన్న బస్సు నుంచి ఒక బ్యాటరీని దొంగిలించారు. 2). ఖమ్మం జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న జనరేటర్ నుండి ఒక బ్యాటరీని దొంగిలించారు 3).కూసుమంచి మండలం జిళ్ళాచెరువు దగ్గర హైవే ప్రక్కగా ఉన్న వ్యవసాయ భూమిలో ఉన్న రేకుల షెడ్ లో నుంచి ఒక బ్యాటరీ ఒక తైవాన్ పంపు దొంగిలించారు 4). రఘునాధపాలెం మండలం యాపిల్ సెంటర్లో ఉన్న ఫ్లై యాష్ బ్రిక్స్ ఫ్యాక్టరీల్లో ఉన్న మూడు ట్రాక్టర్ల నుంచి మూడు బ్యాటరీలను 5).అదేవిధంగా ఎ.వెంకటాయపాలెం గ్రామంలో పంచాయతీ ఆఫీసులో ఉన్న ట్రాక్టర్ నుండి ఒకటి బ్యాటరీని 6).ఎ. వెంకటాయపాలెం గ్రామంలో మరొక ట్రాక్టర్ నుండి ఇంకో బ్యాటరీని 7).కామేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గోవిందరాల గ్రామంలో స్కూల్లో నుండి ఇన్వర్టర్ బ్యాటరీలు 6 ఒక గ్యాస్ బండ 8).డ్రాగన్ ఫ్రూట్ పొలములో ఇనుప రాడ్లను దొంగిలించారు. 9).అదే విధంగా ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలాపేట గ్రామం ఊరు బయట ఉన్న జీఎణ వెంచర్లో మూడు టిప్పర్ల నుండి 6 బ్యాటరీలను దొంగిలించినట్లుగా వారు చేసిన నేరాలని అంగీకరించారు. ఇట్టి నేరస్తులు ఇద్దరు వర్ధ నుండి సుమారు రెండు లక్షల పదహారు వేల రూపాయలు విలువ కలిగిన బ్యాటరీలు గ్యాస్ బండ ఇనుప వస్తువులు నిందుతులు నేరం చేయడానికి ఉపయోగించిన వ్యాగనార్ కార్ స్వాధీనపరచుకోని నిందుతులను కోర్ట్ నందు హాజరు పరచనైనది.ఇన్స్పెక్టర్ రఘునాధపాలెం

# ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర జరగాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక 28 జనవరి




పవిత్ర ఏడుపాయల వరదుర్గా మాత జాతర ఎల్లలు దాటేలా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. పవిత్ర ఏడుపాయల వనదుర్గా మాత జాతరను ఘనంగా నిర్వహించాలని, జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, పార్కింగ్, విద్యుత్ ,తాగునీరు బార్కెట్స్ లను ఏర్పాటు చేయాలన్నారు. జాతర పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, మరుగుదొడ్లు, చిత్త సేకరణ, బ్లీచింగ్ పౌడర్ , దోమల నివారణకు ఫాగు లాంటివి ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. వివిధ సైన్ బోర్డులు, అంబులెన్స్, మందులు, అంటూ వ్యాధులు రాకుండా చర్యలు, కోవిడ్ 19 కు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.రవాణా, బస్సులు, వాహనాలు, గజ ఈతగాళ్లు, అన్ని చోట్ల సీసీ కెమెరాలు, పోలీస్ కంట్రోల్ రూమ్, వివిధ స్టాల్స్, పకడ్బందీగా దర్శనానికి క్యూలైన్ ఏర్పాటు, అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక యంత్రాలు, స్వయం సహాయక మహిళల ఉత్పత్తుల కోసం ప్రత్యేక స్టాల్స్ లను ఏర్పాటు చేసి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. జాతరలో ఏ వస్తువులైన ఎక్కువ ధరలకు అమ్మకుండా చర్యలు తీసుకోవాలని, జాతరలో అమ్మే తినుబండారాలలో ఎలాంటి రంగులు కలపకుండా చూడాలని, జాతరలో 18 సంవత్సరాల వయస్సు నిండని వారికి ఎలాంటి మత్తు పదార్థాలు విక్రయించరాదన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జాతరను ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఏడుపాయలకు వెళ్లి శనివారం వరకు జాతరకు సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారుచేసి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 28 జనవరి




ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయా లని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం రంజాన్ మాసం ఏర్పాట్ల పై జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అదనపు ఎస్ పి మహేందర్, నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, సంబంధిత అధికారులతో, సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రార్థన మందిరాల వద్ద శాంతి భద్రతల పరిరక్షణ చేయాలని, ట్రాఫిక్ నియంత్రించి, కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు, మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్ల కోసం అధికారులకు సూచనలు జారీ చేశామని అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా మసీదుల వద్ద ఎక్కడైనా డ్రైయినేజి, అప్రోచ్ రోడ్డు గుంతల మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని అన్నారు. మసీదుల వద్ద హైమాస్ లైట్, వీధిదీపాల పని తీరు పర్యవేక్షించాలని, మసీదుల వద్ద పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ప్రతి మసీదు వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరంతరాయ విద్యు త్ సరఫరా ఉండాలని, మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామని అన్నారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మస్జిద్ దగ్గర త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని ముఖ్యంగా ఈద్గాలు, కబ్రస్తాన్ లలో పిచ్చి మొక్కలు తొలగించాలని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీలలో ఉన్న మస్జిద్ జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుద్ధ్య పనులు జరిగేలా పంచాయతీ. అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మస్జిద్ పరిసరాలలో సిసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం ప్రతి మసీదు వద్ద చేయా ల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా పని చేయాలి..

- ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..

తెలంగాణ పత్రిక జనవరి 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ అధ్యక్షతన 5 మున్సిపాలిటీల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు..ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయాలనే లక్ష్యంతోనే సమావేశాన్ని నిర్వహించామని తెలిపారు.ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో విచ్చేసిన నాయకులు,కార్యకర్తలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు..రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్నారని,ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను మాత్రమే కాకుండా,హామీ ఇవ్వని అనేక సంక్షేమ పథకాలను కూడా బ్రహ్మాండంగా అమలు చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ముఖ్యంగా పేదల కోసం సన్నబియ్యం పంపిణీ, మహిళలందరికీ ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం,ఆరోగ్యశ్రీ పథకం కింద పేదవాడికి రూ.10 లక్షల వరకు ఆరోగ్య బీమా,అర్హులైన వారికి రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని తెలిపారు. అదేవిధంగా పేదవాడు ఆత్మగౌరవంతో జీవించేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో సొంతింటి కలను నిజం చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు..రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయడం ద్వారా రైతు కుటుంబాల్లో ఆనందం నింపిందని,ఈ అన్ని సంక్షేమ కార్యక్రమాల వల్ల కాంగ్రెస్ పార్టీ నేడు ప్రజాభిమానం పొందిన పార్టీగా ఎదిగిందని స్పష్టం చేశారు.ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించారని గుర్తు చేశారు..అదే విధంగా గ్రామాల్లోనే కాకుండా పట్టణాల్లో కూడా కాంగ్రెస్ పార్టీపై ప్రజల విశ్వాసం పెరిగేలా మున్సిపల్ ఎన్నికల్లో మనమంతా కలిసికట్టుగా పనిచేసి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

# భద్రాచలంలో గంజాయి అక్రమ రవాణా బట్టబయలు

**- 50.4 కిలోల గంజాయి పట్టివేత రూ.17 వేల నగదు స్వాధీనం**

భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 28: (తెలంగాణ పత్రిక)

భద్రాచలం పట్టణ పరిధిలో గంజాయి అక్రమ రవాణాను ఎక్సైజ్ శాఖ అధికారులు బట్టబయలు చేశారు. ఒడిశా రాష్ట్రం మల్కాన్గిరి జిల్లా నుంచి కేరళ రాష్ట్రానికి కారులో అక్రమంగా తరలిస్తున్న 50.4 కిలోల గంజాయిని పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో రూ.17 వేల నగదును కూడా అధికారులు స్వాధీనం చేశారు. ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ కె. తిరుపతి ఆధ్వర్యంలో ఉప పరిశీలకుడు చి. శ్రీహరిరావు, సిబ్బంది భద్రాచలం నుంచి నెల్లిపాక వెళ్లే రహదారిపై విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో భద్రాచలం ఇసుక రీచ్ సమీపంలో అనుమానాస్పదంగా కనిపించిన ఒక కారును ఆపి తనిఖీ చేయగా అందులో భారీగా గంజాయి లభ్యమైంది.తదుపరి విచారణలో నిందితులు ఒడిశాలోని మల్కాన్గిరి ప్రాంతం నుంచి కేరళ రాష్ట్రం తిరువనంతపురానికి గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు అంగీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ కేసులో అక్షయ్ సురేష్, కుంజుమాన్ సురేంద్రన్ మినిమోల్, అనంత కృష్ణన్‌లను అదుపులోకి తీసుకున్నారు. గంజాయితో పాటు ఉపయోగించిన కారును, నిందితులను, నాలుగు మొబైల్ ఫోన్లను, రూ.17 వేల నగదును స్వాధీనం చేసి భద్రాచలం ఎక్సైజ్ కార్యాలయానికి తరలించారు. స్వాధీనం చేసుకున్న మొత్తం సామగ్రి విలువ సుమారు రూ.28 లక్షల 70 వేలుగా అధికారులు అంచనా వేశారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ ఎం.ఏ. కరీం,



కానిస్టేబుళ్లు సుధీర్, వెంకట్, హనుమంతరావు, వీరబాబు, ఉపేందర్ పాల్గొన్నారు. గంజాయి పట్టివేతలో ప్రతిభ కనబరిచిన అధికారులను తెలంగాణ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్ అభినందించారు. గంజాయికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసిన పక్షంలో ఎక్సైజ్ శాఖ టోల్ ఫ్రీ నంబరుకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సూపరింటెండెంట్ కె. తిరుపతి తెలిపారు.

# వనదేవతలకు కుటుంబ సమేతంగా పట్టు వస్త్రాల సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన జాతర చైర్మన్ పబ్బు రాజేష్

**- గద్దెకు చేరుకున్న సారక్క.....**

**- నేడు సమ్మక్క తల్లి రాక......**

నల్లబెల్లి జనవరి 28 తెలంగాణ పత్రిక

తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవం సమ్మక్క సారలమ్మ జాతర ఘట్టం బుధవారం అంగరంగ వైభవంగా అట్టహాసంగా ప్రారంభమైంది. మండలంలోని మద్ది మేడారం టేకుల మేడారం జాతర లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. బుధవారం రాత్రి సమ్మక్క కూతురు సారక్క గద్దెకు చేరుకోవడంతో ఒకసారిగా భక్తులు పోటెత్తారు. జాతర పూజారులు దురిశెట్టి నాగరాజు హరికృష్ణ లు వారి స్వగ్రామమైన గుండ్లపహాడ్ శివారు గాంధీనగర్ వారి స్వగృహం నుండి సారాలమ్మను డప్పు చప్పులు మంగళ వాయిద్యాల మధ్య కోలాహలంగా మద్ది మేడారం జాతర గడ్డకు తీసుకొని వచ్చారు.ముందుగా మద్ది మేడారం జాతరలోని మనదేవతలకు జాతర చైర్మన్ పబ్బు రాజేష్ - మీనా దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించడంతో స్థానిక తహసిల్దార్ ఉప్పు కృష్ణ ఇంచార్జ్ ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు ల చేతుల మీదుగా వనదేవతలకు వస్త్రా అలంకరణ



చేయించారు. ఊరేగింపుగా ధూప దీప నైవేద్యాలను మన దేవతలకు సమర్పించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక ఎస్సై వి గోవర్ధన్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తంగా సారలమ్మ గడ్డకు చేరుకోవడంతో అటు టేకుల మేడారం ఇటు మద్ది మేడారం భక్తుల రాకతో బుధవారం జాతర అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో నాగరాజు పల్లె సర్పంచ్ ఎరుకల లలిత రఘున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి. మాజీ సొసైటీ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్ రెడ్డి. టేకుల మేడారం జాతర చైర్మన్ కొట్టెం రాజ్ కుమార్.గోవిందాపూర్ సర్పంచ్ పాడ్య రజిత. మూడు చెక్కలపల్లి సర్పంచ్ సపావట్ కవిత దేవ్ సింగ్.



రెండవ ఎస్ ఐ లక్ష్మారెడ్డి జాతర కమిటీ డైరెక్టర్లు వివిధ శాఖల అధికారులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పరిసర గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**నేడు సమ్మక్క తల్లి రాక**

బుధవారం సారక్క మద్ది మేడారం టేకుల మేడారం జాతర లోని గద్దెకు చేరుకోవడంతో పట్టాసంగా మద్ది మేడారం టేకుల మేడారం జాతర ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో నేడు సాయంత్రం సుమారు నాలుగు గంటల ప్రాంతంలో సమ్మక్క జాతర గద్దెలకు చేరుకుంటుందని జాతర పూజారులు తెలిపారు. సమ్మక్క సారక్కలు గద్దలకు చేరుకున్న అనంతరం భక్తులు తమ మొక్కుబడులు సమర్పించుకుంటారని వారు తెలిపారు.

# గూడూరు అంగడిలో పాము కలకలం

**- ఒక చిన్నారి పాపకు తుపాకి కట్లపాము కాటు వేసిన వైనం**

పెద్ద గూడూరు/ కొత్తగూడ గంగారం- జనవరి 28. తెలంగాణ పత్రిక ప్రతినిధి:

మహబూబాబాద్ జిల్లా, స్థానిక గూడూరు మండల కేంద్రంలోని అంగడిలో, బుధవారం రోజున సాయంత్రం దాదాపు 6గంటల 45 నిమిషములకు గూడూరు అంగడిలో తుపాకి కట్ల పాము కలకలం సృష్టించిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బుధవారం రోజు అంగడిలో తుపాకి కట్లపాము ప్రత్యక్షమవడంతో, చిరు వ్యాపారులు అందరూ భయాందోళనలకు గురయ్యారు. ఈ సంఘటనలో అంగడిలో ఓ చిన్నారి పాపకు తుపాకి కట్లపాము కాటు వేసినట్లు చిరు వ్యాపారులు చెబుతున్నారు. ఆ చిన్నారి పాప పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. తదానంతరం ఆ తుపాకికట్ల పామును అంగడిలో ఉన్న కొందరు వ్యక్తులు చంపివేశారు. గూడూరు మండల కేంద్రంలో ప్రతివారం బుధవారం రోజున అంగడి జోరుగా కొనసాగుతుంది. ఈ అంగడి



వేలంపాట దారులు ప్రతి బుధవారం రోజున చిరు వ్యాపారుల నుండి సుఖాన్ని వసూలు చేసే విషయములో ఎలాంటి కనికరం లేకుండా, వారి నుండి పిండిపిప్పిచేసైనా సుంకాన్ని ప్రతి బుధవారం రోజున క్రమం తప్పకుండా చిరువ్యాపారుల నుండి వసూలు చేస్తారు. కానీ! అంగడిలో చీకటి పడితే అందరికీ ఏ ఇబ్బంది లేకుండా అలంకరించే విద్యుత్ దీపాల విషయంలో మాత్రం అసలుకే పట్టింపు లేదని, ఎన్ని మార్లు అంగడి వేలంపాడదారులకు విద్యుత్ దీపాలను అలంకరించాలని ప్రాదేయపడిన ఫలితం లేదని, చి వ్యాపారం నుండి సుంకం వసూలు చేసే విషయంలో ఉన్న శ్రద్ధ వీధిదీపాలను అలంకరించి విషయంలో మాత్రం ఎంత మాత్రం లేదని, చిరు వ్యాపారులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గూడూరు గ్రామపంచాయతీ కి నూతనంగా ఎన్నికైన, గూడూరు మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ చొరవ తీసుకొని, ఈ అంగడి ప్రాంగణంలో విద్యుత్ దీపాలు అలంకరించే విధంగా తక్షణమే చొరవ చూపాలని, ప్రతి బుధవారం రోజున అంగడిలో చిరు వ్యాపారం చేసే, చిరు వ్యాపారు, గూడూరు మండల ప్రజలు కోరారు.

# అగ్రంపహాడ్ జాతర ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ ఎన్. రవి.**

హనుమకొండ, జనవరి, 28 ( నేస్తం)

అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర జరుగుతున్న నేపథ్యంలో ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి నాగేశ్వరరావు, పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ, ఇతర



అధికారులతో కలిసి జాతరలో ఏర్పాట్లు, నిర్వహణ అంశాల గురించి అదనపు కలెక్టర్ వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ అగ్రం పహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా అమ్మవార్లను దర్శించుకునే భక్తులకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. తాగునీటి సరఫరా బాగుండాలని ఎంపీడీవో కు సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బిబిపేటబ్రిడ్జి పూర్తి చెయ్యరు ఇబ్బందులు తప్పవు

కామారెడ్డి ,జనవరి 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండల కేంద్రం లోగత వర్షాకాలంలో బ్రిడ్జి కృంగడంతో చుట్టు పక్కల గ్రామాల మల్కాపూర్ తుజాల్ పూర్ యాడారం ఇసానగర్ ఉప్పరపల్లి దుబ్బాక సిరిసిల్ల సిద్దిపేట కామారెడ్డి కి బ్రిడ్జి ఉన్నందున వర్షాల కారణాలవల్ల డ్యామేజ్ అయినందున ప్రభుత్వం వెంటనే ఈ బ్రిడ్జి ప్రక్కన మరో కొత్త బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని పాత బ్రిడ్జి వర్షాకాలంలో దెబ్బతింటే మళ్లీ కొత్తగా నిర్మించాలంటే సంవత్సరాలు గడుస్తాయి కావున ఈ గ్రామాలకు ఒకటే బ్రిడ్జి పైన వాహనాల రాకపోక కు ఈ రూట్ ఉండడంతో ఇబ్బందులకు గురవుతారు కావున తూచా తప్పకుండా ప్రభుత్వం వెంటనే కామారెడ్డి మున్సిపల్ ఎన్నికలు కోడ్ ఉన్నందున కోడ్ అయిపోయిన తర్వాత వెంటనే అమలు చేయాలని ప్రజలు మొరపెట్టుకుంటున్నారు

## ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి...

**- అదనపు కలెక్టర్ అంకిత్..**



తెలంగాణ పత్రిక బోధన్ మండలం. జనవరి. 28.

బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, డీఈ యోగేష్ లతో కలిసి నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ బుధవారం బోధన్ పట్టణంలోని జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్‌లలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌లు, నామినేషన్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు రిటర్నింగ్ అధికారులతో పరస్పరం మాట్లాడి నామినేషన్ ప్రక్రియ, టీ-పోల్ ఎంట్రీ విధానాలను పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు అధికారులకు అందజేశారు.

## అందనంత ఎత్తులో బంగారం ధరలు



కామారెడ్డి , జనవరి 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పసిడి ధరలు అందనంత ఎత్తుకు వెళ్తున్నాయి. ఆకాశమే హద్దుగా పెరుగుతున్న బంగారం ధరల పెరుగుదల ఇప్పట్లో ఆగేలా కనిపించ ట్లేదు. ప్రపంచంలో పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు బంగారం ధరల పెరుగుదలకు కారణంగా నిలుస్తున్నాయి. పెళ్లిళ్ల సీజన్ దగ్గర పడుతున్న కొద్దీ పసిడి పరుగులు పెడుతూనే ఉంది. నాలుగు రోజుల క్రితం రూ.1.60 లక్షలు దాటిన బంగారం మంగళవారం రూ.1,66,100 ఉండగా బుధవారం నాటికి ఏకంగా నాలుగు వేలకు పైగా పెరిగి రూ.1,71,500 లకు చేరింది. దాంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఒక్కరోజే రూ.4,500 పెరగడంతో రానున్న రోజుల్లో పసిడి ఇంకా ఏ మేరకు వెళ్తుందోనన్న భయం వెంటాడుతోంది. దాంతో రానున్న రోజుల్లో బంగారం కొనే పరిస్తితులు చేయి దాటిపోతుందని చర్చ సాగుతోంది. పెళ్లిళ్ల సీజన్ నాటికి రూ.2 లక్షల వరకు చేరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని జ్యూవెలరీ షాపుల నిర్వాహకులు చెప్తున్నారు. బంగారం ధరలు అందనంత ఎత్తుకు వెళ్తున్నాయి ఆకాశమే ఆర్థిక పెరుగుతున్న బంగారం ధరల పెరుగుదల ఇప్పట్ల ఆగేలా కనిపించట్లేదు ప్రపంచంలో పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు బంగారం ధరల పెరుగుదలకు కారణంగా చెప్పుకోవచ్చు.

## వీణవంక మినీ మేడారం ఉత్సవాలను పరిశీలించిన సిపి గౌష్ ఆలం..

వీణవంక ప్రతినిధి, జనవరి 28( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రంలో జరుగుతున్న మినీ మేడారం ఉత్సవాల ను బుధవారం సాయంత్రం కరీంనగర్ సిపి గౌష్ ఆలం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడు తూ జాతర ఉత్సవాలలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా, గట్టి భద్రత బంధవస్తు చేపట్టాలని పోలీసులకు సూచించారు. 2 శాంతియుత వాతావరణం లో జాతర జరుపుకోవాలని భక్తులకు పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి మాధవి, సీఐ లక్ష్మీనారాయణ, ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.